# శ్రీకాళహస్తీశ్వరశతకము

(టీకాతాత్పర్యసహితము)



ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీసత్యనారాయణ బుక్కుడిపో

రాజమండ్రి

1931

# శ్రీకాళహస్తీశ్వరశతకము

(టీకా తాత్పర్య సహితము)



ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీసత్యనారాయణ బుక్కుడిపో

రాజమండ్రి

1931

 [వెల రు 0—8—0

శ్రీసత్యానందప్రెస్, ఇన్నీసుపేట, రాజమండ్రి.

శ్రీ శారదా గురుభ్యోనమః

# శ్రీ కాళహస్తీశ్వర శతకము

శా. శ్రీవిద్యుత్కలితాజవంజవమహాజీమూతపాపాంబుధా
రావేగంబున మన్మనోబ్జ సముదీర్ణత్వంబుఁ గోల్పోయితిన్
దేవా ! మీకరుణాశరత్సమయ మింతేఁ జాలుఁజిద్భావనా
సేవం దామరతంపరై మనియెదన్ శ్రీకాళహస్తీశ్వరా. 1

టీక. శ్రీకాళహస్తీశ్వరా, శ్రీ=సంపత్కరమైన, కాళహస్తి-కాళహస్తిక్షేత్ర మందున్న, ఈశ్వరా=ఓశంకరుఁడా, దేవా=ఓభగవానుఁడా, శ్రీవి..వేగంబునన్, శ్రీ=సంపదయనెడు, విద్యుత్=మెఱుపులతో, కలిత=కూడిన, ఆజవంజవ=సంసార మనెడు, మహాజీమూత=పెద్దమబ్బులయొక్క, పాప=పాపములనెడు, అంబుధారా=నీటిధారలయొక్క, వేగంబునన్=వడిచేత, మన్మనో...ర్ణత్వంబున్, మత్=నాయొక్క, మన=మనస్సనెడు, అబ్జ=పద్మముయొక్క, సముదీర్ణత్వంబున్=వికాసమును, కోల్పోయితిన్=పోగొట్టుకొంటిని, ఇంతేని=కొంచెమైనను, మీకరు.సమయము, మీ=మీయొక్క, కరుణా=దయ యనెడు, శరత్సమయము=శరత్కాలము, చాలున్=(ఆమనఃపద్మమునువికసింపచేయుటకు) తగియుండును, చిద్భా..సేవన్, చిత్=స్వయంప్రకాశమైన యాత్మయొక్క, భావనా సేవన్=ధ్యాన మనెడు సేవ చేతను, తామరతంపరై=పద్మలత వలె వృద్ధి పొందిన వాడనై, మనియెదన్=జీవింతును.

తాత్పర్యము. ఓకాళహస్తీశ్వరా ! వర్షధారలచేత పద్మములసొంపు చెడినట్టుగా పాపములచేత నామనస్సు చెడి యున్నది. శరత్కాలము తామరపూవులను వికసింపచేసినట్టుగా నీదయను చూపి నామనస్సున మీధ్యానమునుకలుగజేయుము.

శా. వాణీవల్లభదుర్లభం బగుభవద్ద్వారంబున న్నిల్చి ని
ర్వాణశ్రీఁ జెఱఁబట్టఁజూచిన విచారద్రోహమో నిత్యక
ళ్యాణక్రీడలఁ బాసి దుర్దశల పాలై రాజలోకాధమ
శ్రేణీద్వారము దూఱఁ జేసితివిగా శ్రీకాళ...... 2

టీక. శ్రీకాళహస్తీశ్వరా=శంకరుఁడా! వాణీ...భంబు, వాణీవల్లభ=బ్రహ్మకు, దుర్లభంబు=పొందశక్యము కానిది, అగు భవద్ద్వారంబునన్=అయినట్టి నీగుమ్మమునందు, నిల్చి=నిలువబడి, నిర్వాణశ్రీన్=మోక్షలక్ష్మిని, చెరపట్టన్=లోబరచుకొనుటకు, చూచిన .హా మో=చూచిన=చూచినట్టి, విచార=ఆలోచన వలన (కలిగిన) ద్రోహమో=పాపముచేత కాఁబోలు, (ఇప్పుడు=ఈసమయమున) నిత్య...లన్, నిత్య=శాశ్వతమైన, కల్యాణ-శుభములను (ఇచ్చెడు,) క్రీడలన్=విహారములనుండి, పాసి=విడిచి, దుర్దశలపాలై=దురవస్థలకు లోబడి, రాజలో ర మున్, రాజలోకాధమశ్రేణీ=నీచులయిన రాజసమూహముయొక్క, ద్వారమున్=గుమ్మమును, దూరన్=ప్రవేశించుటకు, చేసితివి కాన=నిర్ధరించితివి కదా

తా. కాళహస్తీశ్వరా! బ్రహ్మాదులకు దుర్లభమైన నీసేవచేసి నేను ముక్తుడనగుట నీకిష్టములేక కాఁబోలు! నాకు నీచమైన రాజసేవ కలుగఁజేసితివి.

శా. అంతా మిథ్య తలంచి చూచిన; నరుం డట్లౌటెఱింగిన్ సదా
కాంతల్ పుత్రులు నర్థమున్ తనువు నిక్కంబంచు మోహార్ణవ
భ్రాంతిం జెంది చరించుఁగాని పరమార్థంబైన నీయందుఁదాఁ
జింతాకంతయుఁ జింతనిల్పఁడుగదా శ్రీ కాళ...... 3

టీ. శ్రీకాళహస్తీశ్వరా! తలంచి ఆలోచించి, చూచినన్ చూడగా, అంతా=లోకమంతయు, మిథ్య=అబద్ధము, (నశించునది) అట్లౌట అనశించుటను, నరుండు=మనుష్యుడు, ఎఱింగిన్=తెలిసియుండియు, కాంతలు=భార్యలును, పుత్రులు=కొడుకులును, అర్థమున్=ధనమును, తనువు=శరీరమును, సదా=ఎల్లప్పుడు, నిక్కంబు=సత్యమైనవి, (శాశ్వతముగా నుండునది) అంచున్=అని తలంచుచు, మోహార్ణవ భ్రాంతిన్, మోహార్ణవ=అజ్ఞానమనెడు సముద్రమునందు, భ్రాంతిన్=భ్రమను, చెంది=పొంది, చరించున్=తిరుగును, కాని=ఇక నేమంటే, నీయందున్=నీవిషయమై, పరమార్థంబైన=గొప్ప వస్తువైన, చింత=ధ్యానమును, చింతాకంతయు=కొంచెమైనను, నిల్పఁడుగదా=ఉంచడు సుమీ

తా. కాళహస్తీశ్వరా! మనుష్యుడు ప్రపంచమంతయు నశించునదియని తెలిసియుండియు, శాశ్వతముకాని భార్యాబిడ్డలు మొదలగువానియందు రాగము కలవాడై ప్రవర్తించును గాని, శాశ్వత సుఖము నిచ్చెడు నీధ్యానమునందు నిక్కముగ కొంచెమైనను మనస్సును నిలుపడు.

శా. నినా సంబోడఁబాఱుమాట వినుమా నీచేత జీతంబు నేఁ
గానిం బట్టక సంతతంబు మది వేడ్కంగొల్తు నంతస్సప

తన్నా నీకంబున కొప్పగింపకుము సన్నాపాటియే చాలు తే
జీనొల్లం గరినొల్ల నొల్ల సిరులన్ శ్రీకాళ...... 4

టీక. శ్రీకాళహస్తీశ్వరా ! నీనాసందున్=నీయొక్కయు నాయొక్కయు మధ్యను, ఒడబాటుమాట=రాజీనామా వాక్యమును, వినుమా=ఆలకింపుమా, నీచేతన్=నీవలన, జీతంబు=కూలిని, ఏగానిన్=ఏగానినైనను, పట్టక=పొందక, సంతతంబున్=ఎల్లప్పుడు, వేడ్కన్=సంతోషముతో, మదిన్=మనస్సునందు, కొల్తున్=సేవింతును, నన్నున్=నన్నును, అంత. బనకున్, అంతః=లోపలినున్న, సపత్న=శత్రువులైన (కామక్రోధ లోభమోహమదమాత్సర్యములయొక్క) అనీకంబునకున్=సమూహమునకు, ఒప్పగింపకుము=అధీనముచేయకుము, ఆపాటియే=అంతమాత్రమే, చాలున్=చాలియుండును, తేజీన్=గుఱ్ఱమును గురించి, ఒల్లన్=ఇష్టపడను, కరిన్=ఏనుగునుగురించి, ఒల్లన్=ఇష్టపడను, సిరులన్=సంపదలను గురించి, ఒల్లన్=ఇష్టపడను.

తా. ఓశంకరా ! నేను నిన్ను సేవించినందుకు శాశ్వతముకాని కరి తురగాది సంపదల నీయక కామక్రోధాది వికారములు లేని మంచి మనస్సు నిచ్చి నీయందు స్థిరభక్తిని దయచేయుము.

మ. భవకేళీమదిరామదంబున మహాపాపాత్ముఁడై వీఁడు న
న్ను వివేకింపఁ డటంచు నేను నరకార్ణోరాశిపాలైనఁ బ
ట్టవు; బాలుం డొకచోట నాటతమితోడన్నూతఁగూలంగఁ దం
డ్రి విచారింపక యుండునా కటకటా శ్రీకా...... 5

టీక. శ్రీకాళహస్తీశ్వరా ! భవ ..బునన్, భవ=సంసారసంబంధమైన, కేళి=ఆటలనెడు, మదిరా=మద్యపానముచేతనైన, మదంబున్=మత్తుచేత, వీడు=ఈజనుడు, మహాపాపాత్ముడై=(బ్రహ్మహత్యమొదలగు) మహాపాతకములనుజేయువాడై, ననున్=నన్నును, (పరమేశ్వరుని) వివేకింపడు=ధ్యానింపడు, అటంచున్=అని (నీవు) తలంచుచు, నేను, నరకార్ణోరాశిపాలైనన్=నరకమనెడిసముద్రములో పడినప్పటికి, పట్టవు=స్వీకరింపవు, బాలుడు=పిల్లవాడు, ఒకచోటన్=ఒకస్థలమందు, ఆటతమితోడన్=ఆటలయందుకుతూహలముతో (ఉండి) నూతన్=నూతిలో, కూలంగన్=పడగా, తండ్రి=ఆపిల్లవానితండ్రి, విచారింపక=(ఆబిడ్డను నూతినుండి తీయుటకుపాయమును) ఆలోచింపక, ఉండునే=ఊరకొనునా ?

తా. ఓశంకరా ! ఆటలతమకముచే మైమఱచి నూతిలోబడిన బిడ్డను పైకితీయుటకు తండ్రి ప్రయత్నించినట్లుగా, కల్లుత్రాగి యొళ్ళుతెలియనివాడువలె సంసారసుఖములకుమరిగి నిన్నుధ్యానింపక నరకములోబడుటకు సిద్ధముగానున్న నన్నుద్ధరించుటకు ప్రయత్నింపుము.

శా. స్వామిద్రోహముఁజేసి యే నొకనిఁ గొల్వం బోతినో కాక నే
నీమాట న్విన నొల్లకుండితినొ నిన్నే దిక్కుగాఁ జూడనో
యేమీ యిట్టి వృథాపరాధి నగున న్నీదుఃఖవారాశివీ
చీమధ్యంబున ముంచి యుంపఁదగునా శ్రీకాళ...... 6

టీక. శ్రీకాళహస్తీశ్వరా! ఏను=నేను, స్వామిద్రోహము=ఇష్టదైవముయొక్క పరిత్యాగమును, చేసి, ఒకనిఁ=ఇతరుని, కొల్వన్=సేవించుటకై, పోతినో=వెళ్లితినా? కాక=అదిగాకుండిన, నేఁ=నేను, నీమాటన్=నీయాజ్ఞావచనమును, వినన్=వినుటకు, ఒల్లక=ఒప్పుకొనక, ఉండితినా=ఉంటినా? నిన్నే, దిక్కుగాన్=రక్షకునిగా, చూడనో=చూడనా? ఏమీ=[కారణము]ఏది. ఇట్టి=ఈ ప్రకారమైన, వృథాపరాధిని=నిరపరాధిని, అగునన్నున్=అయినట్టినన్నును, ఈదుఃఖ...బునఁ, ఈదుఃఖ=అనుభవించెడుదుఃఖములనెడు, వారాశి=సముద్రముయొక్క, వీచీమధ్యంబునన్=తరంగములనడుమ, ముంచి=దిగద్రొక్కి, ఉంపన్=ఉంచుట, తగునా=న్యాయమా?

తా. శంకరా! నేనునిన్ను విడిచి యితరులను సేవింపక నీయాజ్ఞాప్రకారముగా ప్రవర్తించుచు నీవేదిక్కని నమ్మియుంటిని నిరపరాధినగు నాదుఃఖమును తొలగింపుము.

మ. దివిజక్ష్మారుహ ధేనురత్న ఘనభూతి ప్రస్ఫురద్రత్నసా
నువు నీవిల్లు నిధీశ్వరుండు సఖుఁ డర్ణోరాశికన్యావిభుం
డు విశేషార్చకుఁ డింక నీ కెన ఘనుండుం గల్గు నే నీవు చూ
చి విచారింపవు లేమి నెవ్వ డుడుపున్ శ్రీకాళ...... 7

టీక. దివిజ...సానువు, దివిజ=దేవతలయొక్క, క్ష్మారుహ=[కల్ప] వృక్షములు, ధేను=కామధేనువు, రత్న=చింతామణి(యనెడు)ఘనభూతి=గొప్పసంపదచేత, ప్రస్ఫురత్=ప్రకాశించెడు, రత్నసానువు=మేరుపర్వతము, నీవిల్లు=నీయొక్కధనస్సుగా (ఉన్నది) నిధీశ్వరుడు=కుబేరుడు, సఖుడు=స్నేహితుడుగా, [ఉన్నాడు]అర్ణోరాశికన్యా=లక్ష్మియొక్క, విభుండు=భర్తయగు శ్రీహరి, విశేషార్చకుడు=అధికముగా పూజించువాడు, ఇంకన్=పిమ్మట, నీకున్=నీకు, ఎనఘనుండు=సాటియైనగొప్పవాడు, కల్గునే=ఉండునా(లేడు)నీవు,[నాదురవస్థను]చూచి=పరిశీలించి, విచారింపవు=[పరిహరించుటకు]ఆలోచింపవు. ఎవ్వడు=ఏదేవుడు, లేమిన్=[నా]దారిద్ర్యమును, ఉడుపున్=పోగొట్టును.

తా. కోర్కెలనిచ్చెడుకల్పవృక్షాదులతోగూడిన మేరుపర్వతము నీ చేతిలోనున్నది. తొమ్మిదినిధులకధిపతియైన కుబేరుడు నీకు మిత్రుడు, లక్ష్మీనారాయణులు నీకుషోడశోపచారపూజలు చేయుచుందురు. కాబట్టి నీకు నీవే సాటిగాని నీవంటిదేవుడింకొ

కడులేదు. ఇట్టినీవే యుపేక్షించినయెడల నాదారిద్ర్యము నెవడు పరిహరించును.

శా. నీతో యుద్ధముఁ జేయ నోపఁ; గవితానిర్మాణశక్తి న్నినుం
బ్రీతుం జేయఁగ లేను; నీకొఱకుఁ దండ్రిం జంపఁగాఁ జాల; నా
చేత న్రోఁకట నిన్ను మొత్త వెఱతుం; జీకాకు నాభక్తి; యే
రీతి న్నాకిఁక నిన్ను జూడఁగలుగున్ శ్రీకాళ...... 8

టీక. నీతోన్, యుద్ధము, చేయఁగా=చేయుటకు, ఓపన్=చాలను, కవితా=కవిత్వముయొక్క, నిర్మాణ=రచించుటయందు, శక్తిన్=సామర్థ్యముచేత, నినున్=నిన్నును, ప్రీతుఁగా=సంతోషించినవానినిగా, చేయఁగలేను=చేయజాలను, నీకొఱకున్=నీనిమిత్తమై, తండ్రిన్=తండ్రిని, చంపఁగాన్=చంపుటకు, చాలను=శక్తిలేనివాడను, నాచేతన్=నాచేతిలోనున్న, రోఁకటన్=రోఁకటిచేత, నిన్నున్, మొత్తన్=బాదుటకు వెఱతున్=భయపడుదును, నాభక్తి=నాయొక్కభక్తి, చీకాకు=బలములేనిది, నిన్ను జూడన్=నిన్ను చూచుట, నాకున్=నాకు, ఏరీతిన్=ఏవిధముగా, కలుగున్=తటస్థించును ?

తా. ఓశంకరా ! నేనర్జునుడువలె పరాక్రమముచేత నిన్ను మెప్పింపలేను. పుష్పదంతుడను గంధర్వుడువలె కవిత్వముచేత నిన్ను మెప్పింపలేను. ఒక బ్రాహ్మణ పిల్లవానివలె సాహసముచేత నిన్ను మెప్పింపలేను. ఒకభక్తురాలువలె నిన్ను దండించి మెప్పింపలేను.

అర్జునుడు శివునికొఱకు తపస్సుచేయగా వానిశక్తి పరీక్షించుటకై మాయాకిరాతకుడై యొకమాయావరాహమును తరుముకొనిరాగా దానిని గురించిజరిగిన యుద్ధములో నర్జునుడు శివునితలపగులగొట్టగా శివుడు సంతోషించి వానికిగల కోర్కెలనిచ్చెను.

పుష్పదంతుడనెడు గంధర్వుడు గంధర్వమాయా ప్రభావంబుచే నితరులకు కనబడకుండ నొక్కరాజు పూలతోటలోని పుష్పములుకోసికొని పోవుచుండెడువాడు, రాజది తెలిసికొని దారిలో శివనిర్మాల్యము లయిన పుష్పములు పోయించె, ఆ గంధర్వుడు శివనిర్మాల్యమును దాటి రాగా వానికి గల మాయాశక్తి నశించె, తరువాత వాడు మహిమ్నమను పేరుగలిగి జగద్విదితమైన శివస్తవమునుచేసి తనశక్తిని మరలఁబొందెను.

ఒక శివభక్తుడు తండ్రి వలదనిచెప్పినను మానక శివపూజ చేయుచుండెడివాడు ఒకనాడతడు పూజాసామగ్రిని కూర్చుకొని శివలింగమును పూజచేయుచుండగా వానితండ్రి వచ్చి ఆలింగమును తన్నగా నాభక్తుడు తనయిష్టదైవమైనశివుని తన్నినాడను కోపముతో తండ్రియని యాలోచింపక తండ్రిని చంపెను. తరువాత శివుడు ప్రత్యక్షమై తనయందుగల వానియొక్కభక్తికి సంతోషించి పితృహత్యాపాపమును పరిహరించి మోక్షమిచ్చెను.

ఒక భక్తురాలి భక్తిని పరీక్షించుటకై శివుడు మాయాబ్రాహ్మణుడై యామె యింటికి నతిథిగావచ్చి శివనిర్మాల్యముతో భోజనము పెట్టుమనియడుగగా నామె యందుల

కంగీకరించి తనయిష్ట దైవమునకు నైవేద్యముచేసిన పదార్థములను వడ్డించి విస్తరిలో దే నిని పరిహరింపకూడదని చెప్పెను. అందుకతడంగీకరించి భోజనమునకు కూర్చుండి కొంతభుజించి పదార్థమును బాగుండలేదుగాన పరిహరింతుననగా నామెకోపించి యాపదార్థములు తినక తప్పదని రోకలితో పొడువగా శివుడామెభక్తికి సంతోషించి ప్రత్యక్షమయ్యెను. ఈకథలు శివపురాణప్రసిద్ధములు వీనిననుసరించి యీకవి యీపద్యమును చెప్పెను.

శా. ఆలుంబిడ్డలుఁ దల్లిదండ్రులు ధనం బంచు న్మహాబంధనం
ఏలా నామెడఁ గట్టినాఁడ విఁక ని న్నేవేళఁ జింతింతు ని
ర్మూలంబైన మనంబులో నెగడు దుర్మోహాబ్ధిలోఁ గ్రుంకి యి
స్సీ లామాలపుఁ జింత నెట్లుడిపెదో శ్రీకాళ...... 9

టీక. ఆలుక్=భార్య, బిడ్డలు=సంతానము, తల్లిదండ్రులు, ధనంబు, అంచున్=అనిచెప్పుచు, మహాబంధనంబు=గొప్పసంకెళ్ళను, నామెడక్=నాకంఠమునకు, ఏలా=ఎందుకు, కట్టినాడవు=బంధించితివి, ఇంకన్=ఈసంకెళ్ళలోనున్న మీదట, నిర్మూలంబు=ముక్తికారణమైన (భక్తి) లేనిది, అయిన మనంబులోనక్=అయినట్టి మనస్సులో, నెగడు=వృద్ధిపొందుచున్న, దుర్మోహాబ్ధిలో=చెడ్డదైనయజ్ఞానసముద్రములో, క్రుంకి=మునిగి, నిన్నున్=నిన్నును, ఏవేళన్=ఎల్లప్పుడు(ఎట్లు=ఏవిధముగా) చింతింతున్=ధ్యానింపగలను, ఇస్సీ=నింద్యమైన, ఈలా=ఇటువంటి, మాలపుచింత=చండాలపువిచారమును అనగా చెడ్డదైనటువంటివిచారమును, ఎట్లు=ఏవిధముగా, ఉడిపెదో=తగ్గింతువో.

తా. శంకరా ! సంకెళ్లలోనున్నవాడు వలెనే నాలుబిడ్డలు మొదలగువారిపై గలమోహపాశములనే కట్టబడి యజ్ఞానసముద్రములో మునిగియుండుటచేత నిన్ను ధ్యానింప శక్తుడనుగాను నన్నురక్షించుభారము నీదే.

శా. నిప్పై పాతకతూలశైల మడఁచు న్నీ నామము న్మానవుల్
తప్పన్ దవ్వుల విన్న నంతకభుజాదర్పోద్ధతక్లేశముల్
తప్పుందారును ముక్తులౌదు రని శాస్త్రంబు ల్మహాపండితుల్
చెప్పంగాఁ దమ కింక శంక వలెనా శ్రీకాళ...... 10

టీక. శ్రీకాళహస్తీశ్వరా ! నీనామము=నీపేరు, నిప్పై=అగ్నిహోత్రమై, పాతక=పాపములనెడు, తూలశైలము=కొండంతదూదిని, అడచున్=కాల్చును, (అట్టినీపేరును) ఏమానవుల్=ఏమనుష్యులైనను, దవ్వులక్=దూరమున, (ఉండి) తప్పన్=మఱొక విధముగా, విన్నన్=విన్నప్పటికి, (ఆవిన్నవారికి) అంతక... శముల్, అంతక=యమునియొక్క, భుజా=భుజములయొక్క, దర్ప=మదమువలన, ఉద్ధత=పుట్టిన, క్లేశముల్=కష్టములు, తప్పున్=కలుగకుండును, తారును=తమరును, ముక్తులు=ముక్తిపొందినవారు, ఔదురు=అగుచున్నారు, అని=ఇట్లుచెప్పి,

మహాపండితుల్=గొప్పవిద్వాంసులు, శాస్త్రములన్=శాస్త్రములయందు, చెప్పఁగాన్=చెప్పగా, తమకున్=మీకు, ఇంకన్=ఈపిమ్మట, శంక=సందేహము, ఉండవలెనా=ఉండనక్కరలేదు.

తా. అగ్ని దూదినికాల్చునట్లుగా సమస్తపాపములను నశింపజేసెడు నీనామమును నేలాగునవిన్నను మనుష్యునకు యమబాధలుండవని శాస్త్రములు చెప్పుచుండగా పాపాపధ్వంసవిషయమై నీకు సందేహ మక్కరలేదు.

శా. వీడెం బబ్బినయప్పుడుం దమనుతుల్విన్నప్పుడుం బొట్టలోఁ
గూ డున్నప్పుడు శ్రీవిలాసములు పైకొన్నప్పుడుం గాయకుల్
పాడంగా వినునప్పుడున్ జెలఁగు దంభప్రాయవిశ్రాణన
క్రీడాసక్తుల నేమిచెప్పవలెనో శ్రీకాళ...... 11

టీక. శ్రీకాళహస్తీశ్వరా! వీడెంబు=తాంబూలము, అబ్బినయప్పుడున్=కలిగినపుడును, తమనుతుల్=తమస్తోత్రములను, విన్నప్పుడున్=వినిన సమయమునందును, పొట్టలోన్=కడుపులో, కూడు=అన్నము, ఉన్నప్పుడున్=ఉన్నసమయమందును, శ్రీవిలాసములు=సంపదయొక్క చేష్టలు, పైకొన్నప్పుడున్=అతిశయించినపుడును, గాయకులున్=సంగీతముపాడువారు, పాడగాన్=గానముచేయుచుండగా, వినునప్పుడున్=వినుసమయమందును, చెలగు=ఉప్పొంగెడు, దంభప్రాయ=కపటముతోనిండిన, విశ్రాణన=ఇచ్చుటయందును, క్రీడ=ఆటలయందును, ఆసక్తులన్=ఇష్టముకలవారిని, ఏమి=ఏమని, చెప్పవలెనో=చెప్పవచ్చునో?

తా. ఓమహాదేవా! ఐశ్వర్యవంతులు పొందుచు సంసార సౌఖ్యముల ననుభవించుచు మిత్రస్తుతులకు సంతోషించుచు డంబముకొరకు దానముచేయుచుందురు అట్టివారికి ఏమి గతి కలుగనో తెలియదు.

మ. నిను సేవింపఁగ నాపద ల్పొడమనీ నిత్యోత్సవం బబ్బనీ
జనమాత్రుండననీ మహాత్ముఁడననీ సంసారమోహాంబు పై
కొననీ జ్ఞానముగల్గనీ గ్రహగతుల్ కుందింపనీ మేలు వ
చ్చిన రానీ యవి నాకు భూషణములో శ్రీకాళ... .. 12

టీక. శ్రీ కాళహస్తీశ్వరా! నినుసేవింపఁగన్=నీసేవ చేయుచుండగా, ఆపదల్=కష్టములు, పొడమనీ=కలుగుగాక, నిత్యోత్సవంబు=ఎల్లప్పుడు వేడుక, అబ్బనీ=కలుగుగాక, జనమాత్రుండు=సామాన్యుడు, (అని) అననీ=చెప్పుకొనుగాక, మహాత్ముండు=గొప్పమహిమకలవాడు, (అని) అననీ=చెప్పుకొనుగాక, సంసారమోహంబు=బిడ్డలపై రాగమనెడి యజ్ఞానము, పైకొననీ=అతిశయించు

గాక, జ్ఞానము=తెలివి, కల్గనీ=కలుగుగాక. గ్రహగతుల్=సూర్యాది గ్రహముల యొక్క సంచారములు, కుందింపనీ=బాధించుగాక, మేలు=శ్రేయస్సు, వచ్చినన్=కలిగెనేని, రానీ=వచ్చుగాక. అవి=ఆమంచిచెడ్డలన్నియు, నాకు=(నీభక్తుడనగు) నాకు, భూషణములు=అలంకారములు, (అగును.)

తా. ఓ సదాశివా! నిన్ను సేవించునప్పు డెన్ని విఘ్నములు కలిగినను సహించి యెన్ని లాభములు కలిగినను గర్వపడక నిన్ను సేవింతును.

శా. ఏ వేదంబుఁ బఠించె లూత; భుజగం బే శాస్త్రముల్ సూచెఁ; దా
నే విద్యాభ్యసనం బొనర్చెఁ గరి; చెం చే మంత్ర మూహించె; బో
ధావిర్భావనిదానముల్ చదువు లయ్యా! కావు! మీపాదసం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ శ్రీకాళ...... 13

టీక. శ్రీకాళహస్తీశ్వరా! లూత=సాలెపురుగు, ఏ వేదంబు=(నాలుగువేదములలో) ఏ వేదమును, పఠించెన్=చదివెను. భుజగంబు=పాము, ఏ శాస్త్రముల్=(తర్కవ్యాకరణాదులలో) ఏ శాస్త్రమును, చూచెన్=చదివెను, కరి=ఏనుగు, ఏ విద్యాభ్యసనంబు=(అరువదినాలుగువిద్యలలో) ఏ విద్యను నేర్చుకొనుటను, ఒనరించెన్=చేసెను, చెంచు=బోయవాడు, ఏ మంత్రము=ఏపాటి విద్యను ఊహించెనో=తెలిసికొనెనో, చదువులు=విద్యలు, బోధావిర్భావ=జ్ఞానముకలుగుటకు, నిదానముల్=కారణములు, (అగును) అయ్యా=అగునా, కావు=జ్ఞానకారణములుకావు, మీపాద సంసేవా=మీయొక్క పదములను సేవించుటయందు, ఆసక్తియే=అనురాగమే, (జ్ఞానకారణము) అగు గాక=అగును సుమా.

తా. ఓ శంకరా! సాలెపురుగు, పాము, ఏనుగు, బోయవాడు, వేదశాస్త్రములు చదువకున్నను నీ సేవచేసి ముక్తిబొందెను. కాబట్టి మోక్షమిచ్చెడు జ్ఞానమునకు నీపాద సేవయే కారణము గాని వేదశాస్త్రములు కారణములు కావు.

ఒక సాలెపురుగు కాళహస్తీశ్వరునిగోపుర శిఖరమైయున్నపుడు తనశరీరములోనుండి వెడలిన బూజుచేత నతి విచిత్రముగా దేవాలయాకారము రచించెను—ఒక పాము కాళహస్తీశ్వరుని లింగమునకు యెండ తగులకుండుటకై తన పడగచే నీడనుకల్గించుచు రాత్రులయందు తన తల పైనున్న రత్నకాంతులచే దీపమును కల్పించుచు సేవించె—ఒక ఏనుగు తనతొండము నిండ నీరు పట్టితెచ్చి యా లింగమున కభిషేకముచేసి మారేడు కొమ్మలను దెచ్చిపూజించె—ఒక కిరాతుడునోటి నిండ కల్లు పట్టుకొని రెండు చేతులలో మాంసఖండములు తీసికొని వచ్చి యాకల్లు శివలింగముపై పోసి యామాంసమును నారగింప జేయుచుండెడివాడు. అందువలన, సాలెపురుగు, పాము, ఏనుగు, కిరాతకుడు శివ సాయుజ్యమును పొందిరని

శివపురాణప్రసిద్ధమైనకథల ననుసరించి యీపద్యము చెప్పబడినది. సాలెపురుగు మొదలగునవి పూర్వజన్మమున తపోగుణ భక్తులు. వారీజన్మమున మూఢభక్తులై శివసాయుజ్యమును పొందిరి. ఇందువిషయమైపీఠికలో వ్రాయబడినది.

శా. కాయ ల్గాచె వధూనఖాగ్రములచేఁ గాయంబు వక్షోజముల్
రాయ న్రాపడె ఱొమ్ము మన్మథవిహారక్లేశవిభ్రాంతిచేఁ
బ్రాయం బాయెను బట్టగట్టెఁ దల చెప్పన్ రోఁత సంసారమేఁ
జేయం జాల విరక్తుఁ జేయఁ గదవే శ్రీకాళ...... 14

టీక. శ్రీకాళహస్తీశ్వరా ! కాయంబు=దేహము, వధూ—స్త్రీలయొక్క, నఖాగ్రములచేన్—గోళ్ళకొనలచేత, (స్త్రీలునఖక్షతములు చేయుటచేత) కాయల్ గాచెన్—దళసరియెక్కినది, వక్షోజముల్—స్తనములు, రాయన్—అదుముకొనగా, ఱొమ్ము—వక్షస్థలము, రాపడెన్=రాయిలాగట్టిపడినది, మన్మథవిహార—మన్మథక్రీడలచేతను, క్లేశ—కష్టములచేతను, విభ్రాంతిచేన్—విశేష మోహముచేతను, ప్రాయము—వయస్సు, పాయెన్=చెడెను, బట్టగట్టెన్—వంట్రుకలూడినవి, సంసారము=సంసారముయొక్కసంగతి, చెప్పన్=ఉచ్చరించుటకు, రోఁత=అసహ్యము (గానుండును) ఏన్—నేను, చేయన్ జాలను— (ఈసంసారమునందు) ప్రవర్తింపలేను, విరక్తున్—వైరాగ్యముగలవానిగా, చేయగదవే=చేయుము.

తా. శంకరా ! నేను యౌవనారంభము మొదలుకొని ముసలితనము వచ్చువఱకు స్త్రీలోలుఁడనై తుచ్ఛసుఖములకు లోనై కాలమును వృథాగా గడిపితి. నేటికి సంసారసుఖములయందు వాంఛ లుడిగినవి. ఇక నాకు వైరాగ్య మిచ్చి ముక్తుని జేయుము.

శా. ని న్నేరూపముగా భజింతు మదిలో నీరూపు మోఁకాలొ స్త్రీ
చన్నో కుంచమొ మేఁకపెంటికయొ యీసందేహముల్మాన్పి నా
కన్నారన్భవదీయమూర్తి సగుణాకారంబుగాఁ జూపవే
చిన్నీరేజవిహారమత్తమధుపా శ్రీకాళ...... 15

టీక. శ్రీకాళహస్తీశ్వరా ! చిత్=స్వయంప్రకాశమానమైన ఆత్మయనెడు, నీరేజ=పద్మమందు, విహార=క్రీడించుటకు, మత్తమధుపా—మదించిన తుమ్మెదవంటివాఁడా ! నిన్నున్, ఏరూపముగాన్=ఏయాకారముగా, మదిలోన్=మనస్సులో, భజింతున్=సేవింతును ? నీరూపు—నీయాకారము, మోఁకాలో, స్త్రీచన్నో=ఆడుదానిస్తనమో, కుంచమో, మేఁకపెంటికయో, ఈసందేహముల్=ఈసంశయములను, మాపి=పోగొట్టి, నాకన్ను=నానేత్రములు, ఆరన్=పూర్తిగా [ఆనందించునట్లు

గా) కన్నులపండువుగా, భవదీయమూర్తి=నీసంబంధమైనయాకారమును, జగదాకారంబుగాన్=జ్ఞానేంద్రియకర్మేంద్రియములతోగూడిన దానిగా, చూపవే=కనుపరుపుము.

తా. పరమేశుడు సర్వవ్యాపకుడుగాన భక్తులెచట భావించిన నచట ప్రత్యక్షమగును.

అర్జునుడు శివభక్తుడగుటచే దినదినమునను ప్రదోషకాలమున శివాలయమునకు వెళ్లి శివధ్యానము చేయుచుండెడివాడు. శ్రీకృష్ణుడతని భక్తిని పరీక్షించుటకు ఆటలనిమిత్తమై తీసికొని వెళ్ళగా నర్జునుడు వెళ్ళి కృష్ణునితోగూడ నాటలతమకమున నుండెను. ప్రదోషకాలము సన్నిహితమగుటచే తన నియమప్రకారముగా శివదర్శనార్థమై వెళ్ళెదనని యర్జునుడు చెప్పగా 'నీవు భక్తుడవైన శివాలయమునకు పోవలెనా? శివుడిక్కడ లేడా' యనగా 'నెక్కడ శివుని భావింతు' నని, యర్జునుడడిగెను. అపుడు కృష్ణుడు తన మోకాలిని చూపగా నర్జునుడు దానినే శివలింగముగా భావించి పూజింపగా నచట శివుడు ప్రత్యక్షమాయె నని పురాణప్రసిద్ధము —

ఒక జారపురుషుడు మహాశివరాత్రినాడు తానుంచుకొన్న భోగముదానితో కలసియుండగా నాపె "అయ్యా! ఈనాడు బ్రాహ్మణులు శివాలయమునకు బోయి పూజలు సేయుచుండగా మీరట్లు చేయలేరే" మని యడుగగా "నాతడు భక్తియుండిన శివాలయమునకు బోనక్కరలేదు. ఇక్కడనే శివుని ధ్యానింపవచ్చును ఆయీశ్వరు డంతట నిండియున్నా" డని చెప్పగా నామె చూపుమనెను. అప్పుడాతడా భోగముదాని స్తనమునందే శివరూపమును నిల్పి ధ్యానింపగా నచట శివుడావిర్భవించెను. ఈలింగమునకు అచంచేశ్వరుడని వ్యవహారము. ఈకథ శివపురాణప్రసిద్ధము.—

ఒక గ్రుడ్డివాడు దినదినమున విడువక ప్రదోషకాలమున శివాలయమునకుపోయి శివలింగమును తడిమి ముట్టి ధ్యానించి పూజించుచుండువాడు. ఒకనాడు కొందరు కొంటెగాండ్రు అతని నెరవాలించుచు నొకచోట కుంచమును బోరగిలించి "యిదియే శివలింగ" మని చూపగా నతడు దానినే శివలింగముగా భావించి పూజించెను. తరువాత వారు తొలగించి చూడగా నచట కుంచము లేదు కాని శివలింగము మాత్రముండెను. ఈశివలింగమునకు కుంచేశ్వరుడని వ్యవహారము. ఈకథ శివపురాణప్రసిద్ధము.—

ఒక యూరిలో నొక శివభక్తుడైన బ్రాహ్మణుడొక గొల్లవానిచే పాలు తెప్పించి శివలింగమునకు క్షీరాభిషేకము చేయుచుండువాడు. ఒకనాడు ఆ గొల్లవాడు గ్రామాంతరము పోవుచు తనకొడుకుతో నా బ్రాహ్మణునకు పాలిమ్మని చెప్పిపోయెను. వాడది మరచిపోయి పొలమునకుపోయెను. బ్రాహ్మణుడు వానియొద్దకుపోయి 'శివపూజకు కాలమతిక్రమించిపోవుచున్నది పాలిమ్మ' ని యడుగగా నా గొల్లపిల్లవాడు 'శివపూజయనగా నేమి? యెట్లుండునో అది చేయుట యెట్లో చేసి నాకు చూపినగాని పాల

నియ్య' ననగా, నాబ్రాహ్మణుడు ఒకమేఁకపెంటిక నొకచోటపెట్టి వానిచేత పాలు తెప్పించి ఆమేఁకపెంటికకు నభిషేకముచేసి పూజించి ‹యిదియేశివపూజ, యిదియే శివలింగ' మని చెప్పి పాలనుతీసికొనివెళ్ళెను. ఆగొల్లపిల్లవాడు దినదినమునను నామేఁక పెంటికకు పూజసేయుచు పాల నభిషేకముచేయుచుండును. అందుచే నింటికి తెచ్చెడుపాలు తక్కువగుచుండగా తల్లి యిందుకు కారణ మేమని వాని నడిగెను. వాడు శివపూజ చేయుచు దేవునకు స్నానము చేయించుచుంటి నని తల్లితో చెప్పెను. తండ్రి గ్రామాంతరమునుండి వచ్చినపదప తండ్రితోనునట్లె చెప్పెను. వానితండ్రి దేవుడెక్కడనో చూపుమనగా తాను పూజించిన తావునకు తండ్రిని తీసికొనిపోయి చూపగా వాడు పరీక్షించెను. అప్పుడక్కడ నొకలింగ మావిర్భవించియుండెను. ఆగొల్లవానిపేరు కాటుడు. వానికొడుకుపేరు కూటుడు. అందుచే నా శివలింగమునకు కాటకూటేశ్వరుడని వ్యవహారము.

మ. నినునా వాఁకిలి గావు మంటినొ మరున్నీలాలకభ్రాంతిఁగుం
టెన పొమ్మంటినొ యెంగిలిచ్చి తిను తింటేఁగాని కాదంటినో
నిను నెమ్మిం దగ విశ్వసించుసుజనానీకంబు రక్షింపఁ జే
సిన నావిన్నప మేల కైకొనవయా శ్రీకాళ...... 16

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నినున్, నావాఁకిలి=నాగుమ్మమును, కావుమంటినో=కనిపెట్టుకొనియుండుమంటినా? మరున్నీలాలక=దేవతాస్త్రీయందు, భ్రాంతిన్=మోహముచేత, కుంటెన=దూతగా, పొమ్మంటినో=వెళ్ళుమనికోరితినా? ఎంగిలి=తినగామిగిలినదానిని, ఇచ్చి=ముందఱపెట్టి, తిను=తినుము, తింటేకాని, కాదంటినో=తప్పదంటినా, నినున్, నెమ్మిన్=సంతోషముతో, తగన్=(భక్తికి) తగినవిధముగా, విశ్వసించు=నమ్మినట్టి, సుజనానీకంబు=సజ్జనుల సమూహమును, రక్షింపన్=కాపాడగా, చేసిన నావిన్నపము=చేసికొన్న నామనవిని, ఏలకైకొనవయా=ఎందుకుచిత్తగింపవు?

తా. ఓశంకరా! నేను బాణాసురుడువలె నాగుమ్మమువద్ద కాపలియుండుమనికోరను. మనుఅను భక్తుడువలె దేవతాస్త్రీకొరకు దూతనై వెళ్ళుమనిప్రార్థింపను- ఒకకిరాతకుడు (తిన్నడు) వలె నెంగిలిమాంసమునిచ్చి తినుమనినిర్బంధింపను—నిను నమ్మినసజ్జనులను రక్షించువాడవని కాని నీచకృత్యములు చేయుమని నియమింపక రక్షింపుమని మొఱబెట్టినను వినకుంటివి.

పరమేశ్వరుడు భక్తవత్సలుడు గనుక భక్తు లేమి చేయుమని కోరినను నెఱవేర్చును. ఆవిషయమున భక్తవాత్సల్యమే ప్రధానము కాబట్టి సర్వేశ్వరుడు నీచకృత్యములు చేయునా యని సందేహింపరాదు.

శా. చాలన్ జువ్వెఁగఁ జేతు లాడవు కుమారా! రమ్ము రమ్మంచు నేఁ
జాలన్ జంపఁగ నేత్రముల్ దివియఁగా శక్తుండ నేఁ గాను నా
శీలం బేమని చెప్పనున్న దిఁక నీ చిత్తంబు నాభాగ్య మో
శ్రీలక్ష్మీపతిసేవితాంఘ్రి యుగళా శ్రీకాళ...... 17

టీ. శ్రీ=లక్ష్మీదేవిచేతను, లక్ష్మీపతి=విష్ణువుచేతను, సేవిత=సేవింపబడిన, పాదపద్మయుగళా=పద్మములవంటిపాదద్వయముకలవాడా, శ్రీకాళహస్తీశ్వరా, చాలన్=చాలగను, జువ్వెఁగన్=నీమీఁదఁ గరివేయుటకు, చేతులు, ఆడవు=కదలవు, కుమారా=ఓపుత్రుఁడా, రమ్మురమ్మంచు=త్వరగారమ్మనిపిలుచుచు, చంపఁగన్=[కొడుకును] చంపుటకు, చాలన్=సా[illegible]ములే వాఁడను, నేత్రమున్=కన్నును, దివియఁగాన్=పెకలించుటకు, నేఁ=నేను, శక్తుండను=శక్తికలవాఁడను, కాను=అసమర్థుఁడను, నాశీలంబు=నామనస్సు, ఏమని=ఎటువంటిదని, చెప్పనున్నది=చెప్పుటకుఁదగియున్నది, ఇఁకన్=నిన్నాశ్రయించినపిమ్మట, చిత్తంబు=నీమనస్సు, నాభాగ్యంబు=నాయదృష్టము.

తా. ఓశంకరా! విజ్ఞ అనెడుబోయవాడువలె [illegible]తో నిన్ను పూజించి నిన్ను మెప్పింపలేను. శ్రీయాళ[illegible]లె కొడుకుయొక్క మాంసమును నీకు భోజనపదార్థముగాఁ బెట్టి నిన్ను సంతసింపఁజేయలేను. [illegible] కన్ను పెఱికి నిన్ను పూజించి సంతోషపఱచఁజేయలేను. చపలచిత్తుఁడనగుటచే నిన్ను భక్తియలేక నిన్ను నందింపఁజేయుసామగ్రి యేదియు లేకున్నను [illegible]. నాయదృష్టమును అనుసరించి నీచిత్తమునకుఁ [illegible]నట్లుగాఁ జేయుము.

విజ్ఞుఅనెడు [illegible] కిరాతకుడు [illegible] పోవువాఁడు [illegible] కొట్టి [illegible]ంచుచుండియుఁ గాళహస్తీశ్వరలింగమును పూజింపక భు[illegible] నియమముచేసికొని జీవించుచుండువాడు. వానికొకనాడు పుష్పములు దొరకనందున వాడు రాళ్ళనే పుష్పములుగా భావించి కాళహస్తీశ్వరుని పూజింపగా వానికి [illegible] ప్రత్యక్షమయ్యెనని శివపురాణ ప్రసిద్ధము.

ఒకభక్తుడు శివపూజచేయుచుండగా శివుడు [illegible]ముతో వచ్చి వాని పూజకు విఘ్నము గలిగింపబోగా వాని నాభక్తుడు [illegible] కొట్టగా శివుడు వానికి ప్రత్యక్షమయ్యెనని మఱియొక కథ కలదు.

బ్రాహ్మణదంపతులు [illegible] శివుని [illegible] తపంబు చేయగా శివుడు ప్రత్యక్షమై వారిభక్తిని పరీక్షించుటకు [illegible] నేనువచ్చియడిగినప్పుడు నాకు బలియిచ్చెదరేని [illegible]దుకు నిచ్చెదనని చెప్పెను. అందుకా దంపతులంగీకరించిరి. [illegible] వారికొక కుమారుడు కలిగెను. [illegible] పదియారుసంవత్సరముల వయస్సురాగా నే శివుడు వచ్చి నీవుచేసిన వాగ్దానప్రకారముగా [illegible]మ్మనియడుగగా

రాజదంపతులించుకయైన విచారింపక తమబిడ్డను సమర్పింపగా నాశివుడు సంతసించి యాబిడ్డనుదీర్ఘాయుష్మంతునిగాఁ జేసెనని పురాణప్రసిద్ధము.

శ్రీయాళ రాజు శివభక్తుఁడగుటచే వానిభక్తిని పరీక్షించుటకై శివుడతిథిగావచ్చి లేఁబ్రాయముననున్న మనుష్యమాంసముతో తనకు భోజనము పెట్టుమని కోరగా నా రాజదంపతులు తమపుత్త్రునే కోసివండి యాయనకు పడ్డించి భుజింపుమనగా నాయతిథి నీకుబిడ్డలెందరని యడిగె. నాకొక్కఁడే కొడుకు వానిని నీకోర్కెతీర్చుటకై చంపితినని చెప్పగా శివుడు సంతసించి యాపిల్లవానిని మఱలఁ బ్రతికించెనని శివపురాణప్రసిద్ధము.

శా. రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయంబు వారిచ్చు నం
భోజాక్షీచతురంతయాన తురగీభూషాదు లాత్మవ్యథా
బీజంబుల్ తదపేక్ష చాలుఁ బరితృప్తిం బొందితిన్ జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీకాళ...... 18

టీ. శ్రీకాళహస్తీశ్వరా! రాజుల్=రాజులు, మత్తులు—గర్వముకలవారు, వారి సేవ—ఆరాజులయొక్క సేవ, నరకప్రాయంబు=నరకముతో సమానమైనది, వారు=ఆరాజులు, ఇచ్చు పాదులు, ఇచ్చు—ఇచ్చునట్టి, అంభోజాక్షీ—స్త్రీలును, చతురంతయాన=పల్లకీలును, తురగీ—గుఱ్ఱములును, భూషాదులు=అలంకారములు మొదలగునవి, ఆత్మ బీజంబుల్ ఆత్మవ్యథ మనోకష్టమునకు, బీజంబుల్—కారణములు, తదపేక్ష—వానియందైనకోరిక, చాలున్—పూర్తిఅయినది, పరితృప్తిన్—సంతోషమును, పొందితిన్—పొందితిని, దయతోన్—కృపచే, జ్ఞానలక్ష్మి, జ్ఞానలక్ష్మి=జ్ఞానసంపదయొక్క, జాగ్రత్—ప్రకాశమానమై, పరిణామము=ఫలమును, ఇమ్ము=దయచేయుము.

తా. కష్టములోర్చి రాజసేవచేసి సంపాదించిన బహుమానములు శరీరబాధలకు కారణములగుటచే వానిని విడిచినవాఁడనై యాశించెడి నిన్ను సేవించుచుంటిని గాన దయతో మోక్షము నిమ్ము.

శా. నీరూపంబుఁ దలంపఁగాఁ దుద మొకన్నేఁ గాన నీవైనచో
రారా రమ్మని యంచుఁ జెప్పవు వృథాలంభంబు లింకేటికిన్
నీరన్ముంపుము పాల ముంపు మికనిన్నే నమ్మినాడం జుమీ
శ్రీరామార్చితపాదపద్మయుగళా శ్రీకా.... 19

టీ. శ్రీరామార్చితపాదపద్మయుగళా, శ్రీరామా—శ్రీరామునిచే, అర్చిత—సేవింపబడిన, పాదపద్మయుగళా—పద్మములవంటి పాదద్వయముకలవాడా, శ్రీకాళహస్తీశ్వ

తా. ఓశంకరా ! రాజులంచగొండియైన దేశమునందు ప్రజలకు న్యాయము కలుగదు. వర్ణాశ్రమధర్మములు జరుగవు. సజ్జనులకుగౌరవముకలుగదు. వేశ్యలకు జీవనముకలుగదు. భక్తులుదృఢభక్తితో నిన్ను సేవింపజాలరు.

మ. తరఁగల్ పిప్పలపత్రముల్ మెఱుఁగుటద్దంబుల్ మరుద్దీపముల్
కరికర్ణాంతము లెండమావులతతుల్ ఖద్యోతకీటప్రభల్
సురవీధీలిఖితాక్షరంబు లసువుల్ జ్యోత్స్నాపయఃపిండముల్
సిరులం దేల మదాంధులౌదురు జనుల్ శ్రీకా...... 23

టీ. శ్రీకాళహస్తీశ్వర, అసువుల్—ప్రాణములు, తరగల్—సముద్రతరంగముల వంటివి, పిప్పలపత్రముల్—రావి ఆకులవంటివి, మెఱుగుటద్దంబుల్—తళతళలాడుచున్న అద్దముల వంటివి, మరుద్దీపముల్—గాలిలో పెట్టిన దీపముల వంటివి, కరికర్ణాంతములు=ఏనుగ చెవికొనల వంటివి, ఎండమావులు=మట్టమధ్యాహ్నవేళ బయళ్లలో వ్యాపించిన సూర్యకిరణ సమూహములయొక్క, తతుల్—సమూహముల వంటివి, ఖద్యోతకీట=మెరుగుడుపురుగుల యొక్క, ప్రభల్—కాంతుల వంటివి, సురవీధి=ఆకాశమునందు, అనగా నిరాధార ప్రదేశమునందు, లిఖిత=వ్రాయబడిన, అక్షరములు=అక్షరములవంటివి, జ్యోత్స్నాపయఃపిండముల్—మంచునీటి బొట్లవంటివి, జనుల్=మనుష్యులు, సిరులంగున్—సంపదలయందు, మదు=పొగరుచేత, అంధులు=గ్రుడ్డివారు, ఏల—ఎందుకు, అగుదురు—అగుచున్నారో (తెలియదు.)

తా. ఓశంకరా ! ప్రపంచమునందు సంపదలు అస్థిరములు ప్రాణములు స్థిరము లనినమ్మి ధనమదాంధులగుచుందురు.

శా. నిన్నే నమ్మినరీతి నమ్మ నొరులన్ నీకన్న నాకెన్న లే
రన్నల్దమ్ములు తల్లిదండ్రులు గురుం డాపత్సహాయుండు నా
యన్నా యెన్నఁడు నన్ను సంసృతివిషాదాంభోధిదాఁటించి య
చ్ఛిన్నానందసుఖాబ్ధిఁ దేల్చెదొకదే శ్రీకాళ...... 24

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నిన్నున్ నిన్నును, నమ్మినరీతిన్=నమ్మినవిధముగా, ఒరులన్=ఇతరులను, నమ్మను—విశ్వసింపను, నాకు, ఎన్నన్=ఆలోచింపగా, నీకన్నన్—నీకంటె, అన్నలు, తమ్ములు, తల్లిదండ్రులు, గురుడు, ఆపత్సహాయుండు=కష్టకాలమున తోడుపడువాడు, లేడు—కలుగడు, నాయన్నా, నన్ను, సంసృతి=సంసారములో కలిగెడు, విషాద=దుఃఖముల నెడు, అంభోధి=సముద్రమును, దాటించి, అచ్ఛిన్నానంద=అఖండానందమనెడు, అంభోధిన్=సముద్రములో, ఎన్నడు=ఎప్పుడు, తేల్చెదుకదే=ఓలలాడింతువో కదా.

తా. ఓశంకరా ! నేను దేహబంధువులయిన తల్లిదండ్రి మొదలగువారిని విడిచి నిన్నే నమ్మియుంటిని. నన్ను సంసారబాధలనుండి తొలఁగించి ముక్తునిగ చేయుము.

శా. నీపంచంబడి యుండగాఁ గలిగిన న్భిక్షాన్నమే చాలు ని
క్షేపం బబ్బిన రాజకీటముల నే సేవింపఁగా నోప నా
శాపాశంబులఁ జుట్టి త్రిప్పకుము సంసారార్థమై, బంటుగాఁ
జేపట్టందయఁగల్గెనేని మదిలో శ్రీకాళ... .. 25

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నీపంచన్=నీయింటిప్రక్కను, పడి=చేరి, ఉండన్=ఆశ్రయించియుండఁగా, కలిగినన్=దొరికెనేని, భిక్షాన్నమే=బిచ్చమెత్తితెచ్చినయన్నమే, చాలున్=తృప్తిపొందించును, నిక్షేపంబు=నిధి, అబ్బినన్=కలిగినప్పటికి, రాజకీటములన్=పురుగులవంటిరాజులను, సేవింపఁగాన్=సేవించుటకు, ఓపను=సహింపను, (నన్ను) బంటుగాన్=సేవకునిగా, చేపట్టన్=స్వీకరించుటకు, దయ=కరుణ, కల్గెనేని=ఉండినయెడల, సంసారార్థమై=సంసారముకొరకై, ఆశాపాశంబులన్=ఆశలనెడుపగ్గములతో, చుట్టి=కట్టి, త్రిప్పకుము=ప్రవర్తిపఁజేయకుము.

తా. ఓశంకరా ! నేను బిచ్చమెత్తుకొని నీపంచనుపడి యుండి నీసేవఁజేయుచుందును గాని విశేషధన మిచ్చినను రాజులను సేవింపను. కాఁబట్టి నాకుఁగలసంసారవిషయమైనయాశలను మాపి ముక్తునిగఁ జేయుము.

శా. నీపేరున్ భవదంఘ్రితీర్థము భవన్నిష్ఠ్యూతతాంబూలమున్
నీపళ్లెంబు ప్రసాదముం గొనికదా నీ బిడ్డఁడై నాఁడ న
న్నీపాడిం గరుణింపు, మోప నిఁక నే నెవ్వారికిం బిడ్డగాఁ,
జేపట్టం దగుఁ, బట్టి మాన దగదో శ్రీకాళ...... 26

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నీపేరున్=నీనామమును, భవత్=నీయొక్క, అంఘ్రితీర్థము=పాదోదకమును, భవత్=నీచేత, నిష్ఠ్యూత=ఉమియబడిన, తాంబూలమున్, నీపళ్ళెంబు=నీభోజనపాత్రలోని, ప్రసాదమున్=ఉచ్ఛిష్టమును, కొని=స్వీకరించి, నీబిడ్డడన్=నీపుత్త్రుడను, ఐనాఁడన్ గదా=అయితినిగదా, ఈపాడిన్=ఈన్యాయముచేత, అనగా పితృపుత్రన్యాయముచేత, కరుణింపుము=దయజూడుము, ఎవ్వారికిన్=ఎవ్వరికైనను, బిడ్డగాన్=పుత్త్రుడ నగుటకు, అనగా తల్లిగర్భమునందు జన్మించుటకు, ఓపను=సహింపలేను, చేపట్టన్=(నన్ను) నవలంబించుట, తగున్=న్యాయమైనది, పట్టి=స్వీకరించి, మానదగదు=విడువకూడదు.

తా. ఓశంకరా! నేను సర్వదా నీనామస్మరణ చేయుచు, నీపాదోదకము త్రాగుచు, నీ వుమిసినతాంబూలము తినుచు, నీయుచ్ఛిష్టము దినుచు నుండుటచేత

నీకు కొడుకునైతిని. కాబట్టి పుత్రవాత్సల్యముతో కాపాడుము. గర్భవాస క్లేశమును సహింపలేను. నన్నువలంబించి విడువరాదు.

శా. అమ్మా యయ్య యటంచు నెవ్వరిని నే నన్నన్నివా నిన్ను నే
సుమ్మా, నీమదిఁ దల్లిదండ్రుల నటంచు న్జూడఁగాఁబోకు, నా
కిమ్మైఁ దల్లియుఁ దండ్రియున్ గురుఁడు నీవే కాన సంసారపుం
జిమ్మంజీఁకటి గప్పకుండఁ గనుమా శ్రీకాళ...... 27

టీ. శ్రీకాళహస్తీశ్వరా=ఓశివా అమ్మా అయ్యా, అటంచున్=అనిచెప్పుచు, నేను, ఎవ్వరిని=ఏమనుష్యులను, అన్నన్=పిలిచినప్పటికి, నిన్ను నేసుమ్మా=నిన్నేసుమా, తల్లిదండ్రుల నటంచున్=కన్నవారి ననుకొనుచు, నీమదిన్=నీచిత్తములో, చూడఁగాఁబోకు=ఆలోచింపకుము, నాకున్, ఇమ్మైన్=ఈదేహము విషయమై, తల్లియున్, తండ్రియున్, గురుఁడు, నీవే, కానన్=కాబట్టి, సంసారపుం జిమ్మంజీకటి=సంసారసంబంధమైన గాఢాంధకారము, (అజ్ఞానము) కప్పకుండన్=ఆవరింపకుండగా, కనుమా=చూడుమా.

తా. ఓశంకరా నేనమ్మా నాయనా యని ఎవరినిపిలిచినను, ప్రపంచమునందుగల స్త్రీపురుష రూపము లన్నియు నీవే కావున ఆపిలుపులు నిన్నే కాని యీ శరీరమును కన్నవారిని కాదు. ఈదేహమునకు తల్లి దండ్రులు నీవే కాని యితరులు లేరు కాబట్టి సంసారవిషయమైన యజ్ఞానమును తొలగించి రక్షింపుము.

మ. కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవనభ్రాంతులై,
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రునకనేకుల్ వారిచే నేగతుల్
వడసెం, బుత్రులులేనియాశుకునకున్ బాటిల్లెనే దుర్గతుల్?
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీకాళ...... 28

టీ. శ్రీకాళహస్తీశ్వరా! అవివేకుల్=వివేకములేనివారు, కొడుకుల్=బిడ్డలు, పుట్టరు=కలుగరు, అటంచున్=అనిచెప్పుచు, జీవన=బ్రతుకువిషయమై, భ్రాంతులై=భ్రమజెందినవారై, ఏడ్తురు, కౌరవేంద్రునకున్=ధృతరాష్ట్రునకు అనేకుల్, కొడుకుల్=అనేకులు కొడుకులు, కల్గరె=పుట్టలేదా, అధృతరాష్ట్రుడు, వారిచేన్=ఆకొడుకులచేత, ఏగతుల్=ఏసౌఖ్యములను, పడసెన్=పొందెను, పుత్రుల్ లేనియాశుకునకున్=కొడుకులులేనిశుకమహర్షికి, దుర్గతుల్=కష్టములు, పాటిల్లెనే=కలిగెనా? అపుత్రకునకున్=బిడ్డలులేనివానికి, మోక్షపదంబు=ముక్తిమార్గము, చెడునే=చెడిపోవునా? (చెడదు.)

తా. ధృతరాష్ట్రునకనేకులుకొడుకులున్నను వారివలనఁగొంచెమైనను సౌఖ్యము

పొందలేదు. శుకమహర్షి కొడుకొండుకైన లేకున్నను అఖండానందం బనుభవించె. బిడ్డలుండిన రక్షింతురనియు లేకుండిన సంరక్షణ జరుగదనియు ననుకొనుట అజ్ఞానమేకాని వేరుకాదు. జ్ఞానికిబిడ్డలు లేకున్నను ముక్తి కలుగును.

మ. గ్రహదోషంబులు దుర్నిమిత్తములు నీకళ్యాణనామంబు ప్ర
త్యహముం బేర్కొనునుత్తమోత్తముల బాధం బెట్టఁగానోపునే?
దహనుం గప్పఁగఁ జాలునే శలభసంతానంబు? నీ సేవఁజే
సి హతక్లేశులు గారుగాక మనుజుల్ శ్రీకాళ...... 29

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ప్రత్యహముక్=దినదినమునను, నీకళ్యాణనామంబు=శుభప్రదమైననీనామమును, పేర్కొను=ఉచ్చరించునట్టి, ఉత్తమోత్తములక్=మిక్కిలిపుణ్యాత్ములను, గ్రహదోషమ్ములు=సూర్యాది గ్రహములవలనకలిగెడు కష్టములు, దుర్నిమిత్తములు=దుశ్శకునములు మొదలగువానివలన కలిగెడు కష్టములు, బాధంబెట్టఁగా=బాధించుటకు, ఓపునే=చాలియుండునా? శలభసంతానం=మిడుతలగుంపు, దహనున్=అగ్నిని, కప్పగాన్=ఆవరించుటకు, చాలునే=తగియుండునా? మనుజుల్=మనుష్యులు, నీసేవఁజేసి=నిన్నుకొలిచి, హతక్లేశులు=కొట్టఁబడినకష్టములుకలవారు, కారుగాక=కారుగదా.

తా. ఓశంకరా! అగ్నిజ్వాలలు మిడుతలను మాడ్చినట్లుగా సమస్తదుర్దోషములను, నశింపజేయునట్టి నీదివ్యనామము సులభసాధ్యమైయున్నప్పటికి మనుష్యులునీనామస్మరణచేసి కృతార్థులు కాలేకున్నారు.

మ. అడుగంబోనిఁక నన్యమార్గరతులం బ్రాణావనోత్సాహినై,
యడుగంబోయినఁ బోదు నీదు పదపద్మారాధక శ్రేణి యు
న్నెడకు, న్నిన్ను భజింపఁగాఁ గనియు నా కేలా పరాపేక్ష కో
రెడి దింకేమి? భవత్ప్రసాదమె తగున్ శ్రీకాళ...... 30

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నేను, ఇకన్=నీసేవగోరికినపిమ్మట, ప్రాణావన=ప్రాణసంరక్షణకొఱకు, ఉత్సాహినై=ఉత్సాహముకలవాడనై, అన్యమార్గ=నీసేవకంటె నితరవ్యాపారములయందు, రతులన్=ఆసక్తికలవారిని, అడుగక్=యాచించుటకు, పోను=వెళ్ళను, పోయినన్=ఏదేనియడుగదలచివెళ్ళితినా, నీదుపదపద్మ=నీపాదపద్మములను,ఆరాధకశ్రేణి=సేవించువారియొక్కసమూహము, ఉన్నెడకుక్=ఉన్నచోటికి,పోదున్=వెళ్ళుదును,నిన్నున్,భజింపఁగాన్=సేవించుట, కనియున్=కలిగియుండగా,పరాపేక్ష=ఇతరులసహాయము, నాకున్,ఏలా=ఎందుకు? భవత్ప్రసా

దమే=నీయనుగ్రహమె, తగున్=[సమస్తకోర్కెలనిచ్చుటకు] చాలియుండును, ఇంకన్=నీదయగలిగినపిమ్మట, కోరడిది=కోరదగినది, ఏమి=ఏమియున్నది.

తా. ఓశంకరా ! నేనితరుల నేదేని యడుగదలంచితినా నీభక్తులకడకేగి సమస్తకోర్కెల నిచ్చెడు నీసేవనుగుఱించి వినసంగతులనే యడుగుదును గాని యితరుల కడకేగి యితరవిషయముల నడుగను.

మ. మదమాతంగము లందలంబులు హరుల్ మాణిక్యముల్ పల్లకుల్
ముదితల్ చిత్రదుకూలముల్ పరిమళంబుల్ మోక్షమీఁ జాలునే
మదిలోఁ బీని నపేక్ష చేసి నృపధామద్వార దేశంబుఁ గా
చి దినంబుల్ వృథపుత్తు రజ్ఞు లకటా శ్రీకాళ...... 31

టీ. శ్రీకాళహస్తీశ్వరా, మదమాతంగములు=మదించినయేనుగులు, అందలంబులు=పార్శ్వములయందుగుమ్మగులేనిపల్లకులు, హరుల్=గుఱ్ఱములు, మాణిక్యముల్=రత్నములు, పల్లకులు=మేనాసవారులు, ముదితల్=స్త్రీలు, చిత్రదుకూలముల్=నానారంగులుగల పట్టులు, పరిమళంబుల్=సుగంధద్రవ్యములు, మోక్షము=ముక్తిని, ఈఁజాలునే=ఇయ్యఁగలుగునా? అజ్ఞులు=అవివేకులు, మదిలో=మనస్సులో, వీనిన్ అపేక్షజేసి=పైనచెప్పినమదగజములు మొదలగువానియందు కోరికచేత, నృపధామ=రాజగృహముయొక్క, ద్వారదేశంబు=గుమ్మమును, కాచి=కనిపెట్టుకొని, దినంబుల్=దినములు, వృథపుత్తురు=వ్యర్థముగా గడుపుదురు, అకటా=ఎంతకష్టము.

తా. ఓశంకరా ! కొందఱజ్ఞానులు మోక్షమునకు ప్రతిబంధకములైనయీలోకసౌఖ్యముల నపేక్షించి రాజులసేవ జేయుచు, కాలమును వ్యర్థముగా గడుపుచున్నారు.

శా. రోసీరోయదు కామినీజనులతారుణ్యోరుసౌఖ్యంబులన్
బాసీపాయదు పుత్రమిత్రజనసంపద్భ్రాంతి వాంఛాలతల్
కోసీకోయదు నామనంబకట నీకుం బ్రీతిగా సత్క్రియల్
చేసీచేయదు దీని త్రుంపఁగదవే శ్రీకాళ...... 32

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నామనంబు=నామనస్సు, కామినీజనుల=స్త్రీలయొక్క, తారుణ్య=యౌవనసంబంధమైన, ఉరుసౌఖ్యంబులన్=గొప్పసుఖములను, రోసిన్=రోతపడియు, రోయదు=రోతపడదు, పుత్ర=బిడ్డలయందునై, మిత్ర=స్నేహితులయందునై, జన=జనులయందునై, సంపత్=ఐశ్వర్యమునందునై, భ్రాంతి=భ్రమను, పాసి=విడిచిపెట్టియు, పాయదు=విడువదు, వాంఛాలతన్=కోర్కెలతీగలను, కోసి=కోసియు, కోయదు=ఛేదించదు, నీకున్, ప్రీతిగా=సంతోషముకలుగునట్లుగా, సత్క్రియల్=మంచిపనులను, చేసి=చేసియును,

చేయుదు, అకటా=ఎంతకష్టము, దీనిత్రుళ్ళు=నామనస్సుయొక్కగర్వమును, అడచవే=తగ్గించుము ?

తా. ఓశంకరా ! నామనస్సు సంసారవిషయ మైనసౌఖ్యాదులయందు నొకప్పుడయిష్టముకలిగి మఱియొకప్పుడు స్వీకరించుచు నొకప్పుడు నీసేవజేయుచు మఱియొకప్పుడు సేవింపకయు స్థిరములేకున్నది. కాబట్టి నామనస్సునకు దృఢవైరాగ్యము నిచ్చి నీసేవయందు స్థిరపరుపుమా.

శా. ఎన్నేళ్లుండుదు నేమిగందు నిఁక నే నెవ్వారి రక్షించెదన్
నిన్నే నిష్ఠ భజించెద న్నిరుపమోన్నిద్ర ప్రమోదంబు నా
కెన్నం డబ్బెడు నెంత కాల మిఁక నే నిట్లున్న నేమయ్యెడిన్
జిన్నం బుచ్చక నన్ను నేలుకొనవే శ్రీకాళ...... 33

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నేను, ఎన్నేళ్లు=ఎన్నిసంవత్సరములు, ఉండుదున్=ఉందును, ఏమి=దేనిని, కందున్=చూతును, ఇకన్=పిమ్మట, ఎవ్వారిన్=ఎవరిని, రక్షింతున్=పోషింతును? నిన్ను, ఏనిష్ఠన్=ఏనియమముతో, భజించెదన్=సేవింతును, నిరుపమ=సాటిలేని, ఉన్నిద్ర=ప్రకాశమానమయిన, ప్రమోదంబు=సంతోషము, నాకున్=నాకు, ఎన్నండు=ఎప్పుడు, అబ్బున్=కలుగును, నేను, ఎంతకాలము, ఇట్లున్నన్=ఈలాగునన్నప్పటికి, ఏమయ్యెడున్=ఏమిలభించును, నన్నున్, చిన్నబుచ్చక, ప్రోవగదవే=రక్షింపుమా.

తా. ఓశంకరా ! నేను చాలకాలమునుండి సంసారమందుండి యాలుబిడ్డలను పోషించుచు నుంటిని. నాకు దీనివలనలాభ మేమియుకనపడకున్నది. నీసేవామార్గము నెఱింగించి మోక్షమిమ్ము.

శా. చావంగాలము చేరువౌ టెఱిఁగియుం జాలింపఁగా లేక త
న్నేవైద్యుండు చికిత్సఁ బ్రోవఁగలఁడో యేమందు రక్షించునో
యేవేల్పుల్ కృపఁ జూతురో యనుచు నిన్నెన్నంగ లేరై చింతింపఁగా
జీవచ్ఛ్రాద్ధముఁ జేసికొన్నయతియున్ శ్రీకాళ...... 34

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఆజీవచ్ఛ్రాద్ధము, ఆ—ప్రసిద్ధమైన, జీవత్=బ్రతికియుండగనె, శ్రాద్ధము=చచ్చిన వారికి పరలోకసుఖముకొరకు చేయుకర్మను, చేసికొన్న—చేసికొన్నట్టి, యతియున్—సన్యాసియు, చావన్—చచ్చుటకు, కాలము=సమయము, చేరువౌట—సమీపమౌటను, ఎఱిఁగియున్=తెలిసియుండియు, చాలింపగా లేక=జీవితాశను విడువలేక (వైరాగ్యమును పొందలేక) తన్నన్, ఏవైద్యుఁడు, చికిత్సన్—వైద్యముచేత, ప్రోవఁగలఁడో—రక్షింపఁగలఁడో, ఏమందు, రక్షించునో, ఏవేల్పుల్=ఏదేవతలు, కృపన్—దయతో, చూతురో, అనుచున్, నిన్నున్,

ఇంతైనన్=కొంచెమైనను, చింతింపఁడు=ధ్యానింపఁడు.

తా. ఓశంకరా ! సర్వసంగపరిత్యాగియైనసన్న్యాసియును శరీరభ్రాంతిని విడువలేక మరణకాలము సన్నిహితమైనను తనకుగలిగినరోగనివారణార్థమై వైద్యుల నాశ్రయించుచు దేవతలకు మ్రొక్కుచు జీవితాశగలవాఁడై యుండును. (కొందఱు సన్న్యాసులు బ్రతికియున్నప్పుడే తమశ్రాద్ధమును తామే చేసికొనుటఆచారమై యున్నది.)

మ. దినముం జిత్తములో సువర్ణముఖరీ తీరప్రదేశామ్రకా
ననమధ్యోపలవేదికాగ్రమున నానందంబునం బంకజా
సననిష్ఠన్ నిన్నుఁ జూడఁగన్న నదివో సౌఖ్యంబు, లక్ష్మీవిలా
సినిమాయానటనల్ సుఖంబు లగునే శ్రీకాళ...... 35

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! సువర్ణముఖరీ=సువర్ణముఖరీయనెడి కావేరీశాఖయొక్క, తీరప్రదేశ=గట్టుననున్న, ఆమ్రకానన=మామిడితోటయొక్క, మధ్య=నడుమ, ఉపల=రాళ్ళతోకట్టబడిన, వేదికాగ్రమునన్=అరుగుమీఁద, (కూర్చుండి) ఆనందంబునన్=సంతోషముతో, పంకజాసన=పద్మాసనమందు, నిష్ఠన్=నియమముచేత, నిన్నుఁజూడన్=నిన్నుచూచుట, కన్నన్=కన్గొనేని, అది=నీరూపమునుచూచుట, సౌఖ్యంబుపో=ఆనందముసుమా, లక్ష్మీవిలాసిని=లక్ష్మీయనెడిస్త్రీయొక్క, మాయానటనల్=కపట ప్రవర్తనలు, సుఖంబులు=ఆనందకరములైనవి, అగునే=అగునా, కావు.

తా. ఓశంకరా ! సువర్ణముఖరీనదీతీరమునందు మామిడితోటలో పద్మాసనము వేసి కూర్చుండి నీవిగ్రహమును చూచుచుండుటవలన గలిగిన యానందమే ఆనందము కాని సంసారములో చంచలమైన సంపదలవలన గలిగినయానంద మొకయానందము కాదు.

వశిష్ఠుడొకప్పుడు కాళహస్తిక్షేత్రమునకువచ్చి యచటనదిలేనందుకు చింతించి శివునిగూర్చి తపముచేయఁగా నతఁడు బ్రహ్మను సహాయమిచ్చి మందాకినీనదిని పంపెను. ఆనదియొక్క జలము సువర్ణచ్ఛాయకలదై ధ్వనిచేయుచు నాయాశ్రమమును ప్రవేశించుటచే నది సువర్ణముఖరీయనఁ బ్రసిద్ధమైనది.

శా. ఆలంచున్ మెడఁగట్టి దానికి నపత్యశ్రేణిఁ గల్పించి త
ద్బాలవ్రాతము నిచ్చిపుచ్చుకొను సంబంధంబుఁ గావించి యా
మాలర్మంబున బాంధవం బనెడి ప్రేమం గొందఱం ద్రిప్పఁగా
సీలన్ సీలయమర్చిన ట్లొసఁగితో శ్రీకాళ...... 36

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! అలంచున్=భార్యయని చెప్పుచు, మెడగట్టి=మెడకుకట్టి(పశువులకు స్వేచ్ఛావిహారమునకు ప్రతిబంధమైనగుదిబండకట్టినవిధముగా భార్యనుకూర్చి) దానికిన్=ఆభార్యయనెడు గుదిబండకు, అపత్యశ్రేణి=బిడ్డలవరుసను, కల్పించి=కల్పనజేసి, తద్బాలవ్రాతము=ఆబిడ్డలసమూహమును, ఇచ్చి, పుచ్చుకొను, సంబంధంబు=చుట్టరికమును, కావించి=కలుగఁజేసి (తనయొదుబిడ్డలనొకరికిచ్చి పెండ్లిచేయుటవలన నల్లుఁడు మొదలగుచుట్టములు కలుగుదురు. తనకొడుకుల కొకరికన్యను పెండ్లిచేయుటవలన కోడలుమొదలగుచుట్టములు కలుగుదురు) అమాలర్కుంబు నకా=అట్టిశుంఠాలత్వముచే, గాంధసంబనెడు=చుట్టరికమనెడు, ప్రేమన్=రాగముతో కొందఱన్=కొంతమందిజ్ఞానులను, త్రిప్పగాన్=తిప్పుట, సీలన్=గసీకమీఁదను, సీల=ఇంకొకగసీగను, అమర్చినట్లు=నాటినవిధముగా, ఒసఁగితివి=ఇచ్చితివి.

తా. పశువునకు మెడలోఁగట్టినగుదిబండ దానిస్వేచ్ఛావిహారమునకు భంగము కలిగించినవిధముగా నాకు గలిగినభార్య, బిడ్డలు వారిమూలమున గలిగినచుట్టములు మొదలగువారిసంబంధము నిన్నుసేవించుటకు ప్రతిబంధకముగా నున్నది

మ. తనువే నిత్యముగా నొసర్పు మది లేదా చచ్చిజన్మింపకుం
డనుపాయంబు ఘటింపు మీగతుల రెంట న్నేర్పు లేకున్న లే
దని నాకిప్పుడె చెప్పు చేయఁగలకార్యం బున్న సంసేవఁ జే
సి నినుం గాంచెదఁగాక కాలమున నో శ్రీకాళ . . . . 37

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! తనువే=ఈశరీరమె, నిత్యముగాన్=శాశ్వతముగా నున్నదానినిగా, ఒసర్పుము, అది=శరీరమునునిత్యముగాఁజేయుట, లేదా=లేనిపక్షమున, చచ్చి=మృతిబొంది, జన్మింపకుండన్=పుట్టకుండ, ఉపాయంబు=ఉపాయమును, ఘటింపుము=ఆలోచింపుము, ఈగతులరెంటన్=ఈరెండుపనులను, (చేయుటకు) నేర్పు=సామర్థ్యము, లేకున్నన్=లేనిపక్షమున, లేదని, నాకున్, ఇప్పుడే, చెప్పుము, చేయఁగలకార్యంబు — (పైనచెప్పిన రెండుపనులలో నొకదానిగురించి) చేయవలసినపని, ఉన్నన్=ఉన్నపక్షమున, సంసేవన్=చక్కనిసేవను, చేసి, నినన్, కాలమున=నాథన్ధులోనమృతమైనపుడు, కాంచెదగాక=చూతునుగదా

తా. ఓశంకరా ! నన్ను శాశ్వతముగా యుండునట్లు చేయుము. లేదా ముక్తినిమ్ము. ఈరెండింటిలో నేదేని యొకటిచేయుటకు వీలులేనిపక్షమున నేను చేయవలసినది చెప్పుము అట్లైన నిన్ను సేవించి సాయుజ్యమును పొందుగును

మ. పదునాల్గైదె మహాయుగంబు లొకభూపాలుండు చెల్లించె న
య్యుదయాస్తాచలసంధి నాజ్ఞ నొకఁడాయుష్మంతుఁడై; వీరి యు

భ్యుదయం బెవ్వరు చెప్పఁగా వినరొ యల్పు ల్మత్తులై యేల చ
చ్చెదరో రాజుల మంచునక్కటకటా శ్రీకాళ...... 38

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఒకభూపాలుండు=హరిశ్చంద్రమహారాజు, పదు నాలుగు మహాయుగంబులు=పదునాలుగు యుగములయొక్క సమూహకాలమును, ఏలెన్=(భూమిని) పాలించెను, ఒకడు=మఱియొకచక్రవర్తి, ఆయుష్మంతుడై= చిరకాలముజీవించినవాడై, అభ్యుదయాస్తాచల సంధన్=ఉదయపర్వతము యొక్కయు, అస్తాద్రియొక్కయు, మధ్యభాగమునందు, ఆజ్ఞ=తనశాసనమును, చెల్లించెన్= సాగించికొనెను, వీరియభ్యుదయంబు=ఈ రాజులయొక్క సంపదను, చెప్పగాన్= (పెద్దలుపురాణములు) తెలియఁజేయుచుండఁగా, ఎవ్వరు=ఏజనులు, వినరు=ఆలకింపరు ? (అందరువినియున్నారు) అల్పులు=వారికంటెతక్కువస్థితిగలవారు, రాజుల మంచున్=ప్రభువులమని గర్వపడుచు, ఏలచచ్చెదరో=ఎందుకుచచ్చుచున్నారో, తెలియదు.

తా. సప్తద్వీపములతోఁగూడిన భూమినంతయు నేకచక్రముగా నేలినమహారాజు లనేకు లఖండైశ్వర్య మనుభవించి యొక్కతృణమైనను కూడ తీసికొనిపోలేక చచ్చిరి. ఈసంగతి తెలిసియుండియు కొందఱు నీచులు రాజులమని గర్వపడుచు భగవద్భక్తిలేక చచ్చుచున్నారు. కృత, త్రేత, ద్వాపర, కలియుగములు నాలుగు పూర్తియైనకాలము మహాయుగమనబడును. అట్టిమహాయుగములు పదునాలుగు గడచువరకు హరిశ్చంద్రుండుభూమిని పాలించెను.

శా. రాజన్నంతనె పోవునా కృపయు ధర్మం బాభిజాత్యంబు వి
ద్యాజాతక్షమ సత్యభాషణము విద్వన్మిత్రసంరక్షయున్
సౌజన్యంబు కృతంబు తెలుంగుటయు విశ్వాసంబు గాకున్నదు
ర్బీజశ్రేష్ఠులుగాఁ గతంబు గలదే శ్రీకాళ...... 39

టీ. రాజన్నంతనె=ప్రభువనువ్యవహారమురాగానే, కృపయు=దయయు, ధర్మంబు=న్యాయము, అభిజాత్యంబు=మంచికులమునపుట్టుట, విద్యాజాత=చదువు వలనగలిగిన, క్షమ=శాంతము, సత్యభాషణము=నిజముచెప్పుట, విద్వత్=పండితుల యొక్కయు, మిత్ర=స్నేహితులయొక్కయు, సంరక్షణమున్=పోషించుటయు, సౌజన్యంబు=మంచితనము, కృతంబు=ఇతరులుతనకుచేసినయుపకారమును, ఎఱుంగుటయు=తెలిసియుండుటయు, (కృతజ్ఞత) విశ్వాసంబు=నమ్మకము, పోవునా= పోవలసినదా? పోకూడదు, కాకున్నన్=దయాసత్యాదులనువిడువనిపక్షమున, దుర్బీజశ్రేష్టులు=దుష్టజన్మకలవారిలోనధికులు, (నీచులకంటె నీచులు) కాన్=అగుటకు, కతంబు=కారణము, కలదే=ఉన్నదా ? (లేదు.)

తా. రాజులు దయాసత్యాదిగుణములు లేనివారగుటచేతనే నీచాతినీచులగు చున్నారు. కాని వారి నీచతకు మఱియొక కారణము లేదు.

మ. మును నీచే నపవర్గరాజ్యపదవీమూర్ధాభిషేకంబు గాం
చిన పుణ్యాత్ములు నేను నొక్కసరివో చింతించి చూడంగ; నె
ట్లనినం, గీట ఫణీంద్రపోత మదవేదండోగ్ర హింసావిచా
రినిఁ గాఁగా, నినుఁ గానఁగాక మదిలో శ్రీకాళ...... 40

టీ. శ్రీకాళహస్తీశ్వరా! చింతించి=ఆలోచించి, చూడంగన్=చూడగా, మును=పూర్వకాలమున, నీచేన్=నీవలన, అపవర్గ=మోక్షమనెడు, రాజ్యపదవి=ఉన్నతస్థితియందు, మూర్ధాభిషేకంబు=పట్టాభిషేకమును, కాంచిన=పొందినటువంటి, పుణ్యాత్ములు, నేనును ఒక్కసరివో=ఒకవిధముగా సమానమైనవారమే సుమా, ఎట్లనినన్=ఏలాగుననగా, మదిలోన్=మనస్సులో, నినున్, కానఁగాక=చూడను గాని, అనగా ధ్యానింపలేనుగాని, కీట=సాలెపురుగు, ఫణీంద్రపోత=పాముపిల్ల, మదవేదండ=మదపుటేనుగు, ఉగ్ర=కఠినమైన, హింసా=హింసలయందు, విచారిని=తలంపుగలచెంచును, కాగాన్=అయితినేని, (నీభక్తులతో నేను సమానుడ నగుదును)

తా. ఓశంకరా! నేనుస్థిరమనస్సుతో నిన్ను ధ్యానింపకున్నను సాలెపురుగుగాని పాముగాని ఏనుగుగాని చెంచుగాని అయితినేని నీసాయుజ్యమును పొందినవారితో సమానమగుదును. (వీరికథలు 13వ పద్యతాత్పర్యముననున్నవి)

మ. పవమానాశనభూషణప్రకరముల్ భద్రేభచర్మంబు నా
టవికత్వంబు ప్రియంబులై భుజగశుండాలాట వీచారులన్
భవదుఃఖంబులఁ బాపుటొప్పుఁ; గొలఁదిం బాటించి, కైవల్యమి
చ్చి వినోదించుట కేమి కారణమయా శ్రీకాళ...... 41

టీ. పవమానాశన=పాములనెడు, భూషణప్రకరముల్=అలంకారసమూహములు, భద్రేభ=మదగజముయొక్క, చర్మంబు=తోలు, ఆటవికత్వంబు=కిరాతకధర్మము, ప్రియంబులై=ఇష్టములై, భుజగ=పామును, శుండాల=ఏనుగును, ఆటవీచారులన్=బోయవానిని, (గుఱించి) భవదుఃఖంబులు=సంసారసంబంధములైన బాధలను, పాపుట=పోగొట్టుట, ఒప్పున్=తగియుండును, కొలదిన్=తారతమ్యమును, పాటించి=ఆలోచించి, కైవల్యము=మోక్షమును, ఇచ్చి, వినోదించుటకు=క్రీడించుటకు, కారణము=హేతువు, ఏమయా=ఏమియున్నదయా.

తా. ఓశంకరా! నీకుసర్పభూషణములుఇష్టములగుటచేత పామునకుబాధలు

లేకుండ చేయవచ్చును. గజ చర్మ మిష్టమగుటచేత చేనుగునకు బాధలులేకుండ చే యవచ్చును. కిరాతకవేష మిష్టమగుటచేత చెంచునకుదుఃఖములేకుండ చేయవచ్చును. కానివారికిము క్తినిచ్చుటకు కారణమేమి. (వీరికథలు 18వపద్య తాత్పర్యమునందున్నవి)

మ. అమరస్త్రీల రమించినం జెడదు మోహం బి ంతయుం, బ్రహ్మప
ట్టము సిద్ధించిన నాస దీఱదు, నిరూఢక్రోధమున్ సర్వలో
కముల న్మ్రింగిన మాదు, దింగం గలసౌఖ్యం బొల్లఁ; నీసేవఁ జే
సి మహాపాతకవారిరాశిఁ గడతున్ శ్రీకా ... .. 42

టీ. అమరస్త్రీలన్=దేవతాస్త్రీలను, రమించినన్—భోగించినను, మోహంబు=వలపు, ఇంతయున్=కొంచెమైనను, చెడదు—నశింపదు, బ్రహ్మపట్టము=బ్రహ్మలోకమునకుపట్టాభిషేకము, సిద్ధించినన్—కలిగినను, ఆస, తీరదు=తగ్గదు, సర్వలోకములన్=అన్నిలోకములను, మ్రింగినన్—తినినప్పటికి, నిరూఢక్రోధము=దృఢమైనకోపము, మాదు=తగ్గదు, ఇంకన్—ఈలోకమునందు, కలఁ=కలుగునట్టి, సౌఖ్యంబు=సుఖమును, ఒల్లను=ఇష్టపడను, నీసేవఁజేసి=నిన్నుసేవించి, మహాపాతక=బ్రహ్మహత్య మొదలగుపాపములనెడు, వారిరాశి—సముద్రమును, కడతున్=దాటుదును

తా. ఓశంకరా! ఇహలోకసౌఖ్యము లెంత యనుభవించినను తృప్తితీరకున్నది, కాబట్టి వానివైగోసి నీసేవజేసి మహాపాతకములు పరిహరింపదలచితిని.

మ. చనువారిం గని యేడ్చువారు జనుఁడా! సత్యంబుగా జత్తు మే
మనుమానంబిఁక లేదు నమ్ము మని తా నావేళ నా రేవునన్
మునుఁగం బోవుచు బాసచేయుట సుమీ సమ్మోటికిన్ జూడఁగా
చెనఁటుల్గానరు దీనిభావ మిదివో శ్రీకాళ...... 43

టీ. శ్రీకాళహస్తీశ్వరా! చెనటుల్—అజ్ఞులు, చనువారిన్=చచ్చిపోయినవారిని, కని=చూచి, ఏడ్చువారు=ఏడ్చుచుండువారు, జనుఁడా—ఓయయ్యా, ఏము—మేము, సత్యంబుగాన్=నిజముగా, చత్తుము చచ్చుచున్నాము, ఇకన్=ఇప్పటి, అనుమానంబు—సందేహము, లేదు, నమ్ము, అని, తాము, ఆవేళన్=బంధువులుచచ్చినప్పుడు, నారు—సము, ఆరేవునన్—స్నానము చేయుచోట నందు, మునుగన్=స్నానముచేయుటకు, పోవుచున్=పోవుచు, బాస—ప్రతిజ్ఞను, చేయుటను సుమీ=చేయుటయేకాని, సమ్మోటకన్—నిజముగ ర్మతులకైన, చూడగాన్=ఆలోచింపగా, దీనిభావము=దీనియర్థము, ఇదివో—ఇదియని, కానరు=తెలిసి కొనలేరు

తా. ఓశంకరా! ఒడలు మానవులు బంధువులు చచ్చినప్పుడు మేము కూడా చచ్చినవారితో చత్తుమని ప్రతిజ్ఞలుచేయుదురు గాని క్రియచేయలేరు.

మ. భవదుఃఖంబులు రాజకీటముల నేఁ బ్రార్థించినం బాయునే
భవదంఘ్రిస్తుతిచేతఁ గాక, విలసద్బాలక్షుధాక్లేశదు
ర్వ్యధల్ మానునె చూడ మేఁక మెడచంటన్ దల్లికారుణ్యదృ
ష్టి తెఱం గిచ్చుచటంబలెన్ శ్రీకాళ...... 44

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! భవదుఃఖంబులు=సంసారము నందు గలుగు బాధలు, భవత్=నీయొక్క, అంఘ్రి=పాదములయొక్క, స్తుతి చేతఁగాక=పొగడుట చేతనే కాని, రాజకీటములన్=పురుగులవంటి రాజులను, నేన్=నేను, ప్రార్థించినన్=కోరినప్పటికి, పాయునే=పోవునా ? చూడన్, కలుగు విధుల్, విలసత్=అతిశ యించుచున్న, బాల=శిశువు యొక్క, క్షుధా=ఆకలివలన గలిగిన, క్లేశ=కష్టము యొక్క, దుర్వ్యధల్=దుర్వ్యాపారములు, తల్లి, కారుణ్యదృష్టి తెఱంగునన్=ఎక్కువదయతో జూడినచూపుతో, ఇచ్చుచంటబలెన్=కుడుపునట్టి చన్నుచేతను గాక, మేకమెడచంటన్=మేక మెడక్రింద వ్రేలాడెడు చన్నువంటిమాంసఖండము చేత, మానునే=తగ్గునా ?

తా. ఓశంకరా ! మేక దయతో కుడిపిన చన్నుచేత దానిబిడ్డ యాకలిబాధ తగ్గును గాని దాని మెడక్రిందనుండెడు చన్నువంటి యవయవముల చేత మేకపిల్లయాకలితీరదు. ఆవిధముగానే నీసేవవలన సంసారదుఃఖములు నశించును. గాని ధనికుల సేవవలన నశింపవు.

మ. పవి పుష్పంబగు, నగ్ని మంచగు, నకూపారంబు భూమీస్థలం
బవు, శత్రుం డతిమిత్రుఁ డౌ, విషము దివ్యాహారమౌ, నెన్నఁగా
నవనీమండలిలోపలన్ శివశివేత్యాభాషణోల్లాసికిన్;
శివ నీనామము సర్వవశ్యకరమౌ శ్రీకాళ...... 45

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! శివశివేతి=శివశివయని, ఆభాషణ=ఉచ్చరించుటయందు, ఉల్లాసికిన్=కుతూహలముకలవానికి, పవి=వజ్రాయుధము, పుష్పంబు=పువ్వువంటిది, అగున్=అగుచుండును, అగ్ని=నిప్పు, మంచు=మంచువలె చల్లగానున్నది, అగున్=అగును, అకూపారంబు=సముద్రము, భూమీస్థలంబు=నేలవంటిది, అగును, శత్రుండు=పగవాడు, అతిమిత్రుడు=గొప్పస్నేహితుడు, ఔన్=అగును, విషము=చంపెడువస్తువు, దివ్యాహారము=అమృతమువంటిది, ఔన్=అగును, శివ=శుభములనిచ్చువాడా ! ఎన్నగాన్=ఎంచిచూడగా, నీనామమె=నీపేరును చెప్పునట్టిమాటయే, అవనీమండలిలోపలన్=భూమండలములో, సర్వ=సమస్తమును, వశ్యకరము=స్వాధీనపరచునది, ఔన్=అగును.

తా. ఓశంకరా ! కలిగినకష్టములనుతొలగించిలేనిశుభముల నిచ్చెడునీనామ

మును స్మరణచేసెడు నిశ్చలభక్తులకు, కఠినమైనవజ్రాయుధము పువ్వువలె మెత్తనిదగును. కాల్చెడునిప్పు మంచువలె చల్లగానుండును. లోతైనసముద్రము మెరకగును. బాధించెడుపగవాడు మిత్రుడువలె మేలుచేయును. ప్రాణములుతీయువిషము అమృతమువలె నారోగ్యమిచ్చును.

శా. లేవో కానలఁ గందమూలఫలముల్, లేవో గుహల్ తోయముల్
లేవో యేఱులఁ, బల్లవాస్తరణముల్ లేవో, సదా యాత్మలో
లేవో నీవు విరక్తులన్ గనుప జాలింబొంది; భూపాలురన్
సేవ ల్సేయఁగ బోదు రేలొకొ జనుల్ శ్రీకా...... 46

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! కానలన్—అడవులలో, కంద—దుంపలు, మూల=వేళ్ళు, ఫలముల్—పండ్లు, లేవో—కలుగవా? గుహల్—కొండబిలములు, లేవో, ఏఱులన్=నదులలో, తోయముల్—నీళ్ళు, లేవో, పల్లవాస్తరణముల్—చిగురుటాకులసెడుపఱుపులు, లేవో, విరక్తులన్—వైరాగ్యముకలవారిని, గనుపన్—రక్షించుటకు, జాలింబొంది—దయగలిగి, ఆత్మలోన్—మనస్సులో, సదా—ఎల్లప్పుడు, నీవు, లేవో—ఉండవా, జనుల్—ప్రజలు, భూపాలురన్—రాజులను, సేవల్సేయగన్—సేవించుటకై పోదురు—వెళ్ళుచున్నారు, ఏలొకో—ఎందుకో, (కారణము తెలియదు)

తా. ఓశంకరా ! కొండగుహాలయందుండి పండ్లుతిని నదిజలముత్రాగి చిగురుటాకులపై పరుండి నిశ్చలభక్తితో నిన్ను ధ్యానించిన సచ్చిదానందముకలుగునని తెలిసియుండియు కొందఱు అవివేకులు తుచ్ఛసుఖములు గోరి ధనవంతుల సేవజేయుచుందురు.

మ. మును నేఁ బుట్టినపుట్టు లెన్నిగలవో, మోహంబుచే నందుఁ జే
సినకర్మంబులప్రోవు లెన్నిగలవో, చింతించినం గాన; నీ
జననంబే చరమని యున్నవాఁడ నిదియే చాలింపవే, నిన్నుఁ గొ
ల్చిన పుణ్యంబునకుం గృపారతుఁడవై శ్రీకా...... 47

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! మును—ఈ జన్మముకంటె ముందు, నేన్=నేను, పుట్టిన—పుట్టినయటువంటి, పుట్టువుల్=జన్మములు, ఎన్నికలవో—ఎన్నియున్నవో, అందున్—ఆజన్మములలో, మోహంబుచేన్—మోహముచే, చేసిన కర్మంబుల=చేసినట్టి పుణ్యపాపములయొక్క, ప్రోవులు=రాసులు, ఎన్నికలవో—ఎన్నియున్నవో, నేన్—నేను, చింతించిన్—ఆలోచించియు, కానన్—చూడలేను, ఈజననంబే—ఈజన్మమే, చరమము—కడపటిది, అని—అని, యున్నవాఁడన్—ఉంటిని, నిన్నున్, గొల్చిన పుణ్యంబునకున్—సేవించినందువలన కలిగిన పుణ్యమునకు, కృపారతుఁడవై—దయయందిష్టము కలవాడవై, ఇదియే=ఈ జన్మమే, చాలింపవే—ముగింపుమా ?

తా. ఓశంకరా! నేనిది వరకెన్ని జన్మము లెత్తితినో యెన్ని పుణ్యపాపములు చేసితినో తెలియదు. ఈజన్మమున నీసేవ దొరికినది కాబట్టి యింక నాకు జన్మము లేదని నిను నమ్ముకొని యుంటి. కరుణించి నాకు మోక్షమిమ్ము.

మ. తను వెందాఁక ధరిత్రినుండు, నను నందాఁక న్మహారోగ దీ
పనదుఃఖాదులఁ బొందకుండ ననుకంపాదృష్టివీక్షించి, యా
వెనుక న్నీ పదపద్మ ముల్దలంచుచు న్విశ్వప్రపంచంబుఁ బా
సినచిత్తంబున నుండఁ జేయఁగదవే శ్రీకాళ...... 48

టీ. శ్రీకాళహస్తీశ్వరా! తనువు=ఈశరీరము, ధరిత్రిన్=భూమియందు, ఎందాక=ఎంతవరకు, ఉండున్=నిలుచునో, అందాక=అంతవరకు, ననున్=నన్ను, మహారోగ=గొప్పవయిన జబ్బులను, దీపన=అతిశయించెడు, (గొప్పవైన)దుఃఖాదులన్=దుఃఖములు మొదలగువానినిన్ని, పొందకుండన్=పొందనివిధముగా, అనుకంపాదృష్టిన్=కరుణా కటాక్షముతో, వీక్షించి=చూచి, ఆవెనుకన్=నీదయకలిగిన పిమ్మట, విశ్వప్రపంచంబు=సమస్తలోకవ్యవహారమును, పాసినచిత్తంబునన్=విడిచినమనస్సునందు, నీపదపద్మముల్=నీపాదారవిందములను, తలంచుచున్=ధ్యానించుచు, ఉండగన్=ఉండునట్లు, చేయగదవే=చేయుమా?

తా. ఓశంకరా! ఈశరీరమున్నంత వరకు దీని కేబాధలు లేకుండ జేసి నామనస్సును లోకవ్యవహారముల మీఁదకు పోనియ్యక నిన్ను ధ్యానించుటకై స్థిరపరుపుము.

మ. మలభూయిష్ఠ మనోజధామము సుషుమ్నాద్వారమో, యారుకుం
డలియో, పాదకరాక్షియుగ్మములు షట్కంజంబులో, మోముపై
జలజంబో, నిటలంబు చంద్రకళయో, సంగంబు యోగంబొ, గా
సిలి సేవింతురు కాంతలన్ భువిజనుల్ శ్రీకాళ...... 49

టీ. శ్రీకాళహస్తీశ్వరా! మలభూయిష్ట=అపరిశుద్ధముతో నిండిన, మనోజధామము=యోని, సుషుమ్న=సుషుమ్న యను పేరు గల నాడియొక్క, ద్వారమో=వాకిలియో? అనగా మొదటిభాగమా? ఆరు=నూగారు (రోమరాజి), కుండలియో=శరీరములో నుండెడు భుజంగనాడియో, పాద=కాళ్ళయొక్క, కర=చేతులయొక్క, అక్షి=కన్నులయొక్క, యుగ్మములు=జంటలు, షట్కంజంబులో=దేహములో నుండెడు ఆరుపద్మములో, మోము=ముఖము, పైజలజమో=అన్నిటికంటె మీదనున్న సహస్రార కమలమో, నిటలంబు=నుదురు, చంద్రకళయో=చంద్రకిరణమో, సంగంబు=కూడిక, యోగంబో=ధ్యానమో, గాసిలి=

కష్టపడి, (ఎన్ని కష్టముల నైన సహించి) జనుల్ = మనుష్యులు, భువిన్ = భూమి యందు, కాంతలన్ = స్త్రీలను, సేవింతురు = సేవజేయుదురు.

తా. ఓశంకరా ! యోగులు శరీరములోని భుజంగనాడిని మూలాధారము మొదలుగాని షట్చక్రములవరకు వ్యాపింపజేసి భ్రూమధ్యమునందున్న చంద్రకళామృతం బనుభవించుచు నానందపరవశులై యుందురు. అవివేకు లట్టియానందం బనుభవింపలేక పలుకష్టములవారై తుచ్ఛమైన స్త్రీసౌఖ్యము మరిగి యుందురు.

మ. రసముల్ జలకంబుల్ ప్రసన్న, ల్ప్రసూనముల్ వాచాంసముల్ గంధముల్, ల్వాద్యము
ల్గలశబ్దస్వము, లంచితాంబరము లలంకారంబు, దీప్తు ల్మెఱుం
గులు, నైవేద్యము మాధురీమహిమగా, గొల్తు న్నినున్ భక్తి రం
జిల దివ్యార్చన గూర్చి నేర్చిన క్రియన్ శ్రీకా...... 50

టీ. శ్రీకాళహస్తీశ్వరా! రసముల్ = శృంగారరసము మొదలైన రసములు, జలకంబుల్ = అభిషేకార్థమైన నీళ్ళు, వాచాంసముల్ = వాక్యరచనలు, ప్రసూనములు = పూజార్థమైనపుష్పములు, కలశబ్దస్వములు, మృగమదములవలెను తోచునట్టియర్థములు, వాద్యముల్ = మద్దెల మొదలగు వాద్యములు, అలంకారంబు = ఉపమాలంకారము మొదలైనది, అంచితాంబరము = అందమైన వస్త్రము, మెఱుంగులు = కాంతి గుణము, ఓజోగుణము మొదలైనవి, దీప్తుల్ = దీపములు, మాధురీమహిమ = మాధుర్యగుణాతిశయము, నైవేద్యము = భోజనపదార్థము, కాన్ = అగునట్లుగా, దివ్యార్చన = దశవిధపూజను, కూర్చి = రచించి, (చేసియనుట) భక్తి, రంజిలన్ = ప్రకాశింపగా, నేర్చిన క్రియన్ = అభ్యసించినక్రమముగా, నినున్, కొల్తున్ = సేవింతును.

తా. ఓశంకరా ! నేను వ్రాసిన పుస్తకమునందుగల శృంగారము మొదలగు రసములనెడు జలములచే నీకు నభిషేకము చేసి, వాక్యములనెడి పుష్పములతో పూజించి గొప్పయర్థములనెడు మృదంగములు వాయించి, ఉపమాద్యలంకారములనెడు వస్త్రములు సమర్పించి, ఓజోగుణము మొదలగు గుణములనెడు దీపములు వెలిగించి మాధుర్యమనెడి నైవేద్యంబు సమర్పించి భక్తితో నిన్ను సేవింతును.

శా. ఏలీలన్ రచియింపవచ్చు నుపమోత్ప్రేక్షాధ్వనివ్యంగ్యశ
బ్దాలంకారవిశేషభాషల కలంభ్యంబైన నీరూపముం
జాలుంజాలు, కవిత్వము ల్నిలుచునే! సత్యంబు వర్ణించుచో,
చీ! లజ్జింపగు గాక మాదృశులకున్ శ్రీకా...... 51

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ఉపమ = ఉపమాలంకారము, ఉత్ప్రేక్ష = ఉత్ప్రేక్షాలంకారము, ధ్వని = ధ్వన్యర్థము, వ్యంగ్య = తాత్పర్యార్థము, శబ్దాలంకార = యమ

ము మొదలయినశబ్దాలంకారములు, (మొదలగు) విశేష=విశేషములతోఁగూడిన, భా షలకున్=వాక్యములకు, అలభ్యంబైన=పొందశక్యముకానిది (వర్ణింపశక్యముకానిది) అయిన నీరూపమున్=అయినట్టినీయాకారమును, ఏలీలన్=ఏవిధముగా, నుతింప వచ్చున్=స్తుతిచేయవచ్చును, చాలున్, చాలుకౌ=కవితామార్గములచే నిన్నుస్తుతింపఁబూనుట మానవలసినదే, ఛీ=నిందింపదగిన, మాదృశకవుల్=మావంటికవీశ్వరులు, లజ్జింపరు=సిగ్గుపడరు, కాక=కాని, సత్యంబు=వాస్తవమును, వర్ణించుచో=స్తుతించునప్పుడు, కవిత్వముల్=కవికల్పితములైనవాక్కులు, నిల్చునే=అగునా ?

తా. ఓశంకరా ! ఒకదానితో పోల్చుటకును ఉపేక్షతుకనుగా నూహించుటకునుశక్యముకాని నీవాస్తవస్వరూపమును వర్ణింపజాలని మావంటివారందురు సిగ్గుపడుటచె నిందింపతగినవారే.

శా. పాలుం బువ్వయుఁ బెట్టెద న్గుడువరా పాపన్న ! రాయన్న వే
లే లెమ్మన్న, నొకింత పెట్టఁ ద్లగొని తే లేకున్న నే నొల్ల నం
చెం, లాలింపరె తల్లిదండ్రు లపు డట్లే తెచ్చి వాత్సల్యల
క్ష్మీలీలావచనంబులం గుడుపరా శ్రీకాళ...... 52

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! పాపన్న=ఓబాలుడా, అన్న, రా=ఇటురమ్ము, పాలుంబువ్వయు=పాలను అన్నమును, పెట్టెదన్=పెట్టుదును, కుడువరా=అనుభవింపరా, వే లే లెమ్మన్న=త్వరగాలేచిరా, అన్నన్=అని తల్లిదండ్రులు చెప్పగా, ఒకింతపండ్లు=అరటిపండ్లను, కొని తే=తీసికొనిరమ్ము, లేకున్నన్=పండ్లులేకుండిన, నేను, ఒల్లను=(బువ్వతినుటకు) ఇష్టపడను, అంటే=అనిపిల్లవాడు చెప్పగా, తెచ్చి=పండ్లుతీసికొనివచ్చి, వాత్సల్యలక్ష్మీ=ప్రేమయనెడు సంపదతో గూడిన, లీలావచనంబులన్=ముద్దుమాటలచేత, కుడుపరా=భుజింపచేయరా ?

తా. ఓశంకరా ! పుత్రవాత్సల్యముగల తల్లిదండ్రులు బిడ్డలకోర్కెల దీర్చి గూడదరించునట్లుగా భక్తవత్సలుడవైన నీవును నాకోరికలనిచ్చి నియడా డుము.

మ. కలలంచున్ శకునంబులంచు గ్రహయోగంబంచు సాముద్రికం
బు టంచుం దేవులంచు దృష్టమనుచు న్భూతంబులంచు న్స్వప్నా
దులటంచు న్నిమిషార్ధజీవనములంచున్ భీతిఁ బుట్టించి, యీ
సీలుగుల్ ప్రాణుల కెన్ని జేసితివయా శ్రీకాళ...... 53

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ప్రాణులకున్=జంతువులకు, నిమిషార్ధ=అరనిమిష కాలముండెడు, జీవనములంచున్=ప్రాణములనుచు, ప్రేమ=ఆశను, పుట్టించి=కలుగజేసి, కలలంచున్=స్వప్నములనియు ముందు చెడ్డలు కలుగునయ్యా, శకునం

బులంచున్=శకునములవలన మంచి చెడ్డలు గలుగుననియు, గ్రహయోగంబంచున్= సూర్యాదిగ్రహస్థితులవలన మంచిచెడ్డలుగలుగుననియు, సాముద్రికంబులటంచున్= కరచరణాదులయందు గలిగినరేఖలవలన మంచిచెడ్డలు గలుగుననియు, తెవులంచున్=రోగమనియు, దిష్టమనుచున్=అదృష్టమనియు, భూతంబులంచున్= పిశాచములనియు, విషాదులటంచున్=విషము మొదలగునవియనియు, ఈసిలుగుల్=ఈయుపద్రవములను, ఎన్ని=ఎన్నింటిని, చేసితివయా=కలిగించితివయ్యా!

తా. ఓశంకరా ! జంతువులరనిమిషములో నశించెడు ప్రాణములు స్థిరములని మహామోహమును పొంది శకునములవలనను స్వప్నములు మొదలగువానివలన నేయుపద్రవము కలుగునో యని వగచుచుందురు.

మ. తలమీఁదం గుసుమప్రసాద, మళికస్థానంబు పై భూతి యుం,
కళసీమంబున దండ, నాసికతుద స్గంధప్రసారంబు, లో
పల నైవేద్యముఁ జేర్చు; నేమనుజుఁడాభక్తుఁడు నీకెప్పుడుం
జెలికాఁడై విహరించు రౌప్యగిరిపై శ్రీకాళ... .. 54

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఏమనుజుండు=ఏమనుష్యుడు, తలమీదన్=శిరస్సున, కుసుమప్రసాదము=నీనిర్మాల్యపుష్పమును, అళికస్థానంబుపైన్=నుదురునందు, భూతియున్=భస్మమును, గళసీమంబునన్=కంఠభాగమున, దండ=నీనిర్మాల్యపుష్పములతోకూర్చిన మాలికయు, నాసికతుదన్=ముక్కుకొనను, గంధప్రసారంబు=నీనిర్మాల్యపుష్పముల సువాసనయు, లోపలన్=కడుపులో, నైవేద్యము=నీకునైవేద్యముజేసిన పదార్థమును, చేర్చున్=పొందించునో, ఆభక్తుండు=అటువంటి భక్తిగలవాడు, ఎప్పుడున్=ఎల్లప్పుడు, నీకు, చెలికాడై=మిత్రుడై, రౌప్యగిరిపైన్= వెండికొండమీద, విహరించున్=సంచరించుచుండును.

తా. ఓశంకరా ! ఏభక్తుడు నీనిర్మాల్యమును తన శరీరమున ధరించుచు నీకు నైవేద్యముచేసినపదార్థములను తినుచుండునో వానికి కైలాసవాసము గలుగును.

శా. ఆలుంబిడ్డలు మిత్రులున్ హితులు నిష్టార్థంబు లీనేర్తు రే
వేళ న్వారి భజింపఁ జాలిపడ కావిర్భూత మోదంబునన్;
కాలంబెల్ల సుఖంబునీకు నిక భక్తశ్రేణి రక్షింప కీ
శ్రీ లెవ్వారికిఁ గూడ బెట్టదవయా శ్రీకాళ...... 55

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఏవేళన్=సర్వకాలములయందు, వారిన్=ఆభార్య బిడ్డలు మొదలగువారిని, భజింపన్=సేవింపగా, ఆలున్=భార్యయు, బిడ్డలు, మి

త్రులున్ = స్నేహితులును, హితులున్ = తనకు మేలుకోరెడు వారును, జాలిపడక = ఖేదమును పొందక, ఆవిర్భూత = పుట్టిన, మోదంబునన్ = సంతోషముతో, ఇష్టార్థంబులు — కోరినవస్తువులు, ఈనేర్తురు — ఇయ్యఁజాలుదురు, కాలంబెల్లను = సర్వకాలములయందు, నీకు, సుఖంబు, (కలుగు) నిజభక్తశ్రేణి — నీయొక్క భక్తులసమూహమును, రక్షింపక = కాపాడక, ఇఁకన్ = ఇప్పుడు, ఈశ్రీలు = నీకుగలయీసుఖసంపదలను, ఎవ్వారికిన్ = ఎవరికొరకు, కూడఁబెట్టెద యా — ఎవరికై కూడఁబెట్టెదవయా?

తా. ఓశంకరా ! భార్యబిడ్డలు మొదలగువారిని సేవించినవారు కోరినవస్తువు లనిచ్చుచుందురు. అట్టివారిని విడిచి సర్వదా నిన్ను సేవించెడు భక్తులను నీకుఁగల ని త్యానందమునియ్యక యెవ్వరి కిచ్చెదవో తెలియదు.

మ. సులభుల్ మూర్ఖు లనుత్తమోత్తములు రాజుల్ గల్గి యేవేళ న
న్నలతం బెట్టిన నీపదాబ్జములఁ బాయంజాల నేమిచ్చినం
గలధౌతాచలమేలు టంబునిధిలోఁ గాపుండు టబ్జంబుపై
చెలువొప్పన్సుఖియింపఁ గాంచుటసుమీ శ్రీకాళ...... 56

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! సులభుల్ — సుఖముగాఁ బొందఁదగినవారై యుసలుపంటివారు, మూర్ఖులు = తెలిసి తెలియనివారైనట్టువంటివారు, అనుత్తమోత్తములు — మిక్కిలి మంచివారు కానట్టువంటి, రాజుల్ = ప్రభువులు, కల్గి, నన్నున్, అలఁతన్ — బాధను, పెట్టినన్ = పెట్టినప్పటికి, నీపదాబ్జములన్ — నీపాదారవిందములను, పాయంజాలను = విడువలేను, ఏమిచ్చినన్ = (ఆరాజులు నాకు) ఎట్టికష్టములు కలుగఁజేసినను, (అవి) కలధౌతాచలము = వెండికొండను, ఏలుట — పరిపాలించుట, అంబునిధిలోన్ = సముద్రములో, కాపుండుట = కాపురముండుట, అబ్జంబుపైన్ = తామరపువ్వుమీఁద, చెలువొప్పన్ = అందముగా, సుఖియింపఁ గాంచుట సుమీ = సుఖముగాఁ బొందుటేసుమా.

తా. ఓశంకరా ! దుర్మార్గులైన రాజులు నన్నెన్ని బాధలు పెట్టినను నాబాధలన్నియు నీవొసరించెడు కైలాసప్రభుత్వమనియు సముద్రములో కాపురముండుటయనియు పద్మాసనంబుపైఁ గూర్చుని యోగానందం బనుభవించుటనియు నేభావించెదను. అనగా నేనే నీవని తాదాత్మ్యమును బొందియుండును.

నూరుబ్రహ్మకల్పంబులు చనినపిదప నొకవిష్ణుకల్పమగుననియు, ఆవిష్ణుకల్పంబులు నూరుజరిగినపిదపవారి నొక శివకల్పమగుననియు, ఆశివకల్పములు నూరుగడచిన పిదప మహాప్రళయము గలుగుననియు, అప్పుడు ప్రపంచమంతయు నేకార్ణవమగుననియు, ఆమహాసముద్రమునందుండి శివుడు శంఖమూదుననియు శివపురాణప్రసిద్ధము.

దక్షప్రజాపతి చేసినయజ్ఞమున శివునిభార్యయైన సతీదేవి చనిపోఁగా శివుఁడు మహావైరాగ్యముగలిగి తద్బ్రహ్మాసనంబునఁ గూర్చుండి యాత్మానుసంధానము చేసికొని యఖండానందస్వరూపుఁడైయుండెనని పురాణప్రసిద్ధము. ఈకథలననుసరించి యీ పద్యము చెప్పఁబడినది.

మ. కలధౌతాద్రియు నస్థిమాలికయు గోగంధర్వము న్పుర్రయుం
బులితోలుం బసితంబు పాపతొడవు ల్పోకుండఁ దోబుట్ల కై
తొలినే వారల తోడఁబుట్టవు; కళాదుల్గల్గ మేలయ్యె నా
సిలువు ల్దూరము చేసికొంటెఱిఁగియే శ్రీకాళ...... 57

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! కలధౌతాద్రియున్=వెండికొండయు, అస్థిమాలికయు=బ్రహ్మదేవుని తలపుఱ్ఱెలదండయు, గోగంధర్వము=వృషభమనెడుగుఱ్ఱమును, పుర్రయున్=చేతిలోభిక్షాపాత్రముగా నున్న బ్రహ్మకపాలమును, పులితోలున్, భసితంబు=విభూతియు, పాపతొడవుల్=పాములనెడు భూషణములును, తోఁబుట్లకై=అన్నదమ్ములకై, పోకుండన్=భాగముగా చేరకుండుటకు, తొలిన్=మొట్టమొదట, ఏవారలతోడన్=ఎవ్వరితోడను, (అన్నలతోనుదమ్ములతోను) పుట్టవు=జన్మింపవు, కళాదుల్= (నీకుశిరోభూషణమైన) చంద్రకళ మొదలయినవి, కల్గన్=కల్గుట, మేలయ్యెన్=లాభమయ్యెను, ఎఱిఁగియే=అన్నదమ్ములున్నయెడల తాను సంపాదించుకొనగల సంపద వారికి పంచిపెట్టవలసి వచ్చునని సంగతిని తెలిసియుండియే, ఆసిలుగుల్=సోదరాదిసంబంధమనెడు నుపద్రవములను, దూరము చేసికొంటివి=లేకుండ చేసికొంటివి.

తా. ఓశంకరా ! అన్నదమ్ము లుండిన నుందు కలుగబోయెడు సంపదను వారికి పంచిపెట్టవలసి వచ్చునని యెఱిఁగియుండి యన్నదమ్ములు లేకుండ మొట్టమొదట నీవొక్కఁడవే పుట్టితివి. పరమశివుఁడు నిస్సంగుఁడగుటయీకవి యిట్లుత్ప్రేక్షించి చెప్పెను.

ఒక బ్రహ్మకల్పాంతకాలమునందు శివుఁడు చతుర్ముఖ బ్రహ్మయొక్క తలలు తెగగొట్టి మాలికగా ధరించెనని పురాణప్రసిద్ధము కాబట్టి శివునకస్థిమాలిక కలిగెను.

బ్రహ్మకు నలువక్త్రములనాఁడును మీఁదుగా నొకటియు నైదు ముఖము లుండెడివి. దక్షప్రజాపతికూతురైన సతీదేవిని శివుఁడు వివాహము చేసికొనునప్పుడు బ్రహ్మ పురోహితుఁడుగానుండి యామెసతీదేవి సౌందర్యమునుజూచి కొంచెము మనోవికారము నొందెను. అది శివుఁడు తెలిసి తన యెడమచేతిగోటితోఁ గొట్టగా పైనున్న తల తెగి శివుని యెడమచేతి నంటుకొనియెను. అంతట శివునకు బ్రహ్మహత్య కలిగినది. దీనినిఁ బట్టుకొని భిక్షమెత్తఁగాఁ దీనిలో నెవరైన భిక్షము వేయుదురో వారికి దోషము సంభ

వించుననియు నీకుఁ బోవుననియు బృహస్పతి చెప్పెను. అది తెలిసి దేవతలందరు అల పుఱ్ఱె పట్టుకొని వచ్చినవానికి బిచ్చము పెట్టకూడ దని తమతమ భార్యలతోఁ జెప్పిరి. ఈసంగతి లక్ష్మీదేవికి మాత్రము తెలియలేదు. శివుఁడు మాయాయోగియై వైకుంఠమునకు బిచ్చముకొరకుఁ బోగా శ్రీమహాలక్ష్మి గోరెడు ముత్తెములు దెచ్చి బిచ్చము పెట్టగా శివునిచేతి నంటియున్న బ్రహ్మకపాల మూడిపోయె. అందుచే శివునకు చేతిలో బ్రహ్మకపాల ముండదని పురాణ ప్రసిద్ధము.

మ. శ్రుతులభ్యాసముఁ జేసి శాస్త్రగరిమన్ శోధించి తత్త్వంబుల
న్మతి నూహించి శరీర మస్థిరము బ్రహ్మం బెన్న సత్యంబు గాం
చితిమంచున్ సభలన్ వృథా వచనముల్ చెప్పంగనే కాని ని
ర్జిత చిత్తస్థిర సౌఖ్యముల్ దెలియరో శ్రీకా...... 58

ఓ శ్రీకాళహస్తీశ్వరా! (అజ్ఞానులు) శ్రుతులు — వేదములు, అభ్యాసము చేసి = చదివి, శాస్త్రగరిమన్ — వ్యాకరణము మొదలగు వానియొక్క గల విశేషము లను, శోధించి, పరిశీలించి, తత్త్వంబుల్ = పృథివి, జలము, అగ్ని, గాలి, ఆకాశము, ఇవి పంచభూతములు, వాక్కు, పాణి, పాదములు, గుదము, శిశ్నము, ఇవి యైదు కర్మేంద్రియములు, చర్మము, కన్ను, చెవి, నాలుక, ముక్కు, ఇవి యైదు జ్ఞానేంద్రియములు, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, ఇవి యైదు విషయములు, మూలప్రకృతి, మహత్తు, అహంకారము, బుద్ధి, ఈయిరువది నాలుగింటికి తత్త్వము లని పేరు, ఈతత్త్వము లనుగురించి, మతిన్ — మనస్సులో, ఊహించి — ఇవి నిత్యములా, అనిత్యములా యని యూహలుచేసి, ఎన్నన్ — విమర్శించి చూడగా, శరీరము — పైన చెప్పిన యిరువది నాలుగు తత్త్వములతోఁ గూడిన దేహము, అస్థిరము = శాశ్వతము కానిది, బ్రహ్మంబు — పరమాత్మ, సత్యంబు = వాస్తవమైనది, కాంచితిమి — (మేము) తెలిసికొంటిమి, అంచున్ = అని చెప్పుచు, సభలన్ — సభలలో, వృథావచనముల్ = అనుభవములు లేని మాటలను, చెప్పఁగనే = చెప్పుటకు, (వాలుదురు) కాని = ఇక నేమంటే, నిర్జిత = వశపరచుకొనబడిన, చిత్త = మనస్సునందు, స్థిరసౌఖ్యముల్ = వైరాగ్యమువల్ల గలిగెడు నిత్యసుఖమును, తెలియరు — ఎరుఁగరు.

తా. ఓశంకరా! కొందఱవివేకులు వేదశాస్త్రములు చదివియు శరీరమనిత్య మనియు బ్రహ్మపదార్థము నిత్యమనియుఁ జెప్పుచుందురే కాని శరీర మనిత్య మని తెలిసినందుకు నాశరీరవాంఛ లుడిగి వైరాగ్యమునుఁ బొందలేరు.

మ. గతి నీవంచు భజించువార లపవర్గం బొందఁగా నేల సం
తతముం గూటికి నైచరింప వినలేదా "యాయురన్నం ప్రయ
చ్ఛతి" యంచు న్మొఱవెట్టఁగా శ్రుతులు సంసారాంధ కారాభిధూ
పితదుర్మార్గులు గానఁ గానఁబడ వో శ్రీకాళ... .. 59

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నీవు, గతి=దిక్కు, అంచున్=అని చెప్పుచు, భజించువారలు=సేవించువారు, అపవర్గంబు=మోక్షమును, పొందఁగాన్=పొందుచుండఁగా, (ఇతరులు) సంతతమున్=ఎల్లప్పుడు, కూటికై=అన్నమునకు, చరింపన్=తిరుగుట, ఏల=ఎందుకు? ఆయుః=జీవితకాలము, అన్నం=తిండిని, ప్రయచ్ఛతి=ఇచ్చుచున్నది, అంచున్=అని చెప్పుచు, శ్రుతులు=వేదములు, మొఱవెట్టన్=చాటి చెప్పుచుండఁగా, వినలేదా, వారు=ఒకరిని చూచియు మోక్షమార్గమునుఁ బొందలేనివారు, సంసారాంధకార=సంసార విషయమైన యజ్ఞానమనెడు, అంధకార=చీకటిచేత, అభిధూపిత=చెడిపోయిన, దుర్మార్గులు=నీచులు, కానన్=కాఁబట్టి, వారికి, నీవు, కానఁబడవు=ప్రత్యక్షుఁడవు కావు.

తా. ఓ శంకరా! నిన్ను నమ్మి కొల్చెడు భక్తులు ముక్తిఁగాంచుట చూచుచుండియుఁ గొందఱవివేకులు జీవించినవారికి అన్నము దొరకక మానదని వేదములోఁ జెప్పిన సంగతి తెలియఁగక పొట్టపోసికొనుటకుఁ బ్రయత్నించుచుందురు. అట్టియజ్ఞానులకు నీవు ప్రత్యక్షము కావు.

మ. రతిరాజద్ధతి మీఱి నొక్కపతి గోరాజాశ్వ నిర్ఘాతఁ బో
వతని న్నీవును వేగనొత్తి గవయంబౌఁ గోతులుం దాఁకినిు
గ్రతఁ బోరాడఁగ నున్న యున్నడిమి లేకగోవ్రాత కోకాంల
స్థితిహైతె మొఱవెట్టు నయ్యపవె శ్రీకా...... 60

టీ. శ్రీకాళహస్తీశ్వరా! [illegible] రతిరాజ=మన్మథుని [illegible], ఉద్ధతి=గర్వము, [illegible] గా, గోరాజ [illegible] వాహనుఁడు [illegible], నిన్ను [illegible], నీవు [illegible], వేగన్=త్వరగా, [illegible] గా, గవయంబు=గవయము [illegible] [illegible], [illegible], ఉగ్ర [illegible] భయంకరముగా, [illegible], [illegible] పశువులయి

క్కుయు మధ్యభాగమున, లేగలోవలె=చిన్నదూడలవలె, శోక=దుఃఖము లనెడు, అనల=అగ్నియొక్క, స్థితిపాలై=స్థితికిలోబడి, మొరపెట్టినన్=ఆర్తధ్వనులు చేయఁగా, మనుపవే=రక్షింపుము.

తా. ఓశంకరా ! విరోధియైన మన్మథుడు నిన్ను సేవించెడివారి మనస్సునకు వికారములు కలిగించి నీసేవనుండి మరలింపఁ బ్రయత్నించుచుండు. నీపైఁగల భక్తిమన్మథవికారములనుఁ బరిహరించి నీసేవకై ప్రవర్తింపఁజేయుచుండు. ఈరెండు ధర్మములతోఁగూడి దృఢభక్తికుమరక, పోరాడుచున్న యాబోతుయొక్కయు గవయమృగముయొక్కయు మధ్యనుపడిన లేగదూడవలె పలుకష్టముల పాలై రక్షింపుమని నిన్ను వేడుచుంటిని.

శా. అంతా సంశయమే, శరీరఘటనం బంతావిచారంబె, లో
నంతా దుఃఖపరంపరాన్వితమె, మే నంతా భయభ్రాంతమే,
అంతా నాంత శరీరశోషణమె, దుర్వ్యాపారమే దేహికిన్
చింత న్నిన్నుఁ దలంచి పొందరు నరుల్ శ్రీకాళ...... 61

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నాంత=అంతములేనివాఁడా, దేహికిన్=జీవునకు, అంతా=సర్వవిషయము, సంశయమే=సందేహముతోఁగూడినదే, శరీరఘటనంబు=దేహమునుధరించుట, అంతా=సర్వవిధములచేత, విచారంబె=దుఃఖకారణమె, లోన్=మనస్సులో, అంతా=ఆలోచనయంతయు, దుఃఖపరంపర=దుఃఖములసమూహముతో, అన్వితమె=కూడియున్నదే, మేను=శరీరము, అంతా=అవయవములసమూహమంతయు, భయభ్రాంతమే=భయముచేతవ్యవహరించుచున్నదియే, అంతా=వ్యాపారమంతయు, శరీరశోషణమె=దేహమును క్షీణింపఁజేయునదియే, (చేయునదంతయు), దుర్వ్యాపారమే=దుష్కార్యమే, నరుల్=మనుష్యులు, చింతన్=విచారముతోఁ (గూడి) నిన్నున్, తలంచి=ధ్యానముచేసి, పొందరు=ముక్తిని పొందలేరు.

తా. ఓశంకరా ! జీవుఁడు పంచభూతాత్మకమైన శరీరముధరించి యేమిచేసినను నేమియనుభవించినను నదియంతయు సుక్తిరజతభ్రాంతివలె సుఖభ్రాంతిని గలిగించుచు దుఃఖకారణమగుచుండును. మనుష్యుఁడట్టి మిథ్యాసుఖముకొరకు పలుకష్టములుపడుచు నిన్నుధ్యానించి ముక్తుఁడు కానేరఁడు.

శా. సంతోషించితిఁ జాలుఁజాలు రతిరాజద్వారసౌఖ్యంబులన్;
శాంతింబొందితిఁ జాలుఁజాలు బహురాజద్వారసౌఖ్యంబులన్;

శాంతింబొందెదఁ జూపు బ్రహ్మపదరాజద్వార సౌఖ్యంబు; ని
శ్చింత న్శాంతుఁడ నౌదు నీకరుణచే శ్రీకాళ...... 62

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! రతి రాజ=మన్మథునియొక్క, ద్వార=వాకిలి యొక్క, సౌఖ్యంబులన్=సుఖముల చేత, (స్త్రీసంగమసౌఖ్యములచేత) శాంతింబొందితి=తృప్తిఁబొందితిని, చాలున్ చాలున్=ఇఁక నాకా సౌఖ్యములక్కరలేదు, బహు=విస్తారమైన, రాజద్వార=ప్రభువులవాకిటగలిగిన, సౌఖ్యంబులన్=సుఖముల చేత, (రాజసేవవలనగలిగెడు సుఖముల చేత) శాంతింబొందితి=తృప్తిఁబొందితిని, చాలున్, చాలున్=ఆ రాజసేవా సౌఖ్యములు నాకిఁక నక్కరలేదు, బ్రహ్మపద=కైవల్యమనెడు, రాజద్వార=ప్రభువువాకిట (కలిగెడు) సౌఖ్యంబు=సుఖమును, చూపుము=కనపరుపుము, శాంతింబొందెదను=తృప్తిఁబొందెదను, నీకరుణచేన్=నీదయచేత, నిశ్చింతన్=నిర్విచారముతో, శాంతుఁడను=విరక్తికలవాఁడను, ఔదున్=కాఁగలను.

తా. ఓశంకరా ! నేను శరీరసౌఖ్యము లనుభవించివానిని రోసినీపాలఁబడితి. నీవుకరుణాకటాక్షముతోఁ జూచి నాకు వైరాగ్యముఁ గలిగింపుము.

శా. స్తోత్రం బన్యులఁ జేయ నొల్ల నివ్రతస్థు ల్వోలె వేసంబుతోఁ
బుత్రీపుత్రకళత్ర రక్షణకళాబుద్ధిన్ నృపాలాధమున్
బాత్రంబంచుభజింపఁబోదు రిదియు న్భావ్యంబె యెవ్వారి చా
రిత్రంబెన్నఁడు మెచ్చనెంచి మదిలో శ్రీకాళ...... 63

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! (కొందరు) అన్యులన్=ఇతరులనుగురించి, స్తోత్రంబు=పొగడుటను, చేయన్=చేయుటకు, ఒల్లని=ఇష్టపడని, వ్రతస్థులవోలె=నియమమందున్నవారువలె, వేసంబుతోన్=వస్త్రాలంకారములుధరించినరూపముతో, (కూడి) పుత్రీ=కూతుళ్ళయొక్కయు, పుత్ర=కొడుకులయొక్కయు, కళత్ర=భార్యయొక్కయు, రక్షణ=పోషించుటయనెడు, కళా=విద్యతోఁగూడిన, బుద్ధిన్=బుద్ధితో, నృపాలాధమున్=నీచుఁడయిన రాజును, పాత్రంబంచున్=యోగ్యుఁడని చెప్పుచు, భజింపన్=సేవించుటకు, పోదురు=వెళ్ళుచుందురు, ఇదియున్=ఈ రాజసేవ చేయుట, భావ్యంబె=న్యాయమా, నేను, ఎవ్వారిచారిత్రంబు=ఎవరియొక్కనడవడిని, మదిలోన్=మనసులో, ఎంచి=గణన చేసి, ఎన్నఁడున్=ఎప్పుడును, మెచ్చను=స్తుతింపను.

తా. ఓశంకరా ! కొందరవివేకులు ఇతరులను స్తుతి చేయమని నియమముపట్టినవారువలె నిన్ను స్తుతింపక యాలుబిడ్డలను పోషించుటకై రాజ సేవ చేయుచుందురు. నేనట్లు మానవసేవ చేయను.

మ. అకలంకస్థితి నిల్పి నాదమునుఘంటారావమున్ బిందు దీ
పకళాశ్రేణి వివేకసాధనము లొప్పన్బూని యానంద వా
రకదుర్గాటవిలో మనోమృగము గర్వస్ఫూర్తి వారించు వా
రికిఁగావీడు భవోగ్రబంధలతికల్ శ్రీకాళ...... 64

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నాదమును=ఓంకారమనెడు, ఘంటారావమున్=ఘంటాధ్వనిని, అకళంకస్థితిన్=కల్మషములేని నిలుకడతో, నిశ్చలమైన స్థైర్యముతోన నిభాసము, నిల్పి=ఉంచి, బిందు=బుద్ధియనెడు, దీప=దీపముయొక్క, కళాశ్రేణిన్=కిరణసమూహమును, వివేక=యుక్తాయుక్తవిచారణయనెడు, సాధనములు=వలలు మొదలయినసాధనములను, ఒప్పన్=చక్కఁగా, పూని=స్వీకరించి, ఆనందవారక=ఆత్మానందమును అడ్డగించెడు అజ్ఞానమనెడు, దుర్గాటవిలోన్=దట్టమైనయడవిలో, (తిరుగుచున్న) మనోమృగము=మనస్సనెడు మృగజంతువుయొక్క, గర్వస్ఫూర్తి=గొప్పపోగరును, వారించువారికిన్=అణఁగఁగొట్టినవారికి, భవ=సంసారమనెడు, ఉగ్ర=భయంకరమైన, బంధలతికల్=తిగెలవంటిసంకెళ్ళు, వీడుఁగాక=వదలిపోవునుగదా.

తా. ఓశంకరా! వేటగాండ్రు ఘంటలువాయించియు దీపములు పెట్టియు వలలుపన్నియు, మహారణ్యములోఁ దిరిగెడుమృగమును పట్టునట్లు నిశ్చయముగా యుక్తాయుక్తవిచారణ నిశ్చయజ్ఞానము గలబుద్ధియందు ఓంకారమును స్థిరపరచుకొని ధ్యానించుచు అజ్ఞానకృత్యములలో సంచరించెడు మనస్సును స్వాధీనపరచుకొన్నవారికి పునర్జన్మము లేదు.

మ. ఒకయర్థంబును నిన్ను నేనడుగఁగా నూహింప నెట్లైన బో
మ్మకవిత్వంబులు నాకుఁ జెందనివి యేమో యంటివా నాదుజి
హ్వకు నైసర్గిక కృత్యమింతయు సుమీ ప్రార్థించుటే కాని కో
రికల న్నిన్నును గాన నాకు సతమా శ్రీకాళ...... 65

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నేను, నిన్నున్, ఒకయర్థంబు=ఒకవస్తువును, అడుగఁగాన్=యాచించుటకు, ఊహింపను=తలఁచను, కవిత్వంబులు=కవివాక్యములు, ఏమో=ఎందుచేతనో, నాకున్, చెందనివి=పొందనివి, ఆనందకరములు కానివి, అని, నీవు, అంటివా=అనెదవేని, నాదు జిహ్వకున్=నానాలుకకు, నైసర్గికకృత్యము=సహజమైన పని, ఇంతయును=కవిత్వము చెప్పి నిన్ను స్తుతించుటేసుమా,

ప్రార్థించుటే కాని=యాచించుటయే కాని, కోరికలన్=కోరికలచేత, నిన్నున్, కానన్=చూచుట, నాకు, వశమా=శక్యమగునా.

తా. ఓశంకరా! భక్తిలేక కోరికలచేత నిన్ను ప్రత్యక్షముచేసికొనుట శక్యముకాదు కాఁబట్టినిన్నేవిధమైనకోరికలను కోరను. నాజిహ్వకు కవిత్వము చెప్పుట సహజగుణము. గనుక నీవు వద్దన్నను మానకపద్యములుచెప్పి నిన్ను స్తుతింతును.

మ. శుకము ల్కింశుక పుష్పము ల్గని ఫలస్తోమం బటంచు న్సము
త్సుకతం దేరఁగఁబోవ నచ్చట మహాదుఃఖంబు సిద్ధించుఁ గ
ర్మకళాభాషలకెల్లఁ బ్రాపులగు శాస్త్రంబు ల్విలోకించు వా
రికి నిత్యత్వమనీషదూరమ గదా శ్రీకాళ...... 66

టీ. శ్రీకాళహస్తీశ్వరా! శుకముల్=చిలుకలు, కింశుకముల్=మోదుగు పువ్వులను, కని=చూచి, ఫలస్తోమంబఁట=పండ్లగుత్తులేమో, అంచున్=అనితలంచుచు, సముత్సుకతన్=ఉత్సాహముతో, తేరఁగన్=తెచ్చికొనుటకు, పోవన్=వెళ్ళఁగా, అచ్చటన్=ఆమోదుగుపువ్వు లున్న చోట, మహాదుఃఖము=గొప్ప విచారము, సిద్ధించున్=కలుగును, కర్మ=నిత్యము చేయఁదగిన సంధ్యావందనము, బ్రహ్మయజ్ఞము మొదలగుకర్మలకును, తండ్రితద్దినము మొదలయిన నైమిత్తికకర్మములకును, కళా=చిత్రములు మొదలగునవి వ్రాయుటకు, భాషలకున్=సంస్కృతము మొదలగు భాషలయందు పాండిత్యముఁగలిగించుటకు, ప్రాపులు=ఆశ్రయములు, అగుశాస్త్రంబుల్=అయినట్టి వేదములు మొదలగువానిని, విలోకించు వారికిన్=చూచిన వారికి, (చదివిన వారికి) నిత్యత్వమనీష=సత్యమైన బ్రహ్మజ్ఞానము, దూరమగున్=కలుగదు.

తా. ఓశంకరా! చిలుకలు మోదుగుపువ్వులు పండ్లగుత్తులని భ్రమపడివానిననుభవించి సుఖింపవచ్చునని యెంతో కుతూహలముతో వానియొద్దకుఁబోగా లాభములేకుండుటయే గాక శ్రమకూడఁ గలిగినట్లుగా నేదోసౌఖ్యము కలుగునని నిత్యనైమిత్తికకర్మలనుఁ జెప్పెడు వేదాధ్యయనము మొదలగునవి చేయువారికి బ్రహ్మజ్ఞానముకలుగకపోవుటయేగాక కొన్ని లౌకికబాధలు కలుగును.

మ. ఒకరింజంపి పదస్థులై బ్రతుకఁ దామొక్కొక్క రూహింతు రే
లొకొ తామెన్నఁడుఁ జావరో తమకుఁ బోవో సంపద ల్పుత్రమి
త్రకళత్రాదులతోడ నిత్యసుఖమందం గందురో యున్నవా
రికి లేదో మృతి యెన్నఁడుం గటకటా శ్రీకాళ...... 67

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! (అవివేకులు) ఒక్కొక్కరు=కొందరు, తాము, ఒకరికిన్=ఇతరులను, చంపి, పదస్థులై=ఉన్నతస్థితియందున్నవారై, బ్రతుకఁగన్=జీవించుటకై, ఊహింతురు=ఆలోచింతురు, ఏలొకో=(అదురాలోచన) ఎందుకో, తాము=అట్టిదురాలోచనచేయువారు, ఎన్నఁడున్=ఏకాలమందైనను, చావరో=చచ్చిపోరో, చంపదల్, తమకున్=అట్టిదురాలోచనలు చేయువారికిని, పోవో=నశింపవా, పుత్ర=కొడుకులతోను, మిత్ర=స్నేహితులతోను, కళత్రాదులతోడన్=భార్యమొదలగువారితోను, నిత్యసుఖము=శాశ్వతిసౌఖ్యము, అందంగందురో=పొందుదురా, ఉన్నవారికి=(వెనకుగురూపాలుపట్టినప్పటికి)ఉన్నశిష్టులు మొదలగువారికి, ఎన్నఁడున్=ఎప్పటికైనను, మృతి—చావు, లేదో=కలుగదో, కటకటా= (ఇట్టితలంపు) ఎంతకష్టమైనది.

తా. ఓశంకరా ! కొందఱువివేకహీనులు తమకుఁ దమభార్యబిడ్డలు మొదలగువారికి నెన్నటికి చావులేదని తలంచి యితరులను జంపియు పరులను బాధించియు తాము సౌఖ్యపడవలయునని తలంతురు. ఇది మిక్కిలికష్టమును కలిగించును.

శా. నీకారుణ్యము గల్గినట్టినరుఁ డేనీచాలయంబుం జొరం
డేకార్పణ్యపుమాట లాడ నరుగం డెవ్వారితో వేషముల్
గైకోఁ డేమతము ల్భజింపఁ డిల నేకష్టప్రకారంబులన్
జీకాకై చెడిపోఁడు జీవనదశన్ శ్రీకాళ...... 68

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నీకారుణ్యము=నీయొక్కదయ, కల్గినట్టినరుఁడు=కలిగినమనుష్యుఁడు, ఏనీచాలయంబు—ఏనీచునియొక్కయింటిని, చొరండు=ప్రవేశింపడు, ఎవ్వారితో=ఎవరితోనైనను, ఏకార్పణ్యపుమాటలు=ఏదీనవాక్యములను, ఆడన్=చెప్పుటకు, అరుగండు=వెళ్ళడు, ఏవేషముల్—ఎటువంటి పటాటోపములను, గైకోడు=స్వీకరింపడు, ఏమతముల్=వైష్ణవమతము మొదలగువానిలో వేనినైనను, భజింపఁడు=పొందఁడు, ఇలన్=భూమియందు, జీవనదశన్=జీవించియున్నకాలమునందు, ఏకష్టప్రకారంబులన్=కష్టమునుఁగలిగించెడు సేవనులచేతను, చీకాకై=బలహీనుఁడై, చెడిపోఁడు=కష్టనష్టములను బొందఁడు.

తా. ఓశంకరా ! నీదయకుఁబాత్రుఁడైనభక్తుడు నీయాలయమునే ప్రవేశించితన దీనదశను నీతో మనవిచేసికొనుచు నీకుఁ బ్రియములైన భస్మము రుద్రాక్షమాలికలు మొదలయినవి ధరించి శైవమతమునే స్వీకరించి నీకుఁ బ్రియమైన వ్రతములు, ఉపవాసములు చేయుచుండును గాని యితరము లేవియుఁ జేయడు.

శా. జ్ఞాతుల్ ద్రోహులు వారు సేయుకపటేర్ష్యాదిక్రియాదోషముల్
మాతండ్రాన సహింపరాదు ప్రతికర్మంబించుకే జేయఁగాఁ
బోతే దోషము గాన మాని యతినై పోఁగోరినన్ సర్వదా
చేతఃక్రోధము మానదెట్లు నడతున్ శ్రీకాళ... .. 69

టీ. కాళహస్తీశ్వరా! జ్ఞాతుల్=పినతండ్రి పెత్తండ్రివారిబిడ్డలు, ద్రోహులు=చంపఁదలంపుకలవారు, వారు=అట్టిదురాలోచనగల జ్ఞాతులు, చేయు=చేయునట్టి, కపట=మోసము, ఈర్ష్య=ఓర్వలేమి, ఆది=మొదలగువానితోఁ (గూడిన) క్రియాదోషముల్=పాపకార్యములును, సహింపరాదు=ఓర్వశక్యముకాదు, మాతండ్రాన=మాతండ్రితోడునుమా, ప్రతికర్మంబు=నిత్యనైమిత్తికములైన అన్నిపనులు, ఇంచుకే=కొంచెమే, చేయగాఁబోతే, దోషము=(మనస్సునకు) వ్యాకులము, (కలుగును) కానన్=కాఁబట్టి, మాని=కర్మపరిత్యాగము చేసి, యతినై=సన్యాసినై, పోఁగోరినన్=వెళ్ళఁదలంచితినా, సర్వదా=ఎల్లప్పుడు, చేతఃక్రోధము=మనస్సునందు అహంకారము, మానదు=విడువదు, ఎట్లు=ఏవిధముగా, నడతున్=ప్రవర్తింతును?

తా. ఓశంకరా! జ్ఞాతులుపెట్టెడు సహింపరాని బాధలవలన మనస్స్థిమిత ముండదు. కాఁబట్టి గృహస్థాశ్రమములోనుండి నిత్యనైమిత్తికకర్మలు చేసి కృతార్థుఁడను కానేరను. సన్యాసినై కర్మపరిత్యాగము చేసినను కామక్రోధాదులు విడువవు కాఁబట్టి దానివలనను కృతార్థుఁడను కానేరను. ఆశ్రమధర్మములు విడిచి ముక్తికై సర్వదా నిన్ను సేవించుచుందును.

మ. చదువుల్ నేర్చిన పండితాధములు స్వేచ్ఛాభాషణక్రీడలన్
వదరన్ సంశయభీకరాటవులఁ ద్రోవల్దప్పి వర్తింపఁగా
మదనక్రోధకిరాతు లందుఁ గని భీమప్రౌఢిచేఁ దాఁకినం
జెదరుం జిత్తము చిత్తగింపఁగదవే శ్రీకాళ...... 70

టీ. శ్రీకాళహస్తీశ్వరా! చదువుల్=విద్యలు, నేర్చిన=అభ్యసించిన, పండితాధములు=నీచులయినపండితులు, స్వేచ్ఛా=తమయిచ్చవచ్చినట్లుగా, భాషణ=మాటలాడుటచేతను, క్రీడలన్=ఆటలాడుటచేతను, వదరన్=నిరర్థకముగా మాటలాడఁగా, సంశయ=సంశయములనెడు, భీకర=భయంకరములైన, అటవులన్=అడవులలో, త్రోవల్=న్యాయమార్గములనెడు దారులను, తప్పి=అతిక్రమించి, విడిచి యని భావము, వర్తింపఁగాన్=నడవఁగా, అందుల్=అన్యాయములనెడు తప్పుదారులయందు, మదనక్రోధ=కామక్రోధములనెడు, కిరాతుల్=బోయవాండ్రు, భీమప్రౌఢిచేన్=

భయంకరమైన యాటోపముచేత, తాకినన్=ఎదుర్కొనిరాగా, చిత్తము=మనస్సు, చెదరున్=వ్యాకులపడును, (నా మొఱను) చిత్తగింపఁగదవే=ఆదరముతో వినుమా.

తా. ఓశంకరా ! అడవిలో దారితప్పినవాఁడు చోరకిరాతులనుజూచి వ్యాకుల పడుచుండువిధముగా శాస్త్రములు చదివియు సత్ప్రవర్తనములేక స్వేచ్ఛగా విహరిం చెడువారియొక్క సందేహాస్పదములయిన వాక్యములువిని కామక్రోధములు గలిగి యుండెడు నాచపలచిత్తమునకు దృఢభక్తి నొసంగుము.

శా. రోసిందేటిది రోఁత లేటివి మనోరోగస్థుఁడై దేహి తాఁ
బూసిం దేటిది పూఁత లేటివి మదాపూర్ణంబు లీదేహముల్
మూసిం దేటిది మూఁత లేటివి సదా మూఢత్వమే కల్గఁగా
జేసిం దేటిది చేఁత లేటివి వృథా శ్రీకాళ...... 71

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! దేహి=మనుష్యుడు, మనోరోగస్థుడై=మనోవ్యాధులతోఁ గూడియున్నవాడై, (ఉండెనేని) రోసింది=విడిచినది, ఏటిది=ఏదియుండును, రోతలు=అసహ్యములు, ఏటివి, ఏవియుండును, ఈ దేహముల్=ఈశరీరములు, మదాపూర్ణంబులు=గర్వముతో నిండినవి, (అయియుండెనేని) పూసింది=పూసికొన్నది, ఏటిది=ఏదియుండును, పూతలు=పూసికొనుటలు, ఏటివి=ఎక్కడివి, సదా=యెల్లప్పుడు, మూఢత్వమే, అజ్ఞానమే, కల్గగాన్=కల్గియుండెనేని, మూసింది=కప్పివేయబడినది, ఏటిది=ఏదియుండును, మూతలు=కప్పునవి, ఏటివి=ఏవియుండును, (మనుష్యుడు) వృథా=వ్యర్థమైనపనులను, (చేయుచుండెనేని) చేసింది, ఏటిది, చేతలు=చేయుటలు, ఏటివి=ఎక్కడివి.

తా. ఓశంకరా ! వివేకములేక గర్వముతో నిండి యనేకకోరికలు కోరుచు వ్యర్థముగాఁ గాలము గడపువాఁడు వైరాగ్యము లేనివాఁడు.

శా. శ్రీశైలేశు భజింతునో యభవుఁ గాంచీనాథు సేవింతునో
కాశీవల్లభుఁ గొల్వఁబోదునో మహాకాళేశుఁ బూజింతునో
నాశీలం బను వైన మేరు వనుచున్ రక్షింపవే నీకృపా
శ్రీశృంగారవిలాస హాసములచే శ్రీకాళ... .. 72

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! శ్రీశైలేశున్=శ్రీశైలపర్వతమునందుండు మల్లికార్జున స్వామిని, భజింతునో=సేవింతునా? కాంచీనాథున్=శివకంచిలోనున్న, అభవున్=శివుని, సేవింతునో=కొల్తునా? కాశీవల్లభున్=కాశీలోని వసించిన విశ్వేశ్వరుని, కొల్వన్=సేవించుటకు, పోదునో=వెళ్ళుదునా? మహాకాళేశున్=(ఉజ్జయినీపట్టణములోనున్న)మహాకాళస్వామిని, పూజింతునో=పూజసేయుదునా? నాశీలంబు=నామన

న్ను, అణువైనన్=స్వల్పమైనది అయినప్పటికి, మేరువనుచున్=మేరువుపర్వతమంత గొప్పగాఁదలంచుచు, నీ=నీయొక్క, కృపా, శ్రీ=దయాసంపదతో (కూడిన), శృంగారవిలాస=శృంగారచేష్టలతోఁ (గూడిన), హాసములచేన్=మందహాసములచేత, రక్షింపవే=రక్షింపుమా.

తా. ఓశంకరా ! నేను శ్రీశైలము కాశీ మొదలగు పుణ్యక్షేత్రములకుఁబోయి యక్కడనుండెడు నీలింగములనుఁ బూజింప శక్తిలేనివాఁడనై యవన్నియు నీవేయని భావించుచుంటి కనుక నన్నుదయతోఁ జూడుము.

మ. అయవారై చరియింపవచ్చుఁ దనపాదాంభోజతీర్థంబులన్
దయతోఁ గొమ్మనవచ్చు సేవకుని యర్థప్రాణదేహాదు ల
న్నియు నాసొమ్మనవచ్చుఁ గాని సిరుల న్నిందించి నిన్నాత్మని
ష్క్రియతం గానఁగరాదు పండితులకున్ శ్రీకాళ. . . . . 73

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! (జనుఁడు) అయవారై=గురువై, చరియింపవచ్చున్=తిరుగవచ్చును, తన=తనయొక్క (గురువుయొక్క) పాదాంభోజ=పాదపద్మములయొక్క, తీర్థంబులన్=నీళ్ళను, కొమ్ము=స్వీకరింపుము, (అని) దయతోన్=కరుణతో, అనవచ్చున్=చెప్పవచ్చును, సేవకుని=దాసుఁడవగునీయొక్క, అర్థ=ధనము, ప్రాణ=ప్రాణములు, దేహ=శరీరము, ఆదులు=మొదలయినవి, నాసొమ్ము=నాయధీనమైనవి, (అని) అనవచ్చున్=చెప్పవచ్చును, కాని=ఇఁకనేమనగా, సిరులన్=సంపదలను, నిందించి=దూషించి, విడిచిపెట్టియనిభావము, ఆత్మ=తమయొక్క, నిష్క్రియతన్=కర్మపరిత్యాగముచేత, నినున్=నిన్నును, కానఁగన్=చూచుట, పండితులకున్=శాస్త్రములుచదివినవారికి, రాదు=శక్యముకాదు.

తా. ఓశంకరా ! కొందరుశాస్త్రములుచదివి మతగురువులమని పేరుపెట్టుకొని తమపాదోదకమును శిష్యులచే త్రాగించి నీయర్థప్రాణములు ఆచార్యాధీనములు సుమా యని చెప్పుచుందురేకాని ద్రవ్యవాంఛలు విడిచి సర్వసంగపరిత్యాగము జేసి వైరాగ్యమునుఁ బొందలేరు.

శా. మాయాజాండకరండకోటిఁ బొడిగా మర్దించిరో విక్రమా
జేయుం గాయజుఁ జంపిరో కపటలక్ష్మీమోహముం బాసిరో
యాయుర్దాయభుజంగమృత్యువు ననాయాసంబునన్ గెల్చిరో
శ్రేయోదాయకు లౌదు రెట్లు లితరుల్ శ్రీకాళ. . . . . . 74

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఇతరుల్=నీకంటెనితరదేవతలు, మాయా=మాయచేతకల్పింపబడిన, అజాండ=బ్రహ్మాండములనెడు, కరండ=బరణిచిప్పలయొక్క,

కోటి=సమూహమును, పోడిగాఁగ=చూర్ణముగా, మర్దించిరో=నూరిరా? విక్రమున=పరాక్రమము చేత, అజేయున్=జయింపశక్యముకాని, కాయజున్=మన్మథుని, చంపిరో=చంపినారా? కపట=వంచనలతోఁగూడిన, లక్ష్మీ=సంపదయందు, మోహమున్=అజ్ఞానమును, పాసిరో=విడిచిరా? ఆయుర్దాయ=జీవిత కాల మిచ్చెడు, భుజంగ=త్రాచుపామువంటి, మృత్యువున్=మృత్యుదేవతను, అపాయాసంబునన్=కష్టములేకుండగా, గెల్చిరో=జయించిరా? త్వన్మోదాయకులు=ముక్తిరూపమైనలాభమునిచ్చువారు, ఎట్టులు=ఏవిధముగా, ఔగురు=కాఁగలరు

తా. ఓశంకరా! నీవు మహానాట్యముచేయు నేక బ్రహ్మాండములను నలుగఁగొట్టి, శరీర బలముచే జయింపశక్యముగాని మన్మథునిజంపి మహావైరాగ్యముగలిగి సంపదలనొల్లక, సకలజంతువులనుఁజంపెడు మృత్యువును జయించితివి కావున నిన్నాశ్రయించువారికి సకలసౌఖ్యములొసఁగుటకు నీయందుఁగల గుణవిశేషములలో నొకకైనను నితరులయందు లేకుండుటచే నట్టివారి నాశ్రయించినందువలన నేమియు లాభము లేదు.

మ. చవిగాఁ జూడ వినంగ మూర్కొనఁ దనూసంఘర్షణాస్వాద మొం
దవినిర్మించెదవేల జంతువుల నేతత్క్రీడలే పాతక
వ్యవహారంబులు సేయు నేమిటికి మాయావిద్యచేఁ బ్రొద్దుపు
చ్చి వినోదింపఁగ దీన నేమిఫలమో శ్రీకాళ...... 75

టీ. శ్రీకాళహస్తీశ్వరా! చవి=రుచిని, కాన్=కనుఁగొనుటకు, తెలిసికొనుటకని భావము, చూడన్=రూపములను చూచుటకు, వినంగన్=శబ్దములనువినుటకు, మూర్కొనన్=గంధమునునాఘ్రాణించుటకు, వాసనచూచుటకని భావము, తనూసంఘర్షణ=శరీరసంపర్కమువలన, ఆస్వాదము=సుఖానుభవమును, ఒందన్=పొందుటకు, జంతువులన్=ప్రాణులను, ఏల=ఎందుకు, వినిర్మించెదవు=పుట్టించుచుంటివి, ఏతత్క్రీడలే=(నీయొక్క) ఈవినోదములే, పాతకవ్యవహారంబులు=పాపకృత్యములను, చేయున్=కలుగఁజేయును, మాయావిద్యచేన్=మాయయనెడునింద్రజాలము చేత, ప్రొద్దుపుచ్చి=కాలముగడిపి, వినోదంపంగన్=ఆడుకొనుటకు, ఏమిటికి=ఎందుకు? దీనన్=ఈయాటచేత, ఫలము=లాభము, ఏమి=ఏమియున్నది.

తా. ఓశంకరా! యింద్రజాలమాడువాఁడు చిత్రవిచిత్రములు కనపరచినట్లుగా నీవు జంతువులకుఁ జూచుటకు నేత్రములను వినుటకుఁ జెవులను వాసనచూచుటకు ముక్కును రుచులను తెలిసికొనుటకు నాలుకను చల్లఁదనము వేఁడిమిని తెలిసికొనుటకు శరీరమును నత్యాశ్చర్యముగా సృజించితివి. అవివేకులువానిని దుష్కృత్యములయందు

ప్రవర్తింపఁజేయలేక దుర్వృత్తులయందుఁ బ్రవర్తింపజేసి పాపములు చేయుచున్నారు. ఇట్లు చేయుటవలన నీకేమిలాభమో తెలియదు.

మ. వెనుకం జేసిన ఘోరదుర్దశలు భావింపంగ రోఁతయ్యెడున్,
వెనుక న్ముందుట వచ్చుదుర్మరణము ల్వీక్షింప భీతయ్యెడున్,
నను నేఁ జూడఁగ నావిధు ల్దలఁపఁగా నాకే భయంబయ్యెడుం,
జెనకుం జీఁకటి యయ్యె గాలమునకున్ శ్రీకాళ...... 76

టీ. శ్రీకాళహస్తీశ్వరా! వెనుకన్=ఇంతకుముందు, చేసిన=నేను చేసినటువంటి, ఘోర=భయంకరమైనటువంటి, దుర్దశలు=దుష్కార్యములు, భావింపన్=తలచుకొనగా, రోఁతి=అసహ్యము, అయ్యెడున్=అగుచున్నది, వెనుకన్=ఇంతకుపూర్వకాలమందును, ముందున్=ఇటుపిమ్మటను, వచ్చు=రాబోయెడు, దుర్మరణములు=చెడ్డచావులు, అకాలమరణములనిభావము, వీక్షింపన్=చూడగా, భీతు=భయము, అయ్యెడున్=కలుగుచున్నది, ఏన్=నేను, ననున్=నన్నును, చూడగాన్=చూడగా, నావిధుల్=నేను జేసినపనులను, తలపఁగాన్=తలచికొనఁగా, నాకే, భయంబు, అయ్యెడున్=అగుచున్నది, కాలమునకున్=నాయొక్కజీవితకాలమునకు, చెనకుం జీకటి=బాధించునట్టియజ్ఞానము, అయ్యెన్=కలిగినది.

తా. ఓశంకరా! యింతవరకు నాజీవితకాలమును నజ్ఞానముతోఁ గడపిన నేను, ప్రజ లనుభవించెడికష్టములను, నింతకుముందు చచ్చినవారిని, నిఁకచావబోయెడువారిని తలఁచిచూడఁ గా నాకును నీదురవస్థలు కలుగునని భయపడి యవిలేకుండఁజేయుమని నిన్నుఁ బ్రార్థించుచుంటి.

మ. పరిశీలించితి మంత్రతంత్రములు, చెప్పన్వింటి సాంఖ్యాదియో
గరహస్యంబులు, వేదశాస్త్రములు వక్కాణించితిన్, శంక వో
దరయం గుమ్మడికాయలోని యవగింజంతైన, నమ్మించి సు
స్థిరవిజ్ఞానముత్రోవఁ జెప్పఁగదవే శ్రీకాళ...... 77

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నేను, మంత్ర=గాయత్రి మొదలగుమంత్రములను, తంత్రములు=పెద్దలుచెప్పిన సిద్ధాంతములను, పరిశీలించితిని=చక్కగా తెలిసికొంటిని, సాంఖ్యాది=సాంఖ్యశాస్త్రము మొదలగువానిలోను, యోగ=యోగశాస్త్రము మొదలగువానిలోను, (కలిగిన) రహస్యంబులన్=మర్మములను, చెప్పన్=(పెద్దలు) బోధింపఁగా, వింటిని=వినియుంటిని, వేదములు, శాస్త్రములు=వ్యాకరణము మొదలైనవి, వక్కాణించితిన్=చదివితిని, అరయన్ (ఎంత) పరిశీలించినను

శంక= (నాకుగలిగిన) సందేహము, గుమ్మడికాయలోన, యవగింజంత=ధాన్యపుగింజతో సమానమైనది, అయినన్=అయినప్పటికి, పోదు=నశింపదు, నమ్మించి=[నాకు] నమ్మకముపుట్టించి, సుస్థిర=మిక్కిలిదృఢమైన, విజ్ఞానము=విశేష జ్ఞానముయొక్క, త్రోవ=మార్గమును, చెప్పఁగదవే=బోధింపుమా.

తా. ఓశంకరా ! వేదములు శాస్త్రములు మొదలగునవి యెన్నిపర్యాయము లువిమర్శించినను నాకుఁ గలిగిన సందేహము కొంచెమైనను తీరలేదు. నీవునాసందేహనివృత్తిని చేయుమని నిన్నుఁ బ్రార్థించుచుంటిని.

మ. మొదలం జేసినవారి కర్మములు నిర్మూలంబుగాఁ జేసి దు
ర్మదులై యిప్పుడు వారి కర్మములలో ధర్మం బొనర్పన్ దైవంబున
న్వాదే తా నున్న దురాత్ములెల్ల దమత్రోవం బోవరే యేలచే
సెదరో మీఁదు దలంచి చూడక యధముల్ శ్రీకాళ . . . . 78

టీ శ్రీకాళహస్తీశ్వరా ! అధముల్—నీచులు, మొదలన్—మొదట, పూర్వకాలమునందు, చేసినవారికర్మములు—చేసినవారియొక్క పుణ్యకార్యములను, నిర్మూలంబుగాన్=మొదలులేకుండఁ జేసి, దుర్మదులై= పెద్దగర్వముగలవారై, ఇప్పుడు= ఈసమయమందు, వారు—ఇతరులుచేసిన పుణ్యకార్యములను చెరచినవారు, అధర్మములు—పాపకార్యములను, ఒనర్పన్=చేయఁగా, దైవంబు=దేవుడు, తాను, ఉన్నన్= ఉండఁగనే, తమ్ముఁగాక=ఆగుపాపకార్యములు చేయువారిని, సర్వగ—సర్వగా, దురాత్ములు=దుర్మార్గులు, ఎల్లన్—అందరు, తమత్రోవన్—తాము చేసినట్టి పాపము లనలన గలిగెడు మార్గమునుండి, పోవరె—వెళ్ళరా, మీఁదు రాబోవు కష్టసుఖములను, తలంచి—ఆలోచించి, చూడక—తెలిసికొనలేక, (పాపములను) ఏలచేసెదరో—ఎందుకు చేయుచున్నారో

తా ఓశంకరా ! ఇతరులుచేసినపుణ్యకార్యములను చెరుపుచు నానావిధ పాపములు చేయువారికి దేవుడు తగినఫలమిచ్చును. ఇది తెలియక యవివేకులు పాపములు చేయుచుందురు.

శా. కాసంతైన సుఖంబు గూర్చునొ మనఃకామంబు లీడేర్చునో
హీనం బైన ను చెంత వచ్చునో జగత్ఖ్యాతిం గావించునో
దోసంబుల్ చెడఁబాపునో వలచి యందోడ్తో మిమ్ముం జూపునో
ఛీ! సంసారదురాశ యేలుడుగదో శ్రీకాళ. . . . . 79

టీ శ్రీకాళహస్తీశ్వరా ! సంసార=సంసారసంబంధమైన, దురాశ=చెడ్డదైన యాశ, సుఖంబు—సౌఖ్యమును, కాసంతైనన్—కొంచెమైనను, ఒసఁగునో—కలుగఁజే

యునా? మనఃకామంబులు=మనసులో గలిగెడుకోరికలను, ఈడేర్పనో=సిద్ధింపఁజేయునో, వీసంబైనను=ఏస్వల్పవస్తువైనను, వెంటన్=తనతోఁగూడ, వచ్చునో, జగత్=లోకమంతయు, విఖ్యాతి=విశేషకీర్తిని, కావించునో=గలుగఁజేయునా, దోషంబుల్=పాపములను, పెడఁబాపునో=నాశనము చేయునా, వలచినన్=కోరితే, తోడ్తోన్=కోరినవెంటనే, నినున్=మిమ్ములను, చూపునో=కనబరచునా, ఛీ=నింద్యమైన, సంసారదురాశన్=సంసారవిషయమైనదురాశను, ఏల=ఎందుకు, ఉడుపవో=తగ్గింపవో.

తా. ఓశంకరా! ఏసౌఖ్యములను కలుగఁజేయక సర్వానర్థములకు మూలమైన సంసారదురాశను తొలఁగింపుము.

మ. ఒకపూఁటించుక కూడు తక్కువగునే నోర్వంగలే దెండ కో
పక నీడన్వెదకుం, జలింజడిచి కుంపట్లెత్తుకోఁజూచు, వా
నకు నిల్లిల్లును దూఱు, నీతనువు; దీనన్వచ్చు సౌఖ్యంబు రో
సి కడాసింపరు గాక మర్త్యులకటా! శ్రీకాళ...... 80

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ఈతనువు=ఈదేహము, ఒకపూఁట, కూడు=అన్నము, ఇంచుక=కొంచెము, తక్కువ=లోటు, అగునేని=అయినట్లయితే, ఓర్వంగలేదు=ఆకలినిసహింపలేదు, ఎండకు, ఓపక=సహింపలేక, నీడన్=చల్లనిచోటును, వెదకును, చలిన్=చలిచేత, జడిచి=భయపడి, కుంపట్లు, ఎత్తుకోన్=దాపుకొనుటకు, చూచున్=ప్రయత్నించును, వానకు, (తడిసి) ఇల్లిల్లును, దూఱును=ప్రవేశించును, దీనన్=ఈదేహముచేత, వచ్చుసౌఖ్యము=కలిగెడుసుఖమును, రోసి=అసహ్యించుకొని, మర్త్యులు=మనుష్యులు, కడ=దీనియొక్క తుదను, (మోక్షమును) ఆశింపరు=కోరరు.

తా. ఓశంకరా! ఆకలికి ఎండకు వానకు చలికి సహింపలేనిదై నశించునట్టి యీదేహమునునమ్మి మనుష్యులు ముక్తికొరకుఁ బ్రయత్నింపరు.

శా. కేదారాదిసమస్తతీర్థములు కోర్కిం జూడఁ బోనేటికిన్;
గాదా ముంగిలి వారణాసి, కడుపే కైలాసశైలంబు, మీ
పాదధ్యానము సంభవించునపు డే భావింపఁగా జ్ఞానల
క్ష్మీదారిద్ర్యులు గారె లోకులకటా! శ్రీకాళ...... 81

టీ. శ్రీకాళహస్తీశ్వరా! భావింపఁగాన్=తలఁచిచూడఁగా, నీపాదధ్యానము=నీపాదములపైభక్తి, సంభవించినపుడే, కలిగినసమయమందే, ముంగిలి=వీధిగుమ్మము, వారణాసి=కాసి, కాదా, (అగును) కడుపే=హృదయమే, కైలాసశైలంబు=కైలా

సపర్వతము, (కాదా=అగును) కేదారాది=కేదారము మొదలయిన, సమస్తతీర్థములు= సమస్తమైనపుణ్యక్షేత్రములును, కోర్కెన్=కోరికతో, చూడఁబోన్=చూచుటకై వెళ్ళుట, ఏటికిన్=ఎందుకు? లోకులు=జనులు, జ్ఞానలక్ష్మీ=జ్ఞానసంపదతో, దారిద్ర్యులు=శూన్యమైనవారు, కారే=కారా? అగుదురు, (జ్ఞానములేనివారనుట) అకటా=ఎంతకష్టము.

తా. ఓశంకరా! తనయింటనేయుండి భక్తిజ్ఞానములుగలిగి నిన్ను సేవించు వారిహృదయములయందు జ్ఞానసంపదలనీవు సుస్థిరుఁడవైయుందువు. అట్టి భక్తిజ్ఞానములులేనివారు కొందరు పుణ్యక్షేత్రములకుఁ బోవుచుందురు.

మ. తమకం బొప్పఁ బరాంగనాజన పదద్వంద్వంబులన్ ముద్రింపగ
న్ మహోద్యోగము సేయునెమ్మనము దొంగం బట్టి వైరాగ్యపా
శములం జుట్టి బిగించి నీ చరణ సంస్తంభంబునం గట్టివై
చి సుఖం బెప్పుడుఁ గల్గఁ జేయు గదవే శ్రీ కా.... 82

టీ. శ్రీకాళహస్తీశ్వరా! తమకము=మోహము, ఒప్పన్=కలిగియుండఁగా, పరాంగనాజన=పరస్త్రీలయొక్క, పదద్వంద్వంబులన్=పాదయుగ్మమును, ముద్రింపంగన్= దొంగిలించుటకు, మహోద్యోగంబు=గొప్పప్రయత్నమును, చేయు=చేయునట్టి, నెమ్మనము దొంగన్=మనస్సనెడు దొంగను, పట్టి=పట్టుకొని, వైరాగ్యపాశములన్= కోరికలులేకపోవుటయనెడు త్రాళ్లను, చుట్టి=చుట్టపెట్టి, బిగించి=గట్టిగాకట్టి, నీదు చరణ=నీపాదములనెడు, సంస్తంభంబునన్=స్తంభమునందు, కట్టివైచి=కట్టిపెట్టి, ఎప్పుడున్=ఎల్లప్పుడు, సుఖంబు=సంతోషము, కల్గన్=కలుగునట్లుగా, చేయుఁగదవే=చేయుమా

తా. ఓశంకరా! దొంగతనము చేసినవారిఁ బట్టి త్రెంచి బొండలో బెట్టించినవిధముగా నావలె పరస్త్రీలను ప్రేమించి పరధనము లపహరింపఁ బ్రయత్నించెడు నామనస్సును భోగవాంఛలు లేకుండఁజేసి నీపదధ్యానము చేయుటయందే స్థిరపరుపుము.

శా. వేధం దిట్టఁగ రాదు గాని భువిలో విద్వాంసులం జేయనే
లా? ధీచాతురిఁ జేసెఁ జేసినఁ గులామా పాటనే పోక తత్స
ద్బాధాదుల్ కలిగింపనేల? యఁగీకృత్యం బైన మర్త్యాధములం
జీ! ధాత్రీశులఁ జేయనేటి కకటా శ్రీ కా...... 83

టీ. శ్రీకాళహస్తీశ్వరా! వేధన్=బ్రహ్మను, తిట్టఁగరాదు=తిట్టకూడదు, కాని=ఇకనేమి సరా, భువిలోన్=భూమియందు (ఆ బ్రహ్మ) విద్వాంసులన్=పండి

తులను, చేయన్=సృజియించుట, ఏలా=ఎందుకు ? ధీచాతురిఙ్=బుద్ధికుశలతను, చేసినగులాము=చేసినదానుడు, ఆపాటనే=అంతమాత్రముతో, పోక=ఊరుకొనక, క్షుద్బాధాదుల్=ఆకలిబాధ మొదలగువానిని, కలిగింపన్=కలిగించుట, ఏల=ఎందుకు ? అది=అట్లుచేయుట, కృత్యంబు=స్వభావసిద్ధమైనపని, అయినన్=అయిన యెడల, ధాత్రీశులన్=రాజులను, దుర్మార్గులన్=చెడ్డవారినిగా, చేయఙ్=చేయుట, ఏటికి=ఎందుకు ? అకటా=(ఇట్లుచేయుట) ఎంతకష్టము.

తా. ఓశంకరా ! బ్రహ్మదేవుడు పండితులకు విశేషబుద్ధిచాతుర్యమును కలుగఁజేసి యంతటితో నూరుకొనక వారికి నాకలిబాధను కలుగజేసెనుకాని వారినాదరించి వారిబాధలను తొలగించెడురాజులను సృజింపక పోవుట చాల విచారకరముగా నున్నది.

మ. పుడమి న్నిన్నొకబిల్వపత్రమున నేఁ బూజించి పుణ్యంబునన్
బడయన్నేరక పెక్కుదైవములకున్ బప్పుల్ ప్రసాదంబులుం
గుడుముల్ దోసెలు సారెసత్తులటుకుల్ గుగ్గిళ్ళునుం బెట్టుచుం
జెడియెందుం గొఱగాక పోదు రకటా శ్రీకాళ...... 84

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! పుడమిఙ్=భూమియందు, (కొందరు) ఒకబిల్వపత్రమునసే=ఒక్కమారేడుదళముచేతనే, (నిన్నును) పూజించి, పుణ్యంబునున్=పున్నెమును, పడయన్నేరక=పొందఁజాలక, పెక్కుదైవములకున్=అనేకదేవతలకు, పప్పులు, ప్రసాదంబులున్=అన్నములను, కుడుములు, దోసెలు=రొట్టెలు, సారెసత్తులు=జంతికలు, అటుకులు, గుగ్గిళ్ళునున్, పెట్టుచున్, చెడి=చెడిపోయి, ఎందున్=ఏవిషయమందును, కొఱగాక=ఉపయోగములేక, పోదురు=తిరుగుచుందురు.

తా. ఓశంకరా ! కొందరుఒక్క మారేడుదళముతో నిన్నుఁ బూజించి పుణ్యాత్ములుగాలేక యితరదైవములను సేవించుచు గానివలనను కృతార్థులు గాకున్నారు.

శా. విత్తజ్ఞానము పాదు, నిక్కము భవావేశంబు రక్షోంబు, పు
న్నత్తత్వంబు తదంకురం, బతులితముల్ మాఱాకు, లత్యంతదు
ర్వృత్తుల్ పువ్వులు, పండ్లు దుఃఖముఖావిర్భూతదోషంబులుం,
జిత్తాభ్యున్నతనింబభూజమునకున్ శ్రీకాళ...... 85

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! చిత్త=మనస్సనెడు, అభ్యున్నత=గొప్పదైన, నింబభూజమునకున్=వేపచెట్టునకు, విత్తజ్ఞానము=ధనకాంక్ష, పాదు=బోదె,

నిత్యము=ఎల్లప్పుడు, భవావేశంబు=సంసారవిషయమై మైమరచియుండుట, రక్షాంబువు=పోషించెడునీరు, ఉన్మత్తత్వంబు=గర్వము, తదంకురంబు=ఆచెట్టుయొక్క మొలక, అనృతముల్=అసత్యములు, మాత్రాకులు=రెండవమాఱుగలిగిన ఆకులు, అత్యంతదుర్వృత్తుల్=మిక్కిలి చెడుపనులు, పుప్పులు, మన్మథముఖ=కామము మొదలగువానివలన, ఆశరూపాతి=పుట్టిన, [illegible]ంబుల్=పాపములు, పండ్లు=ఫలములు.

తా. శంకరా! మనస్సనెడు వేపచెట్టు [illegible] నకాంక్షయనెడు బోదెలో పుట్టి సంసారాశ[illegible] నడు నీళ్లవలన పోషింపబడి గర్వమనెడు మొలకకలిగి యసత్యములనెడు ఆకులు [illegible] పుష్పములుగలిగి కామ[illegible]వలన గలిగెడు పాపములనెడు [illegible] వేపచెట్టువలన [illegible] పండ్లుకలుగున ట్లుగా [illegible] సంసారము[illegible]

శా. [illegible] నాయ[illegible], [illegible] వ్రాసియి
[illegible] యా[illegible], [illegible] బ[illegible] ని
[illegible] బరి[illegible] యా[illegible] [illegible]వుల్ గా[illegible]
[illegible] నిజమా శ్రీకా...... 86

టీ. శ్రీకాళహస్తీశ్వరా! [illegible]=[illegible], (నిన్నుఁ కృతినాయకునిగా చే[illegible]) [illegible], [illegible] తదున్=వ్రాయుచుండు కవియును, నీపద్యముల్=నీస్తుతితోగూడి పద్యములను, [illegible], ఇమ్మ, [illegible]రింతున్=చదువ[illegible], అన్వయ[illegible]=[illegible] చెప్పెడువాడును, [illegible]=మనోహరమైన నీకథను చెప్పెడు [illegible], ఇష్టాపూర్తిన్=కోరిక [illegible]గా, పగియించుచున్న యతడున్=[illegible]డువాడును, సద్బాంధవుల్=మంచిచుట్టములు, [illegible]=కాని, పృష్ఠాగత=[illegible] వలనగలిగిన, [illegible]=[illegible]ంధుసమూహము, నిజమా=సత్యమైనదా?

తా. శంకరా! [illegible] భక్తులతో సహవాసముచేసినయెడల ముక్తి కలుగును కా బట్టి నా కు నీభక్తులే పరమబంధువులుగాని సంసారబంధము[illegible] గలిగించెడు పినతల్లి పెత్తల్లి మొదలగువారు [illegible]బంధువులుకారు.

శా. స[illegible]ముఁ బాఁ[illegible], రిపుల[illegible], యాకాంక్షలన్
దంపుల్వేట్టి, క[illegible]ము [illegible], బంధక్లేశ దోషంబులం
జింపు[illegible]సి, న[illegible] సం క్షేపించి, భూతంబులం
జెంప [illegible]యక నిన్నుఁ గాన నగునా శ్రీకా...... 87

టీ. శ్రీకాళహస్తీశ్వరా! సంపద్గర్వము=ధనము వలన గలిగెడు మత్తతను, పాఱఁదోలి=తరిమివేసి, రిపులన్=కామక్రోధాదులనెడు లోపలనుండు శత్రువులను, జంకించి=భయపెట్టి, ఆకాంక్షలన్=కోరికలను, దంపుర్వోట్టి=నలుగఁగొట్టి, కళంకముల్=సందేహములను, నఱికి=ఛేదించి, బంధ=సంసారమనెడు సంకెళ్ళవలనగలిగెడు, క్లేశ=కష్టములను, దోషంబులన్=పాపములను, దింపుల్సేసి=ముక్కలుచేసి, వయోవిలాసములు=వయసుచేతనైన గలిగెడు శృంగారచేష్టలను, వంచించి=నిగ్రహించి, భూతలంబులన్=పృథ్వి, నీరు, నిప్పు, గాలి, ఆకాశము, అను పంచభూతములను, వానిగుణములయిన శబ్దస్పర్శరూపరసగంధములను, చంపక=మక్కడంచక, ప్రొద్దులుగొట్టక, నిన్నున్, గానవగునా=చూడశక్యమా.

తా. ఓశంకరా! ఎవఁడు సమస్తమును గాంచి కామక్రోధాదులనెడి దుష్కోరికలం గోరక పాపపుపనులు చేయక ఏ సందేహములు లేక భోగంబులు గోరక నిశ్చలచిత్తుఁడై నిన్ను ధ్యానించునో అట్టివానికి నీవు ప్రసన్నుఁడ వగుదువు.

శా. రాజశ్రేణికి దాసులై సిరులఁ గోరం జేరఁగా సౌఖ్యమో,
యీజన్మంబు తరింపఁజేయఁగల మిమ్మేప్రొద్దు సేవించు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో, తెలియరీ మానవు ల్పాపరా
జీజాతాతిమదాంధబుద్ధు లగుటన్ శ్రీకాళ . . . 88

టీ. శ్రీకాళహస్తీశ్వరా! రాజశ్రేణికిన్=రాజుల సమూహమునకు, దాసులై=సేవకులై, సిరులన్=సంపదలను, కోరన్=కోరుటకై, చేరఁగాన్=ఆశ్రయించుట, సౌఖ్యమో=సుఖమో, ఈజన్మంబు=ఈ మానవజన్మమును, తరింపఁజేయఁగల=సంసారసముద్రమునుండి దాటింపజేయుశక్తిగల, మిమ్మున్=మిమ్ములను, ఏప్రొద్దున్=సర్వకాలములయందును, సేవించు=సేవించెడు, నిర్వ్యాజాచారము=కపటములేని సత్ప్రవర్తనము, సౌఖ్యమో=సుఖమో, మానవుల్=మనుష్యులు, పాపరాజి=పాపసమూహము వలన, జాత=పుట్టిన, అతిమద=గొప్పగర్వముచేత, అంధ=గ్రుడ్డిదైన, మంచిచెడ్డలు తెలియనిదైన, బుద్ధులు=బుద్ధిగలవారు, అగుటన్=అగుటచేత, తెలియలేరు=ఎఱుఁగరు, ఔను=అదియుక్తమే.

తా. ఓశంకరా! కొందరు మిక్కిలి పొగరెక్కి మంచిచెడ్డలు తెలియక కష్టములనిచ్చెడు సంపదలకొరకు రాజసేవ చేయుచుందురు గాని ముక్తినిచ్చెడు నిన్ను సేవింపఁజాలరు.

శా. నిన్నం జూడరొ మొన్నఁ జూడరొ జనుల్ నిత్యంబుఁ జావంగ
నాపన్నుల్గని యిదా మిథ్యాస్థితి భ్రాంతి సర్జింపలే

కున్నారెన్నఁడు నిన్నుఁ గంటి రిఁక మర్త్యుల్ గొల్వరేమోయిను
న్నిన్నుంబోవక యుండ్రు దైవ గతులన్ శ్రీకాళ...... 89

టీ. శ్రీకాళహస్తీశ్వరా! జనుల్—ప్రజలు, నిత్యంబున్—ఎల్లప్పుడు, చావంగన్=చచ్చుచుండగా, కన్నార్=కన్నులార, చూడరో=చూడరా? మొన్నన్=మొన్న చనిపోయినవారు ముందుకు చనుచుండగా, చూడరో—చూడరా? అపన్నుల్=కష్టములనుభవించెడువారు, (సుఖసంపన్నులు) కన్న—చూచినను, నిరాసమగ్నోడి=విధివశమెనుకొనుచు, ధనభ్రాంతులన్—ధనమునందలి కోరికలు, వదింపలేక—విడిచిపెట్టలేక, ... మర్త్యుల్—మనుష్యులు, ఇఁక—ఇప్పుడు, నన్నున్=నిన్నును, ఎన్నడు ఎప్పుడు, కంటిరి=చూచిరి? ... పవనమందు, గతులన్=... కలవారిని, (చూచి) ... నిన్నున్—నిన్నును, కొల్వరు—సేవింపరు, ఏమో—ఎంత చిత్రమో, తెలియదు

తా. ఓ శంకరా! ప్రజలు ప్రతిదినము జన్మించువారిని చచ్చుచుండియుఁ దమకుఁ గూడ చావు తప్పదని తెలిసికొనలేక నిత్యము మానవులనే సేవించుచు ధనాశచే నిపిడుపక నీకంటె నితరులను గొలుచువారినిఁ జూచి యాశ్చర్యపడక నిన్ను సేవింపకున్నారు. ఇందుకుకారణము తెలియదు

శా. పన్నే యేనుఁగుతోలు దుప్పటము, బువ్వా కాలకూటంబు, చే
గిన్నే బ్రహ్మకపాల, ముగ్రఫణిభోగే కంఠహారంబు మే
ల్పన్నీలాగు నుండఁగాఁ దెలిసి తా నీపాదపద్మంబు చే
ర్చె న్నారాయణుఁ డెట్లు మానముఁ దా శ్రీకా...... 90

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ఏనుగుతోలు—ఏనుగుచర్మమే, దుప్పటము—కప్పుకొను వస్త్రము, (నీకు) పన్నే—అందమైనదే, ఆకాలకూటంబు—ప్రసిద్ధమైన విషము, బువ్వ—అన్నము, బ్రహ్మకపాలము—బ్రహ్మదేవుని పుర్రె, అదే, చేఁగిన్నె=చేతిలోనుండెడు భిక్షాపాత్రయే, ఉగ్రమగు భయంకరమైన, భోగి పాము, మేల్—శ్రేష్ఠమైన, కంఠహారంబు—మెడలోవేసికొనెడు ముత్యాలదండ, ఈలాగు వన్=ఈవిధముగా, నీవు, ఉండఁగా, నారాయణుడు—విష్ణుమూర్తి, నిన్నున్=నిన్ను, తెలిసియున్—ఎరిగియుండియు, తాన్—తాను, మానమున్—అభిమానమును, నీపాదపద్మంబుల్—పద్మములవంటి నీపాదములందు, ఎట్లు—ఎట్లు ... గా, చేర్చెన్=ప్రవేశపెట్టెనో.

తా. ఓ శంకరా! ... శుభములని చెప్పు ... భక్తుండైన విష్ణుమూర్తి నీపాదసేవఁ జేయుటచేత నీయందుఁ గల మహత్త్వము లేవో కలవని ... కలయున్నల నియ్యదగు తెలియుచున్నది.

శా. ద్వారద్వారములందుఁ గంచుకిజనవ్రాతంబు దండంబులన్
దోరంతస్థలి బగ్గనం బొడుచుచుం దుర్భాషలాడన్ మఱిన్
వారిం బ్రార్థన చేసి రాజులకు సేవల్సేయఁగాఁ బోరు ల
క్ష్మీరాజ్యంబును గోరి నీ జనుల్ శ్రీకా...... 91

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నీ జనుల్=నిన్ను సేవించువారు, ద్వారద్వారమునందున్=ప్రతిద్వారమునందున, కంచుకిజనవ్రాతంబు=ద్వారముల నుండెడు కావలివారు, దండంబులన్=కఱ్ఱలతో, దోరంతస్థలిన్=భుజముల మధ్యభాగమున, (రొమ్ముమీద) బగ్గన్=గట్టిగా వచ్చునట్లుగా, పొడుచుచున్=పొడుచుచు, దుర్భాషలు=చెడ్డమాటలను, ఆడన్=ఆడగా, మఱిన్=మఱియు, వారిన్=వారిని, ప్రార్థించి=కోరి, లక్ష్మీ=సంపదను, రాజ్యంబును=ప్రభుత్వము, కోరి=ఆశించి, రాజులకు, సేవల్=సేవను, చేయగాన్=చేయుటకు, పోరు=వెళ్ళరు.

తా. ఓ శంకరా! భక్తులు [illegible] యింపక వారి భృత్యులవలె [illegible] సదా నిన్నే సేవించుచుందురు.

శా. ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండం గుహల్ గల్గవో,
చీరానీకము వీధులం దొరుకదో, శీతామృతస్వచ్ఛవాః
పూరంబేరులఁ బాఱదో, తపసులం బ్రోవంగ నీవోపవో,
చేరం బోవుదు రేల రాజుల జనుల్ శ్రీకా...... 92

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ఊరూరన్=ప్రతిగ్రామమునందున, జనులెల్లన్=జనులు అందరు, భిక్షమున్=భిక్షను, ఇడరో=ఇయ్యరా, ఉండన్=నివసించుటకు, గుహల్=కొండబిలములు, కల్గవో=లేవా, చీరానీకము=వస్త్రసమూహము, వీధులన్=వీధులలో, దొరుకదో=దొరుకదా, శీత=చల్లనయినట్టియు, అమృత=అమృతమువలె తియ్యనైనట్టియు, స్వచ్ఛ=శుభ్రమైనట్టియు, వాఃపూరము=జలప్రవాహము, ఏరులన్=నదులలో, పాఱదో=ప్రవహింపదా, తపసులన్=మునులను, ప్రోవంగన్=రక్షించుటకు, నీవు, ఓపవో=సమర్థుడవుకావా, జనుల్, రాజులన్=ప్రభువులను, చేరన్=చేరుటకు, ఏలన్=ఎందుకో, పోవుదురు=వెళ్ళుచుందురు.

తా. ఓ శివా! [illegible] యన్నము తిని వీధులలో పారవైచిన పాతగుడ్డలు కట్టుకొని కొండగుహలలో నివసించి నదుల నీరు త్రాగుచు నిన్ను ధ్యానించువారికి నీవు రక్షకుడవుండగా జనులు [illegible] నీచులగు రాజుల సేవఁ జేయుదురు.

మ. దయజూ కుండని గొందఱాడుదురు నిత్యంబున్నినున్ గొల్చుచున్

నియమం బెంతో ఫలంబు నంతి కదా నిర్ణేతృ వెవ్వాఁ డింటి యం

త్రముకాప్రొక్తి సు ౧, సు ... బుద్ధి ... నేరుబు న

త్రి ... య ... భ ... కష్టసుఖములు శ్రీకా..... 93

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ... నిత్యంబున్ = ఎల్లప్పుడు, ... చున్ ... ంచును, ... తో, ... , ఆడుదురు = అనుచుందురు, ... అంతేకదా, అగన – అట్లుగా, ... ంచుటకు, నియమంబు – శ్రద్ధ, ఎంతో – ఎంతయుండునో, ఫలంబు – దాని ... , ... కదా – అంతేక లుగునుకదా, ... య ... – ఉండినయెడల ... , భజక = సేవచేయక, ... – మన ... , ... – పొందులేని ... , కోరిన్ = ప్రార్థింపగా, కష్టసుఖములు – కోరదసుఖములు, ... – ఏక ... గా, ... – కలుగును.

తా. శంకరా! పిలిచిన ... , ... నామ ... గాథ ... కేదగిన ఫలము నీకు ... కోరికలు కోరుదురు గాని యిట్లు లభింపదు.

శా. ఆకారం బుకారంబు ... కమ్ముగా నాత్మఘన సిద్ధ ... 

కారాకారముకారయుక్త ... గా, ... 

న్నాదు ... శ్వ ... గిరి ... చే నా ... దబింకు ... 

శ్రీ ... సామీ శ్రీకా .... 94

టీ. శ్రీకాళహస్తీశ్వరా! మకారమ్ – ... , అకా – అ, యకెడునక్షరముతో ను, ఉకార – ఉ, యనెడు ... తోను, మకారము, ... నెడునక్షరముతోను, యుక్తముగు – ... , ఓంకారంబు – ఓంకారమనెడు పేరుగల, అరా ... , తారక ... – (... ) పరబ్రహ్మస్వరూపముగా, ... ఉదయించెన్ = పుట్టెను, ... యుక్తియు ... చేత, ... – ప్రకాశము ... , ఆనాదబిందుల్ – ... ము, బద్ధియు, ... గా, అనగా ... కటికాగా, సుఖశ్రీ = అఖండానందము నెడు ... , ... – ప్రకాశించును, ... నీయాకారము, అనుమా – ఆయానందమనుమా

తా. శంకరా! ... సంద ... ఓంకార

రూపముగాఁ బ్రతిఫలించి జీవుడని వ్యవహారముకలిగి సమస్తప్రపంచ రూపమున వెలుగుచుండును. ఆబుద్ధిని ఓంకారమున లయముచేయగా నఖండానందం బనుభవనీయంబగు. ఆయానందమే నీసన్నిధానము.

శా. నీభక్తుల్మదివేలభంగులను నిను న్సేవింపుచున్ వేడఁగా
లోభంబేటికి వారికోర్కులు కృపాళుత్వంబునం దీర్పరా
దా? భవ్యంబుఁ దలంచి చూడు పరమార్థం బిచ్చి పొమ్మన్న నీ
శ్రీభాండారములోఁ గొంతపడునా శ్రీకాళ... .. 95

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నీభక్తుల్ = నిన్నుసేవించు భక్తిగలవారు, పదివేల భంగులన్ = అనేకవిధములుగా, నినున్ = నిన్ను, సేవింపుచున్ = కొలుచుచు, వేడఁగాన్ = ప్రార్థించుచుండగా, కృపాళుత్వంబునన్ = దయాస్వభావముతో, భవ్యంబు = ఆభక్తుల క్షేమమును, తలంచి = ఆలోచించి, వారికోర్కులు = ఆభక్తులు కోరిన కోరికలను, తీర్పరాదా = చెల్లించకూడదా? లోభంబు = పిసినిగొట్టుతనము, ఏటికి = ఎందుకు? చూడు = ఆలోచించిచూడుము, పరమార్థంబు = (ధర్మార్థ కామములకంటె) ముఖ్యమైన మోక్షమును, ఇచ్చి, పొమ్మన్నన్, శ్రీభాండారములోన్ = నీయొక్క శోభాయుక్తమైన ధనరాశిలో, కొంత = లోటు, పడునా = వచ్చునా, రాదు.

తా. ఓశంకరా! భక్తులు నిన్ననేకవిధముల బ్రార్థించుచున్నను వారికోర్కు లుదీర్పకుంటివి. నీకింతలోభమెందులకు? వారికిముక్తి నొసంగిన నీధనకోశమునకించుకైన లోటుండదు. నీవు దీని నాలోచింపుము.

మ. మొదలన్భక్తుల కిచ్చినాఁడవుగదా మోక్షంబు నేఁ డేమయా
ముదియంగాముదియంగఁ బుట్టుఘనమౌ మోహంబు లోభంబు న
న్నది సత్యంబు కృపం దలంప వొకపుణ్యాత్ముండు నిన్నాత్మఁ గొ
ల్చి దినంబున్ మొఱఁబెట్టఁగాఁ గటకటా శ్రీకాళ...... 96

టీ. శ్రీకాళహస్తీశ్వరా! మొదలన్ = మొట్టమొదట, పూర్వకాలమునందని భావము, భక్తులకున్ = నిన్నుసేవించువారికి, మోక్షంబు = ముక్తిని, ఇచ్చినాడవుకదా = ఇదిసుప్రసిద్ధమే, నేఁడు = ఇప్పుడు, (ఇయ్యవు) ఏమయా = కారణమేమయ్యా, ముదియంగాముదియంగన్ = ముసలితనము రాగా రాగా, ఘనమౌ = అధికమైన, మోహంబు = అజ్ఞానము, లోభంబు = (అంతయునాకే యుండవలెనను) ఆశయు, పుట్టున్ = కలుగును, అన్నది = అనునట్టి సామ్యము, సత్యంబు = నిజమే, ఒకపుణ్యాత్ముండు, ఆత్మన్ = తనమనస్సులో, నిన్నును, కొల్చి = సేవజేసి, దినంబున్ = నిత్యమును, మొఱఁబెట్టన్ = దీనముగా వేడుకొన్నను, కృపన్ = దయతో, తలంపవు = తలచికొనవు.

తా. ఓశంకరా! నీవు పూర్వమందు మార్కండేయుడు మొదలగుభక్తులకు ముక్తి నిచ్చితివని విని, యిప్పుడు నిన్ను పుణ్యాత్ములు సేవింపగా వారినితలచుటకైన లేదు. ఇదిచూడగా "మదిమిసుదర గామూడుగునములు ఎక్కువైనవి." అను సామ్యము నీయెడగల నిజమైనట్లు తోచుచున్నది

శా. కాలద్వా[illegible]వాటబం[illegible] [illegible] ప్రసా[illegible]

[illegible]

[illegible] ప్రా[illegible]

[illegible] శ్రీ [illegible] .. 97

టీ. శ్రీకా[illegible] [illegible] శాస్త్ర[illegible]చేత, అలం కృత[illegible] [illegible] మన్నింపగా, నీ[illegible] [illegible] కాల ముయుని [illegible] [illegible] [illegible] మనుష్యుల [illegible] [illegible] [illegible] [illegible] ఐశ్వర్య [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

తా ఓశంకరా! [illegible] [illegible] వారు ముక్తు[illegible] కాబట్టి [illegible] వ్యాయా[illegible] మలేదు. వారికి [illegible]

మ. [illegible] ప్రాప్తి చుసౌఖ్యంబు నా

న[illegible] బహ్మముగాదు [illegible] మధ్యస్థు [illegible] దా

[illegible] నీయట్లు చూ

చి ది యు [illegible]దము మనుం గనుటన్ శ్రీకా ...... 98

టీ. శ్రీకాళహస్తీశ్వరా! లోకకంటకులచేతన్=జనులను హింసించువారి వలన, ప్రాపించు=కలుగునట్టి, సౌఖ్యంబు=సుఖము, పదివేలయినన్=విస్తారమైనప్పటికి, నామదికిన్=నామనస్సునకు, పథ్యము కాదు=హితము కాదు, సర్వమునకున్=లోకమునకంతకు, మధ్యస్థుడై=పక్షపాతము లేనివాడై, సత్య=నిజము, దాన=ఈవి, దయ=కరుణ, అగుల్=ముద్రలైనవి, కలరాజున్=కలిగినట్టి ప్రభువును, నాకు, ఒసగుము=ఇమ్ము, ఏను=నేను, అన్నానిన్=అట్టి యోగ్యతగల రాజును, నీయట్ల=నిన్నువలె, దినంబున్=దినదినమందును, చూచి=భావించి, కడపటన్=తుదకు, ముదము=సంతోషమును, ఒంగుదున్=పొందుదును.

తా. ఓశంకరా! ప్రజాబాధకులైన దుష్టరాజులవలన సంపదలిచ్చినను నాకానందము గలుగదు. కాబట్టి దయా సత్య శౌచములు గలరాజును కలుగజేసితివేని ఆ రాజును నిన్నుగా భావించి సేవించి, కృతార్థుడనగుదును.

శా. తాతల్ తల్లియుఁ దండ్రియున్ సుతయుఁ బెద్దల్ చావఁగాఁ జూడఁడో
భీతిం బొందఁగ నేల చావునకుఁగాఁ బెల్లాలు బిడ్డల్ హిత
వ్రాతంబున్ సవింప జంతువులకున్ వాలాయమై యుండఁగాఁ
జేతోవీధి నరుండు నిన్ గొలువఁడో శ్రీకాళ...... 99

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నరుండు, తాతల్, తల్లియున్, తండ్రియున్, సుతియున్=వీరు గాక, పెద్దల్=సమస్తము తెలిసినవారును, చావగా=చచ్చుచుండగా, చూడడో=చూడడు లేదా, జంతువులకు, చావు=మరణము, ఆలున్=భార్యయు, బిడ్డలు, హితవ్రాతంబు=మిత్రసమూహము, సవింపన్=ఏడ్చుటయు, వాలాయమై=ఆవశ్యకము కానిది, ఉండగాన్=ఉన్నప్పటికి, చావునకు, భీతిన్=భయమును, పొందగన్=పొందుటకు, ఏల=ఎందుకు? (ఇట్లెంగిరము) చేతోవీథిన్=మనోమార్గములో, నరుండు=మనుష్యుడు, నిన్=నిన్ను, కొలువడు=సేవింపడు.

తా. పుట్టినవాడు చచ్చుటయు, వారి యాలుబిడ్డలు మొదలగువారు రేడ్చుటయు, సహజమని తెలిసియుండియు తాను ఎప్పుడో చత్తునని భయపడుచుండును గాని మృత్యుభయము లేకుండ [illegible] నిన్ను సేవింపడు.

శా. జాతుల్ సెప్పుట సేవ సేయుట మృషల్ సాధించు టన్యాయవి
ఖ్యాతిం బొందుట కొండెగాఁ డవుట హింసారంభకుం డౌట మి
థ్యాతాత్పర్యము లాడు టన్నియుఁ బరద్రవ్యంబు నాశించి యీ
శ్రీ తా నెన్ని యుగంబు లుండఁగలదో శ్రీ కాళ...... 100

టీ. శ్రీకాళహస్తీశ్వరా! మనుష్యుఁడు, జాతుల్ సెప్పుట=జాతకములఁ జూచి వానిఫలములను జెప్పుటయు, సేవఁజేయుట=ఇతరులను కొలుచుటయు, మృషల్ సాధించుట=తంత్రములు కల్పించుటయు, అన్యాయఖ్యాతిన్=దుర్మార్గుఁడనెడు కీర్తిని, పొందుట, కొండెకాఁడు=చాడీలు చెప్పువాఁడు, అవుట, మిథ్యాతాత్పర్యములు=అసత్యములయిన సంగతులను, ఆడుట=చెప్పుట, అన్నియున్=ఈపనులనన్నిటిని, పరద్రవ్యంబు=ఇతరులసొమ్మును, ఆశించి=కోరి, (చేయుచుండును) ఈ శ్రీ=ఈధనము, ఎన్నియుగంబులు, ఉండఁగలదో=ఉండునో?

తా. ఓశంకరా! మనుష్యుఁడు శాశ్వతముగాని ధనమును గోరి యనేకపాపపనులు చేసి జీవించుచుండును.

మ. చెడుగుల్ కొందఱు గూడి చేయఁగఁ బనుల్ చీఁకట్లఁ దూరంగఁ బా
ల్పడితిం గాన గ్రహింపరాని నిను నొల్లం జాలుఁ బొమ్మంచు ని
ల్వెడలం ద్రోచినఁ జూరుపట్టుకొని నే వ్రేలాడుదుం గోర్కులం గో
రెడియర్థంబులు నాకు నేల యిడవో శ్రీ కాళ .... 101

టీ. శ్రీకాళహస్తీశ్వరా! కొందరు, చెడుగుల్=దుర్గుణులయిన, పనుల్=పనులను, చేయంగన్=చేయుచుండఁగా, కూడి=(నేనువారితో) కలిసి, చీఁకట్లన్=చీకటులలో, దూరంగన్=దూరుటకు, పాల్పడితిన్=లోఁబడితిని, కానన్=కాబట్టి, గ్రహింపరాని=స్వీకరించుటకుతగని, నినున్=నిన్ను, ఒల్లను=(చేపట్టుటకు) ఇష్టపడను, చాలున్=ఊరుకొనుము, పొమ్ము=(నన్నాశ్రయింపక) వెళ్ళుము, అంచున్=అనిచెప్పుచు, ఇల్వెడలన్ త్రోచినన్=ఇంటిలోనుండి వెళ్లగొట్టినప్పటికి, నేను, చూరుపట్టుకొని, వ్రేలాడుదున్=వ్రేలుచుందును, కోర్కులన్=ఇచ్ఛచేత, కోరెడియర్థంబులు=కోరినకార్యములు, నాకు, ఏలయిడవో=ఎందుకియ్యవో, [చూచెదను]

తా. ఓశంకరా ! నేను దుర్జనులతో గూడి జారత్వ చోరత్వములు చేసిన పాపాత్ముడనగుటచే నీవు నన్ను పరిహరించినను "ఇంటనుండి వెడలగొట్టగా చూరు పట్టుకు వ్రేలాడు" నన్న సామెత ప్రకారముగా నీవునాకోర్కెదీర్చువరకు నిన్నాశ్రయించక మానను.

మ. భసితోద్ధూళనధూసరాంగులు జటాభారోత్తమాంగుల్ తపో
వ్యసనుల్ సాధితపంచవర్ణరసనుల్ వైరాగ్యవంతుల్ నితాం
తసుఖస్వాంతులు సత్యభాషణులు నుద్యద్రత్నరుద్రాక్షరా
జిసమేతుల్ హర యెవ్వరైన గొలుతున్ శ్రీకాళ...... 102

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! హర=పాపములను హరించువాడా ! భసి...గులు, భసిత=విభూతిని, ఉద్ధూళన=పూసికొనుటచేత, ధూసర=మలినమైన, అంగులు=దేహముకలవారును, జటా...మాంగుల్, జటాభార=జడలగుంపు, ఉత్తమాంగుల్=తలయందుకలవారును, తపోవ్యసనుల్=తపస్సునందు అత్యంతాసక్తి కలవారును, సాధి...సనుల్, సాధిత=సంపాదింపబడిన, పంచవర్ణ=శివపంచాక్షరీమంత్రము, రసనుల్=నాలుకయందుగలవారును, వైరాగ్యవంతుల్=సంసార సుఖములయందు వాంఛలేనివారును, నితాం...తులు, నితాంత=అత్యంతము, సుఖ=సంతోషముతో (నిండిన) స్వాంతులు=మనస్సుకలవారును, సత్యభాషణులును=యధార్థవాక్కులుకలవారును, ఉద్య...మేతుల్, ఉద్యత్=ప్రకాశించుచున్న, రత్న=మణులవంటి, రుద్రాక్షరాజి=రుద్రాక్షమాలికలతో, సమేతుల్=కూడినవారును, ఎవ్వరైనన్=ఏకులమునబుట్టినవారైనను, (వారిని, నేను) కొలుతున్=సేవింతును.

తా. ఓశంకరా ! ఎవ్వరు సంసారవాంఛలువిడిచి సత్యమునేచెప్పుచు నీకు ప్రియమైన విభూతిని జటలను రుద్రాక్షమాలికలను దాల్చి పంచాక్షరీమంత్రమును జపించుచు నానందించుచుందురో అట్టినీభక్తులను నిన్నుగాభావించి సేవింతును.

మ. జలజశ్రీ గలమంచినీళ్ళుగలవా చట్రాతిలో బాపురే
వెలివాడన్ మరి బాపనిల్లు గలదా వేసాలుగా నక్కటా
సలి నాకెండుగుణంబు లెంచి మదిలో నన్నేలరో యంగ నీ
చెలువంబైనగుణంబు లెంచుకొననే శ్రీకాళ...... 103

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! చట్రాతిలోన్=చాపరాతిలో, జలజశ్రీ=పద్మముల శోభ, కలమంచినీళ్ళు=కలిగినట్టితియ్యనినీరు, కలవా=ఉండునా ? మఱి=మఱిన్ని,

చండాలవాటికన్=మాలపల్లెలో, వేసాలుగాని=వేషములేకాని, బాపనిల్లు=బ్రాహ్మణ గృహము, కలదా=ఉండునా? బాపురే=ఇదియాశ్చర్యము, మనంబునన్=నీమనస్సులో, ఆరెండుగుణంబులు=ఆరెండుసంగతులను, నరిన్=చక్కగా, ఎంచి=ఆలోచించి, నన్నున్=నన్నును, రోయంగన్=రోతపడుట, ఏల=ఎందుకు? నీచెలు...బులు, నీ=నీయొక్క, చెలువంబైన=చక్కనైన, గుణంబులు=భక్తవాత్సల్యము మొదలగు ధర్మములను, ఎంచుకొనవే=గలంచుకొనుమా.

తా. ఓశంకరా ! చక్రవర్తియగు నీరును, చండాలవాటికలో బ్రాహ్మణునియిల్లును ఉండనివిధముగా నామనసున మంచిగుణమిప్పటికిలేదు, ముందుకలుగబోదు, నీకుగలభక్తవాత్సల్యమును బట్టియే నన్ను రక్షింపవలెగాని సుగుణములులేవని నన్ను విడువ గూడదు.

మ. గడియల్ రెంటికొ మూటికో గడియకో కాదేని నేఁ డెల్లియో
కడ నేఁడాదికొ యెన్నఁడో యెఱుఁగ మీకాయంబు లీభూమిపైఁ
బడఁగా నున్నవి ధర్మమార్గ మొకటిం బాటింప రీమానవుల్,
చెడుగుల్ నీపదభక్తియుం దెలియరో శ్రీకాళ...... 104

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! ఈకాయంబులు=ఈదేహములు, గడియకో=ఒక్కగడియకో, గడియల్ రెంటికో=రెండుగడియలకో, మూటికో=మూడుగడియలకో, కాదేని=అట్లుకాకుండిన, నేడో=ఈదినముననో, ఎల్లియో=రేపో, కడన్=తుదకు, ఏడాదికో=సంవత్సరమునకో, ఎన్నడో=ఎప్పుడో, ఈభూమిపైన్=నేలమీద, పడగాన్=పడుటకు, ఉన్నవి=సిద్ధముగానున్నవి, మానవుల్=మనుష్యులు, చెడుగుల్=దుష్టులై, ఎరుగక=(శరీరము నశించునని) తెలియక, ధర్మమార్గంబు=పుణ్యకార్యమును, ఒకటిన్=ఒకదానినైనను, పాటింపరు=ఆదరింపరు, నీపదభక్తియున్=నీపాదములయందుభక్తినైనను, తెలియరు=ఎరుగరు.

తా. ఓశంకరా ! దుస్స్వభావులయిన కొందరుమనుష్యులు నశించెడు దేహములునమ్మి యొకపుణ్యకార్యమునైనం జేయరు. నీసేవనైనంజేయకుందురు.

మ. క్షితిలో దొడ్డతురంగసామజము లేచిత్రాంబరాల్ లాందోళికా
సితఛత్రీ విలాసినీసువస్త్రవ్రాతభూషాకలా

సతనూజాధిక మేమిదుర్లభము నీపాదమ్ము లర్చింపఁగా
జితపంకేరుహచక్రపాదయుగళా శ్రీకాళ...... 105

టీ. జితపంకేరుహచక్రపాదయుగళా, జిత=జయింపబడిన, పంకేరుహ=పద్మములుగలిగినటువంటివిన్ని, చక్ర=చక్రములుగలటువంటి, పాదయుగళా=పాదద్వయము గల శ్రీకాళహస్తీశ్వరా! నీపాదంబులు=పాదములను, అర్చింపగాన్=పూజింపగా, క్షితిలోన్=భూమియందు, దొడ్డ=పెద్దదైన, తురంగ=గుఱ్ఱములు, సామజములు=ఏనుగులు, ఏచిత్రమ్ములు=ఏమివింతలు? ఆందోళికాతతులు=పల్లకీసంపుటులు, ఏతెక్క=ఏమిగననగు? విలాసి [illegible]కము, సు=శృంగారముగలస్త్రీలు, సువస్త్రవ్రాత=మంచిబట్టల సమూహము, భూషాళిగా=నగల సమూహము, తనూజ=బిడ్డలు, అధికము=మొదలయినవి, దుర్లభమేమి=పొందశక్యముకానిదేమి.

తా. ఓశంకరా! నీపాదసేవచేయు భక్తులకు గుఱ్ఱములు ఏనుగులు చక్కని స్త్రీలు పల్లకీలు విలువగలవస్త్రములు నగలు గుణవంతులయిన పుత్రులు మొదలగు సకలసంపదలు సులభముగా లభించును.

మ. సలిలమ్ముల్ చులుకప్రమాణ మొకపుష్పంబున్ భవన్మౌళి ని
శ్చలభక్తిప్రతిపత్తిచే నరుఁడు పూజల్సేయఁగా ధన్యుఁడౌ
నిలఁ గంగాజలచంద్రఖండములు దా నిందుం దుదిం గాంచు ని
చ్చెలువంబౌటయు నీమహత్త్వముఁగదా శ్రీకా...... 106

టీ. శ్రీకాళహస్తీశ్వరా! ఇలన్=భూమియందు, నరుడు=మనుష్యుడు, చులుకప్రమాణము=పుడిసెడుపరిమితిగల, సలిలమ్ముల్=నీళ్లను, ఒకపుష్పమ్మున్=ఒకపుష్పమును, భవన్మౌళిన్=నీశిరస్సునందు, నిశ్చలభక్తిప్రతిపత్తిచేన్, నిశ్చల=స్థిరమైన, భక్తి=భక్తియొక్క, ప్రతిపత్తిచేన్=గౌరవముచేత, (ఉంచి) పూజల్సేయగాన్=పూజింపగా, ధన్యుడు=కృతార్థుడు, ఔను=అగును, (అదియెట్లనగా) ఇందున్=ఈలోకమందు, గంగాజలములన్, గంగాజల=గంగాజలములను పేరుగలధాన్యములను, చంద్రఖండములన్=బంగారుతునకలను, కాంచున్=పొందును, తుదిన్=అంతమందు, అనగా ఈశరీరమును విడచినతరువాత, గంగాజలములన్, గంగా=గంగానదిని, జడ=చల్లనైన, ఇచ్చట డకారలకారముల కభేదమున జలశబ్దము జడశబ్దముగా తెలియునది;

చంద్రఖండములన్=చంద్రకళను, కాంచున్=పొందును, ఈచెలువంబు=ఈయంద ము, అంతయు=సమస్తము, నీమహత్త్వమునన్=నీమహిమచేతనే, కాన్=(అగును) కదా.

తా. ఓశంకరా ! నిశ్చలభక్తితో నరచేతిగుంటెడునీళ్ళు నీకభిషేకముచేసి యొక్కపువ్వుతో నిన్ను పూజించువానికి నిహలోకమందును బరలోకమందును గంగాజలచంద్రఖండములే లభించును. ఈపద్యములో శివభక్తులకు నీలోకమందును పరలోకమందును కూడ గంగాజలచంద్రఖండములే కలుగుట యొక చిత్రార్థము. కొంచెము నీళ్లుపోసినవానికి సమృద్ధిగా గంగాజలము గలుగుటయు నొక్కపువ్వుతోఁ బూజించినవానికిఁ జంద్రకళ గలుగుటయు రెండవచిత్రార్థము. ఇందుకు వాస్తవార్థమేమనగా గంగాజలశబ్దమునకు గంగాజలముల నెడు పేరుగల యొకజాతిధాన్యము. చంద్రఖండములు అనుపదమునకు బంగారుపుతునుకలనియు నొకయర్థము. ఆపదమునే విడదీయగా గంగయనియుఁ జలచంద్రఖండములనియు నగును. అప్పుడు గంగాశబ్దమునకు నాకాశగంగయనియు జలచంద్రఖండశబ్దమునకుఁ జల్లనైన చంద్రకళయనియు రెండవయర్థము. అందుచే సద్భక్తితో శివపూజచేయువానికి నిహలోకమున ధనధాన్యములు, పరలోకమున శివునకువలెశిరస్సుననాకాశగంగయుఁ జంద్రకళాశిరోభూషణమును గలుగును. శివభక్తుఁడీలోకమున ధనధాన్యాది సంపదలు గలిగి సుఖించి పరమందు శివసారూప్యమును బొందునని ఫలితార్థము.

మ. తమనేత్రద్యుతిఁ దామె చూడ సుఖమై తాదాత్మ్యమున్ గూర్పఁగా
విమలమ్ముల్ కమలాభముల్ జితలసద్వీచుల్ లతాలాస్యముల్
సుమనోబాణజయప్రదమ్ము లనుచుం జూచున్ జనం బూని హా
రిమృగాక్షీనివహమ్ము కన్నుగవలన్ శ్రీకాళ...... 107

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! తామె=తమరె, తమనేత్రద్యుతిన్=తమయొక్క కన్నులచూపుచేతనే, (తమ్ముతానే=తమరినే) చూడన్=చూడగా, సుఖమై=ఆనందమై తాదాత్మ్యమున్=(జీవేశ్వరులకు) ఏకత్వమును, కూర్పగాన్=కలుగఁజేయుచుండగా, జనంబు=(జ్ఞానములేని) మనుష్యసమూహము, హారి...గవలన్=హారి=అందమైన, మృగాక్షీ=స్త్రీలయొక్క, నివహమ్ము=సమూహముయొక్క, కన్నుగవలన్=రెండుకన్నులను, ఊని=గ్రహించి, చూచియనిభావము, విమలమ్ముల్=స్వచ్ఛములైనవి, కమలాభముల్=పద్మములయొక్క కాంతివంటి కాంతికలవి, జిత...లాస్యముల్, జిత=జ

యింపుబడిన, విద్యుల్లతా=తీగె మెఱుపులయొక్క, లాస్యముల్=నాట్యభంగులవి, సుమ . దమ్ములు, సుమనోబాణ=మన్మథునకు, జయప్రదమ్ములు=జయమునిచ్చునవి, అనుచున్=అని చెప్పుచు, చూచున్=చూచును, గలంచునని భావము.

తా. ఓ శంకరా ! [illegible] ... చేర తమని తామే చూచి [illegible] స్త్రీల కన్నులు [illegible] మెఱుపు [illegible] మన్మథునకు [illegible] శ్రీ [illegible] ... చే తనే [illegible] ...

మ. [illegible]
[illegible] చు వా
[illegible]
[illegible] శ్రీ ...... 108

టీ. శ్రీ [illegible] ... నములే నివా [illegible] ... మను, అనుభ [illegible] ... స్త్రీ [illegible] ... ఖ్రాం తి=భ్రమ [illegible] ... ముక్త్యపు చిప్పలై, ఘట వల్=కుం [illegible] ... జపాకుసుమ= మం [illegible] ... నమువలె, అనుచున్= అని చెప్పుచు, [illegible] ... చేరుదు=చేరినియుందురు, అధముల్=మాలు, [illegible] ... విచార పడుటకు, చూతురు=[illegible].

తా. [illegible] రా ! [illegible] స్త్రీ [illegible] ధర్మములను విడిచి జీవితోగుల [illegible] సంసారానుభవము [illegible] ... స్త్రీ [illegible] ... నుటకు నుప

యోగింపనివిధముగ జ్ఞానియగువాడు కర్మేంద్రియములతోను జ్ఞానేంద్రియములతోను ప్రారబ్ధకర్మానుసారముగా వ్యవహరించుచున్నప్పటికి వానియింద్రియంబులు శబ్దస్పర్శరూపరసగంధంబుల ననుభవించుట కుపయుక్తంబులుగాకుండుననియు, చీఁకటి వలనఁ దాడియందు సర్పభ్రాంతి కలుగునట్లుగా నీశ్వరునియందు నజ్ఞానమువలన జీవభ్రాంతి గలుగుచుండుననియు, ముత్యపుచిప్పయందుగలిగిన రజితభ్రాంతి మురుగులు మొదలయినవి చేసికొనుట కుపయోగింపనివిధముగా సంసారమునందుగలిగిన సుఖభ్రాంతి నిత్యసుఖమునియ్యలేదనియు, మంకెనపువ్వుయొక్క కాంతిచంద్రకాంతమణియందు ప్రతిబింబించి యామణికి నారుణ్యము గలుగజేసినవిధముగా బ్రహ్మపదార్థము జడమయిన అంతఃకరణమందు ప్రతిబింబించి దానికి చైతన్యము కలుగజేయుననియు, కుండలువలె శరీరము లోకక్షణమందుండి యింకొకక్షణమున నశించుననియు, వేదాంతశాస్త్రములోని మాటలుమాత్రము చెప్పుచుందురుగాని యనుభవము లేకుందురు. ఏమాత్రమాపద కలిగినను వారు విచారపడుచుండుటయే వారికనుభవజ్ఞానము లేదనుటకు దృష్టాంతము.

మ. నినుఁ నిందించిన దక్షుపైఁ దెగవొ వాణీనాథు శాసింపఁ
చనునా నీపదపద్మసేవకులఁ దుచ్ఛంబాడు దుర్మార్గులన్
బెనుపన్ నీకును నీదుభక్తతతికిన్ భేదంబు గానంగవ
చ్చెనొ యూరకుండఁగలవా శ్రీకా...... 109

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! నినున్=నిన్నును, నిందించిన=తిట్టిన, దక్షుపైన్=దక్షుడనెడుప్రజాపతిమీద, తెగవో=సాహసింపవా? వాణీనాథ= (నీయెడల తప్పుచేసిన) బ్రహ్మను, శాసింపవో=(ఒకతలనుసరికి) శిక్షింపవా? నీపకులన్, నీ=నీయొక్క, పదపద్మ=తామరపుష్పములవంటి పాదములను, సేవకులన్=సేవించువారినిగురించి, తుచ్ఛంబాడు=నిందించునట్టి, దుర్మార్గులన్=దుర్జనులను, పెనుపన్=వృద్ధిపొందించుటను (చూడగా) నీకును, నీకు=నీసంబంధమైన, భక్తతతికిన్=భక్తుల సమూహమునకును, భేదంబు=వేఱేమి, అనగా నయిష్టమనిభావము, కానంగవచ్చెనో=కలిగినదికాబోలు, కాకుండినన్=భేదమేలేకున్నయెడల, ఊరక= (నీభక్తులను నిందించువారిని) శిక్షింపక, ఉండగలవా=ఉందువా?

తా. ఓశంకరా ! నిన్నునిందించినదక్షప్రజాపతినిఁ జంపియు నీయెడల ద్రోహచింత చేసిన బ్రహ్మను శిరచ్ఛేదముఁజేసియు, నీభక్తులనునిందించువారినినశింపచేయ

కుంటివి. ఇందువలన నీకు నీభక్తులయందు దయతగ్గినదని తోచుచున్నది—దక్షప్రజాపతి యొకయజ్ఞము చేయఁదలచి తనపెద్దయల్లుడైన శివుని పిల్చుటకుతానేవెళ్ళెను. అప్పుడు శివుడు సమాధిలో నుండుటచేత మామగారి కెదురేగి నమస్కరించి మర్యాద చేయలేదు. కావున దక్షుడలిగి తనకూఁతురైన సతీదేవియొద్దకువెళ్ళి శివుని నానావిధములనిందించి తనయింటికిపోయి యజ్ఞముచేయుచుండె. సతీదేవి శంకరుడువద్దన్ననుమానక యజ్ఞముచూచుటకై తనతండ్రియింటికివెళ్ళగా నాతఁడామెను సభలో తృణీకరించెను. అప్పుడామె తనపాతివ్రత్య మహిమచేత యోగాగ్నిని బుట్టించుకొని భస్మమై పోయినదని శంకరుడు తనకింకరుని వలన విని వీరభద్రావతారమున దక్షప్రజాపతిని సంహరించెనని పురాణప్రసిద్ధము.

ఈశ్వరుడు సతీదేవిని వివాహముచేసికొనునప్పుడు బ్రహ్మదేవు డామె చక్కదనమునకు మనస్సులో మన్మథవికారమునుఁ బొందగా శంకరు డది తెలిసికొని తన చేతితో నొక దెబ్బ కొట్టగా నప్పటికి బ్రహ్మకుగల యైదుతలలలో నొకతల తెగిపోయినదనియు నంతటినుండియు బ్రహ్మ చతుర్ముఖుడయ్యెననియు పురాణప్రసిద్ధము. ఈకథలననుసరించి యీపద్యము చెప్పబడినది.

మ. కరిదైత్యుఁ బొరిగొన్న శూలము కరగ్రస్తంబుగాదో రతీ
శ్వరునిన్ గాల్చినఫాలలోచనశిఖావర్గంబు చల్లారెనో
పరనిందాపరుల న్వధింప విదియున్ భావ్యంబె వారేమిచే
సిరి నీకు న్బరమోపకార మరయన్ శ్రీకాళ...... 110

టీ. శ్రీకాళహస్తీశ్వరా! కరిదైత్యున్=గజాసురుని, పొరిగొన్న=పొడిచిన, శూలము=త్రిశూలమనెడు నీముఖ్యాయుధము, కరగ్రస్తంబు=చేతితోపట్టుకోబడినది, కాదో=ఉండలేదా? రతీశ్వరునిన్=మన్మథుని, కాల్చిన=భస్మముచేసిన, ఫాల... ర్గంబు, ఫాలలోచన=నుదిటియందున్న కన్నుయొక్క, శిఖావర్గంబు=మంటలగుంపు, చల్లారెనో=తగ్గిపోయినదో? పరనిందా=ఇతరులనునిందించుటయందు, పరులన్=ఆసక్తికలవారిని, వధింపవు=చంపవు, ఇదియున్=ఈచంపకపోవుటయు, భావ్యంబె=మంచిదా? అరయన్=ఆలోచింపఁగా, వారు=పరనిందసేయువారు, నీకున్=నీకు, పరమోపకారము=గొప్పలాభమును, ఏమి=దేనిని, చేసిరి=చేసినారు.

తా. ఓశంకరా! నీవు పరనిందసేయువారిని నశింపఁజేయకపోవుటచేత వారిని చంపుటకు తగిన సాధనసామగ్రి నీదగ్గర లేదో, నీవు వారివలన లంచముపుచ్చుకొని యుపేక్షించినావో యని తోచుచున్నది.

మ. దురము న్దుర్గము రాయభారము మఱిన్ దొంగర్కమున్ వైద్యమున్
నరనాథాశ్రియ మోడబేరమును బెన్మంత్రంబు సిద్ధించినన్
అఱయన్ దొడ్డఫలంబుఁ గల్గు నదిగా కాకార్యమే తప్పినన్
సిరియుం బోవును బ్రాణహానియు నగున్ శ్రీకాళ...... 111

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! దురమున్=యుద్ధము, దుర్గము=కోట, రాయబారము=భేదబుద్ధితోనున్న యిద్దరికైకమత్యము కలుగఁజేయుటకు చేసెడుపని, మఱిన్=ఇదిగాక, దొంగర్కము, దొంగతనము, వైద్యమున్, నరనాథాశ్రయము=రాజావలంబనము, ఓడబేరము=ఓడవర్తకము, పెన్మంత్రంబు=గొప్పదైన పంచాక్షరీ మొదలగు మంత్రము, సిద్ధించినన్=విఘ్నములులేకుండ నెరవేరినయెడల, దొడ్డఫలంబు=గొప్పలాభము, కల్గున్=కలుగును, అదిగాక=నెఱవేఱక పోవుటయేకాక, కార్యమే=కోటకట్టుట మొదలగు తలంచినపనియే, తప్పినన్=చెడెనేని, సిరియున్=అంతకుమును వున్న సంపదయు, పోవును=నశించును, ప్రాణహానియు=చావును, అగున్=కలుగును.

తా. ఓశంకరా ! కోటకట్టుట మొదలగుపనులు నిర్విఘ్నముగా నెఱవేఱిన గొప్పలాభము కలుగును. లేకుండిన నర్థప్రాణములకు రెండింటికి హానివచ్చును.

మ. తనయుం గాంచి ధనంబు నించి దివిజస్థానంబు గట్టించి వి
ప్రుని కుద్వాహముచేసి సత్కృతికిఁ బాత్రుండై తటాకంబు నే
ర్పునఁ ద్రవ్వించి వనంబు పెంచి మననీ పోలేఁడు నీసేవ చే
సిన పుణ్యాత్ముఁడు పోవులోకమునకున్ శ్రీకాళ...... 112

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! (మనుష్యుడు) తనయున్=కొడుకును, కాంచి=కని, ధనంబు=ద్రవ్యమును, ఉంచి=ధర్మకార్యార్థమైనిక్షేపముచేసి, దివిజస్థానంబు=దేవాలయమును, కట్టించి, విప్రునకున్=బ్రాహ్మణునకు, ఉద్వాహమున్=పెండ్లిని చేసి, సత్కృతికిన్=మంచిప్రబంధమునకు, పాత్రుండై=తగిననాయకుడై, తటాకంబు=చెరువును, నేర్పునన్=నేర్పుతో, త్రవ్వించి, వనంబు=ఫలవృక్షములతోటను, పెంచి=వృద్ధిపొందించి, మననీ=బ్రతుకును గాక, నీసేవన్=నీభజనను, చేసిన పుణ్యాత్ముడు=చేసిన పుణ్యపురుషుడు, పోవులోకమునకున్=వెళ్ళునట్టి సద్గతికి, పోలేడు=వెళ్ళలేడు.

తా. ఓశంకరా ! మనుష్యుడు సప్తసంతానములని ప్రసిద్ధిజెందిన తటాకనిర్మాణము మొదలగుపుణ్యకార్యములు చేసినను నీభక్తులుపొందెడు పుణ్యలోకమును పొందలేడు.

మ. క్షితినాథోత్తమ సత్కవీశ్వరుఁడు వచ్చెన్ మిమ్ముఁ జూడంగ నా
నతఁడే మేటి కవిత్వవైఖరిని సద్యఃకావ్యనిర్మాణ త
త్ప్రతిభల్ మంచివి తిట్టుపద్యములు చెప్పుం డంచు నన్నన్ మముం
గ్రితమే చూచెను పొమ్మటంచు నధముల్ శ్రీకాళ... ..113

టీ. శ్రీకాళహస్తీశ్వరా! క్షితినాథోత్తమ=ఓ రాజశ్రేష్ఠుడా, సత్కవీశ్వరుడు, యోగ్యుడైనకవి, మిమ్ములన్=తమరిని, చూడఁగాన్=చూచుటకు, వచ్చెన్=వచ్చెను, కవిత్వవైఖరిన్=కవనము చెప్పుటయందు, అతడే, మేటి=గొప్పవాడు, సద్యః=అక్షణమునందు, కావ్యనిర్మితి=కావ్యమును చెప్పగలడు, తత్ప్రతిభల్=వాని యొక్క బుద్ధివిశేషములు, మంచివి, తిట్టుపద్యములు=ఇతరులను శపించెడు పద్యములను, చెప్పండు, అన్నన్ (అని భృత్యుడు) చెప్పగా, అధముల్=నీచులు, ఆతడు=ఆకవి, మమున్=మమ్ములను, క్రితమె=ఇదివరకె, చూచెను, పొమ్ము=పొమ్మను, అటం డుగ—అని చెప్పుచుందురు.

తా. ఓశంకరా! భృత్యుడు రాజునొద్దకువెళ్లి గ్రంథకర్తయగు సత్కవి, తమదర్శనార్థమై వచ్చియున్నాడని చెప్పగా నతడింతకుముందే మమ్ముఁ జూచియున్నాడని పొమ్మందురు.

శా. నీకేగాని కవిత్వ మెవ్వరికి నే నీనంచు ముద్రొత్తితిన్
జేకొంటిం బిరుదంబు కంకణము మున్ జేఁగట్టితిం బట్టితిన్
లోకుల్ మెచ్చ వ్రతంబు నాతనుపుకీలుల్ నేర్పులుం గావు చీ
చీ కాలంబులరీతి దప్పెనుఁ జుమీ శ్రీకాళ...... 114

టీ. శ్రీకాళహస్తీశ్వరా! నేను=నేను, కవిత్వమును, నీకేగాని, ఎవ్వరికిన్=మఱియొకరికొరకైనను, ఈను=ఇయ్యను, అంచున్=అనిచెప్పుచు, ముద్రొత్తితిన్=ముద్రగట్టితిని, బిరుదంబు=ప్రతిజ్ఞను, చేకొంటిన్=స్వీకరించితిని, ముంజేతన్=మోచేతిక్రిందిభాగమున, కంకణమున్=తోరమును, కట్టితిన్=కట్టుకొంటిని, లోకుల్=ప్రజలు, మెచ్చన్=మెచ్చుకొనునట్లుగా, వ్రతంబు=నియమమును, పట్టితిన్=స్వీకరించితిని, నేర్పులున్=ఇతరులయందుగలనైపుణ్యములయితే, నాతనుపుకీలుల్=నన్ను

తృప్తిబొందించునట్టియుపాయములు, కావు, కాలంబులరీతి=కాలధర్మము, తప్పెడు జాడా=తప్పిపోవుచున్నదనుమా, ఛీఛీ=మిక్కిలినింద్యమైనది.

తా. ఓశంకరా ! నీయనుగ్రహమును సంపాదించుటకై యితరమార్గములైనసేవ్వ లులేక నాకబ్బినకవిత్వమును నీగుణస్తుతికొరకే యుపయోగింతును గాని యితరస్తుతి కొరకుపయోగింపనని యొకవ్రతంబుఁ బట్టితి. ఈకలికాలమహిమచేత నావ్రతభంగ ముకాకుండఁ గాపాడుము.

శా. నిచ్చల్ నిన్ను భజించి చిన్మయమహానిర్వాణపీఠంబుపై
రచ్చల్సేయక యార్జవంబు కుజనవ్రాతంబుచేఁ గ్రాఁగ భూ
భృచ్చండాలురఁ గొల్చి వారు దనుఁగోపింపం బుధుం డార్తుఁడై
చిచ్చారం జముఱెల్లఁ జల్లుకొనునో శ్రీకాళ...... 115

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! బుధుండు=పండితుడు, ఆర్జవంబున్=నిష్కపట వృత్తిగో, నిచ్చల్=ఎల్లప్పుడు, నిన్ను, భజించి=సేవించి, చిన్మయ...పీఠంబుపైన్, చిన్మయ=జ్ఞానప్రకాశమానస్వరూపమైన, మహానిర్వాణ=అఖండానంద మనెడు, పీఠంబుపైన్=సింహాసనముమీద, (కూర్చుండి) రచ్చల్సేయక=ఖ్యాతిజేయక, కుజనవ్రాతంబుచేన్=దుర్జనసమూహముచేత, క్రాఁగ=బాధపడి, దుర్జనులచేత ప్రేరేపింపబడియని భావము, భూభృచ్చండాలురన్=దుర్మార్గులైనరాజులను, కొలిచి=సేవించి, వారు=ఆరాజులు, తనున్=తనను, కోపింపన్=కోపపడగా, ఆర్తుండై=దుఃఖపడు వాడై, చిచ్చారన్=దీపార్పి చేయుటకు, ఎల్లన్=అంతటను, జముఱు=నూనెను, చల్లుకొనున్=పోసికొనును.


తా. ఓశంకరా ! జ్ఞాని మనుజుండు నిత్యము భక్తితో నిన్ను సేవిం చిముక్తిబొందనేరక దుర్జనప్రేరణచే దుర్మార్గుల వేడుటకు నూనెపోసినవిధముగా సంసారికాఁ ... నుటకై ... వడుగుచు వారుచేసిన యవ మానములలన ... పడుచుండును.

శా. దంతంబుల్ ... దాంపత్యంబు ...
కాంతా ... గా ... 

వింతల్మేనఁ జరింపనప్పుడె కురు ల్వెల్వెల్ల గానప్పుడే
చింతింప న్వలె నీపదాంబుజములన్ శ్రీకాళ...... 116

టీ. శ్రీకాళహస్తీశ్వరా ! దంతంబుల్=పండ్లు, పడనప్పుడే=ఊడకమునుపే తనువునందున్=శరీరమునందు, ఆరూఢి=బలము, ఉన్నప్పుడే, కాంతాసంఘము=స్త్రీలసమూహము, రోయనప్పుడే=రోతపడనిసమయముననే, (దేహము) జరాక్రాంతంబు=ముదిమిచేనాపరింపబడినది, కానప్పుడే=కానిసమయముననే, నీపదాంబుజములన్=నీపాదపద్మములను, చింతింపన్వలెన్=ధ్యానము చేయవలెను.

తా. ఓశంకరా ! ముసలితనమువచ్చినతరువాత నీసేవజేయుటకు నోపిక యుండదు. కాబట్టి యాయపటుత్వముగలిగి యున్నప్పుడే నిన్ను సేవింపవలెను.



శ్రీసత్యానందప్రెస్, ఇన్నీసుపేట, రాజమండ్రి.

# 49 వ పద్యమునకు విపులార్థము.

1 గుద స్థానమున మూలాధారచక్రము 2 దానికి పైభాగమున నాభికి క్రిందుగా స్వాధిష్ఠానచక్రము 3 నాభిస్థానమున మణిపూరకచక్రము 4 ఉదరమున అనాహతచక్రము 5 హృదయమున విశుద్ధచక్రము 6 కంఠమున ఆజ్ఞా చక్రము నుండును. ఈచక్రములను పద్మములనియు కొందరందురు. నుదుట చంద్రకళయు, శిరస్సునసహస్రారముండును. సర్పాకారమైన భుజంగనాడి మూలాధారచక్రము మొదలుకొని సహస్రారమువరకు వ్యాపించియుండును. ఆనాడిని యోగాభ్యాసముచేత మూలాధారము మొదలుకొని ఒక్కొక్కచక్రముపై కెక్కించి తుదకు సహస్రారమున నిల్పి నొసట నున్న చంద్రకళపై ప్రసరింపజేసిన అఖండానందంబు కలుగును.

యోని సుషుమ్నానాడిగా నానందము నిచ్చుటచేతను, పాదములుహస్తములు కన్నులు సహస్రార పద్మమువలె, నాగారుపామువలె, నుదురు చంద్రకళవలె నాకారము కలిగియుండుటచేతను నుపమానోపమేయ భావము చెప్పబడినది.

ఇళ పింగళయను రెండునాడులు నాసికాద్వారములనుండును. ఆరెండింటిని ననుసరించి లోన సుషుమ్నా నాడి యుండును. నాసికారంధ్రములలో నొకదానిచే వాయువు నెగపీల్చినపుడు ఆవాయువు సుషుమ్నానాడిలోనికి జేరును. దానినక్కడ యోగాభ్యాసబలమున కలిగిన శక్తిచేత కొన్నినిమేషములు నిలిపి మరల విడుతురు. దీనికి ప్రాణాయామము అని పేరు. ఇట్లు ప్రాణాయామము చేసినపుడు ఇంద్రియ వృత్తులుండవు, అపుడు నిరుపమానానందము కలుగును.

---